RNI No.TELTEL/2005/16755

ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in

Cell: 9292104449 / 9848384973
SRAVANTHI Enterprises
OFFSET PRINTERS

We undertake
Printing of
Daily News Papers

హైదరాబాద్ సంపుటి : 24 సంచిక : 148 గురువారం, నవంబర్ 19, 2026, పేజీలు - 12 వెల : 2/-

ఎస్సీ, ఎస్టీల సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్న

తెలంగాణ ప్రభుత్వం

హైదరాబాద్, నవంబర్18:
ఎస్సీ, ఎస్టీల సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ఎస్సీ వర్గీకరణను తాము అమలు చేసి చూపించామని చెప్పారు. దేశంలోనే ఎస్సీ వర్గీకరణ అమలు చేసిన తొలి రాష్ట్రం తెలంగాణ అని పేర్కొన్నారు. బుధవారం హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని ఎంసీఆర్‌హెచ్‌ఆర్డీలో ఎస్సీ, ఎస్టీల సంక్షేమంపై పార్లమెంటరీ కమిటీ చైర్మన్ ఫగ్గన్ సింగ్ కులస్తేతో సీఎం రేవంత్ రెడ్డి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్య, ఉపాధి, ఆర్థిక, రాజకీయ రంగాల్లో ఎస్సీ, ఎస్టీలకు అవకాశాలు కల్పిస్తున్నామని వివరించారు.అసెంబ్లీ స్పీకర్, కేబినెట్ మంత్రులుగా దళితులకు

మిగతా 2లో...



భారత్ ఆర్థిక విపత్తు అంచున ఉంది

మేక్ ఇన్ ఇండియా విఫలమైంది

- భారత్ ఆర్థిక వ్యవస్థ పెను ప్రమాదంలో ఉందని లోక్‌సభ ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ హెచ్చరించారు.

న్యూ ఢిల్లీ :భారత్ ఆర్థిక వ్యవస్థ పెను ప్రమాదంలో ఉందని లోక్‌సభ ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ హెచ్చరిం చారు. దేశంలో భారీగా నిరుద్యోగం పెరిగిపోతుందని, విద్యా వ్యవస్థను నాశనమవు తోందని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర పథకాలైన మేక్ ఇన్ ఇండియా, స్టార్టప్ ఇండి యాలు దారుణంగా విఫలమయ్యాయని విమర్శిం చారు. దేశంలో ప్రైవేటు పెట్టుబడులు రావడం లేదన్న రాహుల్, కేవలం

మిగతా 2లో...



గత ఆంధ్ర పాలకుల కంటే రేవంత్ రెడ్డి వల్లే తెలంగాణకు

ఎక్కువ నష్టం జరుగుతోంది

- కృష్ణా జలాల విషయంలో తెలంగాణ ప్రయోజనాలు దెబ్బతింటున్నాయన్న కేటీఆర్
- సాగర్ ప్రాజెక్టు నుంచి ఏపీ 90 టీఎంసీల నీటి మళ్లింపునకు యత్నిస్తోందని ఆరోపణ
- జల్ జీవన్ మిషన్ పేరుతో నీటి వినియోగానికి కేంద్రం సహకరిస్తోందని విమర్శ



హైదరాబాద్:
తెలంగాణ సాగునీటి, తాగునీటి ప్రయోజనాలను దెబ్బతీసేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవహరిస్తు న్నాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో మీడియాతో ఆయన మాట్లాడుతూ... నాగార్జున సాగర్ ప్రాజెక్టు నుంచి దాదాపు 90 టీఎంసీల కృష్ణా నది నీటిని మళ్లించేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని, ఈ ప్రక్రియకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పరోక్ష సహకారం ఉంటోందని కేటీఆర్ పేర్కొన్నారు.

మిగతా 2లో...

15 వేల కుటుంబాల

ఇళ్లు జోలికి రావద్దు

మియాపూర్ భూముల వేలాన్ని అడ్డుకుంటామన్న రాంచందర్ రావు



హైదరాబాద్: మియాపూర్‌లోని సర్వే నంబర్ 100, 101 పరిధి లో గల 550 ఎకరాల ప్రభుత్వ భూమిని వేలం వేయాలన్న కాంగ్రెస్ ప్రభుత్వ నిర్ణయాన్ని బీజేపీ తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. మియాపూర్‌లోని ఎం.ఏ. నగర్, ప్రశాంత్ నగర్, స్టాలిన్ నగర్, దీప్తిశ్రీ నగర్ కాలనీలలో బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు పర్యటించారు. తమ నివాసాలను కోల్పోతామన్న భయాందోళనలో ఉన్న స్థానిక ప్రజలతో మాట్లాడి వారికి అం డగా ఉంటామని భరోసా ఇచ్చారు.అనంతరం ఎన్ రాంచందర్ రావు మీడియాతో మాట్లాడుతూ.. ఎన్నో ఏళ్లుగా న్యాయపరమైన చిక్కుల్లో ఉన్న ఈ 550 ఎకరాల భూమిపై ఇటీవల సుప్రీంకోర్టు తెలంగాణ ప్రభు త్వానికి అనుకూలంగా తీర్పు ఇవ్వడంతో, కాంగ్రెస్ ప్రభుత్వం ఈ భూములను వేలం వేసి అమ్ముకోవాలని చూడటం దా రుణం అన్నారు. ఈ భూమిలో దాదాపు 150 ఎకరాల భూమిలో 1983 నుంచే అధికారిక రిజిస్ట్రేషన్లు, హెచ్ఎండీఏ అప్రూ వ్డ్ లేఅవుట్లు, బ్యాంకు లోన్ల ద్వారా మధ్యతరగతి ప్రజలు నిర్మించుకున్న

మిగతా 2లో...

స్థానిక ఎన్నికలపై సీఎం చంద్రబాబు

దిశానిర్దేశం

కూటమి గెలుపే లక్ష్యంగా పనిచేయాలని పిలుపు

ఐక్యతతో ముందుకు సాగాలి.. పొత్తు ధర్మం పాటించాలి



అమరావతి, నవంబరు 18: రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి విజయమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని టీడీపీ అధినేత చంద్రబాబు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. పంచాయతీ ఎన్నికలు, రెండో దశ పట్టణ ఎన్నికల నేపథ్యంలో తెలుగుదేశం నేతలు, కార్యకర్తలతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించిన ఆయన.. ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహం పై దిశానిర్దేశం చేశారు. 2024 ఎన్నికల్లో కూటమికి వచ్చిన ఓట్ల శాతం కంటే ఇప్పుడు గణనీయంగా ఎక్కువ ఓట్లు సాధించాలని సూచించారు. స్థానిక ఎన్నికలు కూటమి బలాన్ని నిరూపించుకోవడానికి మంచి అవకా శమని పేర్కొన్నారు.కూటమి పార్టీల మధ్య ఐక్యత శాశ్వతంగా ఉండాలని చంద్రబా బు స్పష్టం చేశారు.

మిగతా 2లో...

సిద్దిపేటలో భారీగా నిరసన ఫ్లెక్సీలు

- గతంలో ఇచ్చిన హామీలు ఏమైయ్యాయి సీఎం గారు!
- సీఎం రేవంత్ రెడ్డి సిద్దిపేట పర్యటన నేపథ్యంలో వినూత్న రీతిలో నియోజక ప్రజలు స్వాగతం ఏర్పాటు చేశారు. గతంలో ఇచ్చిన హామీల సంగతేంటని ప్రశ్నిస్తున్నారు.



సిద్దిపేట:సీఎం రేవంత్ రెడ్డి గురువారం సిద్దిపేటలో పర్యటించనున్నారు. ఈ సందర్భంగా ఓవైపు అధికారులు భారీ ఏర్పాటు చేస్తుంటే.. మరోవైపు సిద్దిపేట ప్రజలు వినూత్నంగా తమ నిరసన వ్యక్తం చేస్తున్నారు. గతంలో ప్రభుత్వాలు ఇచ్చిన హామీల అమలు ఏమైందని ఫ్లెక్సీల రూపంలో వారు ప్రశ్నిస్తున్నారు. ఏయే హామీలు అమలు కాలేదో వివరిస్తూ ముఖ్యమంత్రి సిద్దిపేట ప్రజలు ఫ్లెక్సీలతో స్వాగతం సిద్ధం చేశారు. ఆగిపోయిన పనులు, రద్దైన పథకాలు కొనసాగించాలని ఆ ఫ్లెక్సీలతో తెలిపారు.పిల్లర్స్?తో ఉన్న వెటర్నరీ కళాశాల "నన్ను ఎప్పుడు ప్రారంభం చేస్తావ్" అంటూ కళాశాల ఆవేదన ఒక వైపు, మరోవైపు రద్దు చేసిన కళాశాలను తిరిగి మంజూరు చేయాలని మరోవైపు

మిగతా 2లో...

ఓటు నమోదుకు మరో అవకాశం ఎస్ఐఆర్ గడువు

మరోసారి పొడిగింపు

- డిసెంబరు 22 వరకు పొడిగింపు
- తెలంగాణ సహా పలు రాష్ట్రాల్లో
- 2.70 కోట్ల ఓట్లతో తుది జాబితా



హైదరాబాద్: రాష్ట్రంలో ఎస్ఐఆర్ గడువును మరోసారి పొడిగించారు. డిసెంబరు 10తో ముగియాల్సిన ఎస్ఐఆర్‌ను డిసెం బరు 22 వరకు పొడిగించారు. ఓటు నమోదు చేసుకునేందుకు మరో అవకాశం కల్పించారు. రాష్ట్రంలో ఎస్ఐఆర్ గడువును మరోసారి పొడిగించారు. డిసెంబరు 10తో ముగియాల్సిన ఎస్ఐఆర్ డిసెంబరు 22 వరకు పొడిగించారు. ముసాయిదాలో పేరు లేని అర్హుల ఓటు నమోదుకు మరో అవకాశం కల్పిస్తున్నామని

మిగతా 2లో...

ఏపీ టన్నెల్ ప్రాజెక్ట్‌పై తెలంగాణ సర్కార్

ఎందుకు మౌనంగా ఉంది



హైదరాబాద్: నాగార్జున సాగర్ డెడ్ స్టోరేజీ జలాల వివాదంపై కవిత స్పందన రేవంత్ రెడ్డి అనుమతితోనే ఈ పనులు జరుగు తున్నా యా అని నేరుగా ప్రశ్న భారీ నిర్మాణ పను లపై ప్రభుత్వానికి కనీస నిఘా సమాచారం లేదా అని నిలదీత నాగార్జున సాగర్ డెడ్ స్టోరేజీ నుంచి నీటిని తరలించేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం టన్నెల్ పనులు చేపట్టినా రేవంత్ ప్రభుత్వం మౌనంగా ఉందని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కవిత విమర్శించారు. పొరుగు రాష్ట్రం ఇంత పెద్ద ఎత్తున ప్రాజెక్టు పనులు చేపడుతున్నా రేవంత్ ప్రభుత్వం ప్రభుత్వం ఎందుకు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోందని నిలదీశారు. నాగార్జున

మిగతా 2లో...

4.63 లక్షల మందికి పెన్షన్లు.. పారదర్శకంగా

లబ్ధిదారుల ఎంపిక



వరంగల్, నవంబర్18: రాష్ట్రంలో 4.63 లక్షల మందికి పెన్షన్లు ఇస్తున్నామని తెలంగాణ గ్రామీణాభివృద్ధి, పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క వెల్లడించారు. ఈ పెన్షన్ లబ్ధిదారుల ఎంపికలో పారదర్శకత పాటిస్తున్నామని తెలిపారు. బుధవారం వరంగల్ జిల్లా సంగెం మండలం స్టేషన్ చింతలపల్లి టెక్స్‌టైల్ పార్క్ పైలాన్ వద్ద రూ. 45 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు మంత్రి సీతక్క శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా అర్హులైన లబ్ధిదారులకు చేయూత పెన్షన్ పత్రాలను ఆమె పంపిణీ చేశారు. అనంతరం మంత్రి సీతక్క మాట్లాడుతూ.. ఇంట్లో ఆడ కూతురు సంతోషంగా ఉండాలనేది సీఎం రేవంత్ రెడ్డి ఆరాటమని చెప్పారు.

మిగతా 2లో...

బీఆర్ఎస్ అబద్దాలు చెప్పడం మానుకోవాలి



: నీటి పారుదల శాఖామంత్రి ఉత్తమ్ కుమార్

హైదరాబాద్, నవంబర్ 18:
'తెలంగాణ నదీ జలాల్లో చుక్క నీటి వాటాను కూడా వదులుకోం. బీఆర్ఎస్ హయాంలోనే కృష్ణా జలాలను ఏపీ ఎక్కువగా వాడుకుంది. మేం వచ్చాకనే తెలంగాణ ఎక్కువ నీళ్లను వినియోగించుకుంటోంది. బీఆర్ఎస్ అబద్దాలు చెప్పడం మానేయాలి' అంటూ నీటి పారుదల శాఖామంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి ధ్వజమెత్తారు. 'బీఆర్ఎస్. తెలంగాణ ప్రజలకు అబద్ధాలు చెబు తోంది. కేటీఆర్ మాటలు తీవ్రంగా ఖండిస్తు న్నాను. కేంద్ర జల్ జీవన్ మంచి నీటి పథకం కింద ఏపీ.. 1.8 లు తరలించే పనికి శ్రీకారం చుట్టింది. దీనిని మేము వ్యతిరేకిస్తున్నాం. దీని పై కేంద్రానికి, కేఆర్ఎంబీకి

మిగతా 2లో...

సంపాదకీయం

మైక్రోసాఫ్ట్ సేవల్లో సాంకేతిక అంతరాయం..

డిజిటల్ ప్రపంచానికి హెచ్చరిక



ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మంది వినియోగదారులు ఆధారపడుతున్న మైక్రోసాఫ్ట్ సేవల్లో సాంకేతిక సమస్యలు తలెత్తడం డిజిటల్ వ్యవస్థల విశ్వసనీయతపై మరోసారి చర్చకు దారితీసింది. నిత్య జీవితంలో భాగంగా మారిన ఈ సేవల్లో అంతరాయం ఏర్పడితే వ్యక్తిగత వినియోగదారుల నుంచి పెద్ద పెద్ద సంస్థల వరకు తీవ్ర ప్రభావం పడుతుందనేది తాజా ఘటనతో స్పష్టమైంది. కార్యాలయ పనులు, సమాచార మార్పిడి, ఆన్‌లైన్ సమావేశాలు, వ్యాపార కార్యకలాపాలు ఇలా అనేక రంగాలు డిజిటల్ సేవలపైనే ఆధారపడుతున్నాయి. ఈ నేపథ్యంలో సాంకేతిక లోపాలు ఏర్పడటం సాధారణ సమస్యగా చూడలేం.మైక్రోసాఫ్ట్ వంటి ప్రపంచస్థాయి సంస్థల సేవల్లో అంతరాయం ఏర్పడితే దాని ప్రభావం ఒక్క దేశానికే పరిమితం కాకుండా అనేక దేశాల్లోని వినియోగదారులకు చేరుతుంది. ఉద్యోగులు తమ విధులను నిర్వహించలేకపోవడం, సంస్థల మధ్య సమాచార ప్రసారం నిలిచిపోవడం, సమావేశాలు వాయిదా పడటం, కీలకమైన పనులు ఆలస్యం కావడం వంటి పరిణామాలు చోటుచేసుకుంటాయి. డిజిటల్ వ్యవస్థలపై అతిగా ఆధారపడుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో ఇలాంటి అంతరాయాలు ఆర్థిక కార్యకలాపాలపైనా ప్రభావం చూపే అవకాశముంది. సాంకేతిక పరిజ్ఞానం ఎంత వేగంగా అభివృద్ధి చెందుతున్నా దాని నిర్వహణలో అప్రమత్తత, నిరంతర పర్యవేక్షణ అంతే కీలకం.ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మంది వినియోగదారులు ఆధారపడుతున్న మైక్రోసాఫ్ట్ సేవల్లో సాంకేతిక సమస్యలు తలెత్తడం డిజిటల్ వ్యవస్థల విశ్వసనీయతపై మరోసారి చర్చకు దారితీసింది. నిత్య జీవితంలో భాగంగా మారిన ఈ సేవల్లో అంతరాయం ఏర్పడితే వ్యక్తిగత వినియోగదారుల నుంచి పెద్ద పెద్ద సంస్థల వరకు తీవ్ర ప్రభావం పడుతుందనేది తాజా ఘటనతో స్పష్టమైంది. కార్యాలయ పనులు, సమాచార మార్పిడి, ఆన్‌లైన్ సమావేశాలు, వ్యాపార కార్యకలాపాలు ఇలా అనేక రంగాలు డిజిటల్ సేవలపైనే ఆధారపడుతున్నాయి. ఈ నేపథ్యంలో సాంకేతిక లోపాలు ఏర్పడటం సాధారణ సమస్యగా చూడలేం.మైక్రోసాఫ్ట్ వంటి ప్రపంచస్థాయి సంస్థల సేవల్లో అంతరాయం ఏర్పడితే దాని ప్రభావం ఒక్క దేశానికే పరిమితం కాకుండా అనేక దేశాల్లోని వినియోగదారులకు చేరుతుంది. ఉద్యోగులు తమ విధులను నిర్వహించలేకపోవడం, సంస్థల మధ్య సమాచార ప్రసారం నిలిచిపోవడం, సమావేశాలు వాయిదా పడటం, కీలకమైన పనులు ఆలస్యం కావడం వంటి పరిణామాలు చోటుచేసుకుంటాయి. డిజిటల్ వ్యవస్థలపై అతిగా ఆధారపడుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో ఇలాంటి అంతరాయాలు ఆర్థిక కార్యకలాపాలపైనా ప్రభావం చూపే అవకాశముంది. సాంకేతిక పరిజ్ఞానం ఎంత వేగంగా అభివృద్ధి చెందుతున్నా దాని నిర్వహణలో అప్రమత్తత, నిరంతర పర్యవేక్షణ అంతే కీలకం.అంతరాయం ఏర్పడినప్పుడు దాని ప్రభావాన్ని తగ్గించేందుకు సంస్థలు ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలి. ఒకే సాంకేతిక వ్యవస్థపై ఆధారపడటం వల్ల సమస్య తలెత్తినప్పుడు ప్రత్యామ్నాయం లేక పనులు నిలిచిపోయే ప్రమాదం ఉంటుంది. అందుకే సమాచార భద్రత, ప్రత్యామ్నాయ సర్వర్లు, ఇతర సమాచార మార్పిడి మార్గాలు, అత్యవసర సేవల నిర్వహణకు ప్రత్యేక ఏర్పాట్లు అవసరం. సాంకేతిక లోపాలు పూర్తిగా నివారించడం సాధ్యం కాకపోయినా వాటి ప్రభావాన్ని తగ్గించుకోవడం మాత్రం ప్రణాళికాబద్ధమైన చర్యలతో సాధ్యమవుతుంది.డిజిటల్ సేవలు అందించే సంస్థలు తమ వ్యవస్థలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ, కొత్త మార్పులు చేపట్టే ముందు సమగ్ర పరీక్షలు నిర్వహించాలి. వినియోగదారులకు సేవల్లో అంతరాయం ఏర్పడినప్పుడు సమస్యకు సంబంధించిన వివరాలను పారదర్శకంగా వెల్లడించాలి. లోపం ఎక్కడ ఏర్పడింది, దాన్ని ఎలా పరిష్కరిస్తున్నారు, భవిష్యత్తులో ఇలాంటి సమస్యలు పునరావృతం కాకుండా ఏ చర్యలు తీసుకుంటున్నారు అనే విషయాలను తెలియజేయడం సంస్థల బాధ్యత. వినియోగదారుల నమ్మకాన్ని నిలబెట్టుకోవడానికి సేవల నాణ్యతతో పాటు జవాబుదారీతనం కూడా అవసరం.భారత్ కూడా డిజిటల్ రంగంలో వేగంగా అభివృద్ధి చెందుతోంది. ప్రభుత్వ సేవలు, బ్యాంకింగ్, విద్య, వైద్యం, రవాణా, వ్యాపార రంగాల్లో సాంకేతిక పరిజ్ఞానం వినియోగం విస్తృతమవుతోంది. ఆన్‌లైన్ సేవల ద్వారా ప్రజలకు సౌకర్యాలు పెరుగుతున్నాయి. అయితే, కీలకమైన వ్యవస్థలు విదేశీ సాంకేతిక సంస్థలపై ఎక్కువగా ఆధారపడటం వల్ల భవిష్యత్తులో సమస్యలు ఎదురయ్యే అవకాశాలను కూడా గుర్తించాలి. డిజిటల్ సేవలు నిలిచిపోయినప్పుడు ప్రజలకు అవసరమైన సేవలు అందకుండా పోకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు ఉండాలి.ప్రభుత్వ శాఖలు, బ్యాంకులు, ఆసుపత్రులు, విమానయాన సంస్థలు, విద్యాసంస్థలు తమ కీలక సమాచారాన్ని భద్రంగా నిల్వ చేసుకోవడంతో పాటు అవసరమైనప్పుడు వినియోగించుకునే ప్రత్యామ్నాయ వ్యవస్థలను ఏర్పాటు చేసుకోవాలి. ఇంటర్నెట్ సేవలు అందుబాటులో లేని పరిస్థితుల్లోనూ అత్యవసర కార్యకలాపాలు కొనసాగించే విధంగా కార్యాచరణ ప్రణాళికలు రూపొందించుకోవాలి. సమాచారాన్ని ఒకే వేదికలో భద్రపరచడం కాకుండా అవసరమైన చోట ఇతర వ్యవస్థలకు మారే వెసులుబాటు ఉండాలి. దీనివల్ల సాంకేతిక సమస్యలు ఏర్పడినా పూర్తిస్థాయిలో సేవలు నిలిచిపోయే ప్రమాదాన్ని తగ్గించవచ్చు.అదే సమయంలో స్వదేశీ సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలి. మన అవసరాలకు అనుగుణంగా సాఫ్ట్‌వేర్, డిజిటల్ సేవలు రూపొందించుకోవడం, వాటి నిర్వహణకు నిపుణులను తయారు చేయడం, సమాచార భద్రతకు పటిష్టమైన విధానాలను అమలు చేయడం కీలకం. విదేశీ సంస్థల సేవలను వినియోగించుకోవడంలో తప్పులేదు. కానీ వాటిపై పూర్తిగా ఆధారపడకుండా స్వతంత్రంగా కీలక సేవలను నిర్వహించగల సామర్థ్యం దేశానికి ఉండాలి. సాంకేతిక రంగంలో స్వావలంబన సాధించడం దీర్ఘకాలికంగా ఎంతో ప్రయోజనకరం.డిజిటల్ విప్లవం ప్రజల జీవితాలను సులభతరం చేస్తోంది. అయితే సాంకేతిక సౌకర్యాల విస్తరణతో పాటు వాటి వల్ల ఎదురయ్యే ప్రమాదాలను గుర్తించి ముందస్తు చర్యలు తీసుకోవడం కూడా అవసరం. మైక్రోసాఫ్ట్ సేవల్లో ఏర్పడిన అంతరాయం ఒక సంస్థ సమస్యగా మాత్రమే కాకుండా ప్రపంచవ్యాప్తంగా డిజిటల్ వ్యవస్థలపై ఆధారపడుతున్న తీరుకు హెచ్చరికగా భావించాలి. సాంకేతికతను స్వీకరించడమే కాకుండా, సంక్షోభ సమయంలోనూ వ్యవస్థలు పనిచేసేలా బలమైన ప్రత్యామ్నాయాలను నిర్మించుకోవాలి. డిజిటల్ పురోగతి అంటే వేగం, సౌకర్యం మాత్రమే కాదు.. అంతరాయాలను తట్టుకునే సామర్థ్యం, భద్రత, విశ్వసనీయత కూడా. ఈ పాఠాన్ని ప్రభుత్వాలు, సంస్థలు, సాంకేతిక రంగం గుర్తించి భవిష్యత్తుకు సిద్ధపడాలి.

(మొదటి పేజీ తరువాయి)

ఎస్సీ, ఎస్టీల సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్న

రాజకీయ ప్రాధాన్యత కల్పించామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. వందేళ్ల ఉస్మానియా యూనివర్సిటీ చరిత్రలో తొలిసారి దళితుడికి వీసీగా అవకాశం కల్పించామని పేర్కొన్నారు. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ, రాజీవ్ గాంధీ ఐఐటీలోనూ ఎస్సీ, ఎస్టీలకు వీసీ పదవులు కట్టబెడుతున్నామని అన్నారు.ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపులో ఎస్సీ, ఎస్టీలకు ప్రాధాన్యత ఇస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి వివరించారు. సీఎంఆర్ఎఫ్, ఆరోగ్యశ్రీ నిధుల్లో 50 శాతానికిపైగా ఎస్సీ, ఎస్టీల కోసమే వినియోగిస్తున్నామని తెలిపారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ల ఏర్పాటు నేపథ్యంలో రేవంత్ సర్కార్‌ను ఫగ్గన్ సింగ్ కులస్తే కమిటీ ప్రశంసలతో ముంచెత్తింది. ఈ సమావేశంలో ఎంపీలు మల్లు రవి, చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే శ్రీ గణేష్‌తోపాటు కమిటీ సభ్యులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

భారత్ ఆర్థిక విపత్తు అంచున

అదానీ, అంబానీ లాంటి బడా వ్యాపారవేత్తలు మాత్రమే ఎందుకు ఎదుగుతున్నారని ప్రశ్నించారు. అమెరికాలో పర్యటిస్తున్న ఆయన న్యూయార్క్‌లోని ప్రతిష్టాత్మక కొలంబియా యూనివర్సిటీలో విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు.”చిన్న, మధ్యతరహా వ్యాపారాలు, వ్యవసాయ రంగం దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక వంటివి. కానీ, దురదృష్టవశాత్తూ ఆ వెన్నెముక ఇప్పుడు విరిగిపోయింది. గౌతమ్ అదానీ, ముకేశ్? అంబానీలతో సహా కేవలం కొన్ని పెద్ద వ్యాపార సమూహాలు మాత్రమే విస్తరిస్తున్నాయి. కానీ, చిన్న వ్యాపారాలు మాత్రం ఇబ్బందులు పడుతున్నాయి. కాంగ్రెస్ పార్టీ ఎంతో శ్రమతో నిర్మించిన ఆర్థిక వ్యవస్థ బలహీనపడింది. బలమైన ఉత్పాదక రంగం లేకుండా దేశం అభివృద్ధి చెందడం కష్టం. దాన్ని పునర్నిర్మించాల్సిన అవసరం ఉంది.”
– రాహుల్ గాంధీ, కాంగ్రెస్? అగ్రనేత’ఎన్నికల వ్యవస్థను పునరుద్ధరించడమే మా లక్ష్యం’గడిచిన రోజుల్లో దిల్లీతో సహా దేశంలోని కొన్ని ప్రాంతాల్లో చెలరేగిన విద్యార్థి నిరసనల గురించి రాహుల్? గాంధీ ప్రస్తావించారు. ఆ నిరసనలు ఆకస్మికమైనవి కావని, దాదాపు దశాబ్ద కాలంగా రాజకీయ, ఆర్థిక అధికార కేంద్రీకరణకు వ్యతిరేకంగా జరుగుతున్న ప్రతిఘటనల్లో భాగమని వ్యాఖ్యానించారు. సమాజంలో జరుగుతోన్న అన్యాయాన్ని ప్రశ్నించడానికి భారత యువత ఏకమయ్యారని, విద్యార్థి ఉద్యమాన్ని లేవనెత్తారని చెప్పారు. అలాగే, ఎన్నికల అవకతవకలు భారతదేశంలో ప్రజాస్వామ్య ప్రక్రియను దెబ్బతీశాయని రాహుల్? ఆరోపించారు. దానిని పునరుద్ధరించడానికి అవసరమైన చర్యల్లో ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్? కుమార్‌ను తొలగించడం కూడా ఒకటని ఆయన పేర్కొన్నారు. ఎన్నికల సంఘం సాయంతోనే అధికార బీజేపీ దేశంలో ఓటుచోరీకి పాల్పడుతోందని రాహుల్? ఆరోపించారు. ఎస్ఐఆర్ ప్రక్రియ కారణంగా 2024లో ఓటు వేసిన సుమారు 14 కోట్ల మంది ప్రజలను ఓటర్ల జాబితా నుంచి తొలగించారని ధ్వజమెత్తారు. అయితే, ఎన్నికల వ్యవస్థను పునరుద్ధరించడమే తమ లక్ష్యమని, ఆ లక్ష్యం దిశగా తమ పార్టీ పనిచేస్తోందని రాహుల్? గాంధీ స్పష్టం చేశారు. ఎన్నికల అవకతవకలకు సంబంధించిన సాక్ష్యాలను ఇప్పటికే సేకరించామని తెలిపారు. అంతేకాదు, గతంలో బయటకు వచ్చి మాట్లాడటానికి భయపడిన చాలామంది ఇప్పుడు ముందుకు వచ్చి కాంగ్రెస్‌తో సమాచారాన్ని పంచుకుంటున్నారని ఆయన పేర్కొన్నారు.

గత ఆంధ్ర పాలకుల కంటే రేవంత్ రెడ్డి వల్లే

ప్రధానమంత్రి మోదీ, ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి తీరు వల్ల తెలంగాణ ప్రయోజనాలకు తీవ్ర విఘాతం కలుగుతోందని ఆయన విమర్శించారు. జల్ జీవన్ మిషన్ పేరుతో ఏపీ చేపడుతున్న నీటి వినియోగానికి కేంద్ర ప్రభుత్వం మద్దతు ఇస్తోందని మండిపడ్డారు. గతంలో ఆంధ్ర పాలకుల కంటే రేవంత్ రెడ్డి పాలనలోనే రాష్ట్రానికి ఎక్కువ నష్టం జరుగుతోందని అన్నారు.సాగర్ ప్రాజెక్టు వద్ద గత ఏడాది కాలంగా జరుగుతున్న పనులపై తెలంగాణ ప్రభుత్వానికి సమాచారం లేదా? అని కేటీఆర్ ప్రశ్నించారు. ఏపీ నీటి మళ్లింపు యత్నాలను అడ్డుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకుందో స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. కృష్ణా నదీ యాజమాన్య బోర్డుకు (కేఆర్ఎంబీ) అధికారికంగా ఏమైనా ఫిర్యాదు చేశారా? అని నిలదీశారు. అలాగే రాష్ట్ర తాగునీటి అవసరాల నిమిత్తం మిగిలిన 40 టీఎంసీల కేటాయింపులను కోరుతూ ప్రభుత్వం వెంటనే కేఆర్ఎంబీకి లేఖ రాయాలని అన్నారు.

సిద్దిపేటలో భారీగా

విద్యార్థులు గోడును వెళ్లబుచ్చుకున్నారు. శిల్పారామం, వెయ్యి పడకల ఆసుపత్రి, నర్సింగ్ కళాశాల, సిద్దిపేట ఇల్లంత కుంట రోడ్డు, వెజ్, నాన్ వెజ్ మార్కెట్ ఇలా ఆగిపోయిన పనుల గురించి ఫ్లెక్సీల్లో ప్రదర్శించారు. సీఎం సిద్దిపేటకు వస్తున్న సందర్భంగా ఈ ఫ్లెక్సీల ప్రదర్శన ఆసక్తిగా మారింది.సిద్దిపేట ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్ రావు సైతం నియోజకవర్గానికి ఇచ్చిన హామీలు నెరవేర్చి రావాలని డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు ముందస్తు చర్యలు చేపట్టారు.భారీగా శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలుమరోవైపు రేపు సిద్దిపేట వస్తున్న రేవంత్ రెడ్డి ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ప్రారంభించనున్నారు. రూ.544.11 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, రూ.92.98 కోట్లతో పూర్తి చేసిన అభివృద్ధి పనులను ప్రారంభించనున్నారు.దుబ్బాక, సిద్దిపేట నియోజకవర్గాల్లో రూ.200 కోట్ల చొప్పున నిర్మించనున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లకు ముఖ్యమంత్రి శంకుస్థాపన చేయనున్నారు.

4.63 లక్షల మందికి పెన్షన్లు..

మహిళా సంఘాలకు మ్యారేజ్ ఫంక్షన్ హాల్స్ ఇస్తామని తెలిపారు.ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులతోపాటు పథకాలన్నీ మహిళల పేరు మీదే ఇస్తున్నామని మంత్రి సీతక్క వివరించారు. కేవలం ఈ మూడేళ్లలో మహిళా సంఘాలకు రూ.75 వేల కోట్లు రుణాలు ఇచ్చామని గుర్తు చేశారు. మహిళలను కోటీశ్వరులు చేయడమే లక్ష్యంగా పెట్రోల్ బంక్, సోలార్ పవర్ ప్లాంట్స్‌తోపాటు 300 ప్రాంతాల్లో ఇందిర మహిళా శక్తి క్యాంటీన్లు ఇచ్చామని అన్నారు.మేడారం జాతరలో వ్యాపారాల కోసం మహిళా సంఘాలకు రూ.3 కోట్లు ఇస్తే.. వారు రూ.9 కోట్లు సంపాదించారని సోదాహరణంగా మంత్రి సీతక్క వివరించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఏఎం ప్రాజెక్టు కింద రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేశారు. ఈ సభలో ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య, ఎంపీ కడియం కావ్య, గ్రంథాలయం సంస్థ చైర్మన్ మీసాల ప్రకాశ్, కలెక్టర్ సత్య శారదతోపాటు ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి పాల్గొన్నారు.

బీఆర్ఎస్ అబద్దాలు చెప్పడం

మా అభ్యంతరాలు చెప్పాం. ఆ పనులు ఆపించడానికి అన్నీ విధాలుగా ప్రయత్నిస్తున్నాం. మేము మీలా ఏపీ పార్టీలు, నేతలతో లాలూచీ పడే వ్యక్తులం కాదు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్న పదేళ్లలో కృష్ణా జలాలను ఏపీయే ఎక్కువగా వినియోగించుకుంది. కృష్ణా నుంచి ఏపీ 4460 లు తరలిస్తే తెలంగాణ 1993 లు మాత్రమే వినియోగించుకుంది. మేం వచ్చాక ఏపీ 98.16లు తరలిస్తే.. తెలంగాణ 122.74 వినియోగించుకుంది. ఏపీ కంటే తెలంగాణయే 24 అధికంగా వినియోగించుకుంది. బీఆర్ఎస్ దుష్ప్రచారం చేయడం మానుకోవాలి’ అంటూ మంత్రి ఉత్తమ్ మండిపడ్డారు.ఈ సందర్భంగా ఉత్తమ్ కుమార్ రెడ్డి.. సోనియా ఆత్మకథపై కేటీఆర్ చేసిన విమర్శలకు సమాధానం చెప్పారు. ‘సోనియా గాంధీ లేకుండా తెలంగాణ రాష్ట్రమే లేదు. తెలంగాణ సోనియా గుండెల్లో ఉన్నందుకే రాష్ట్ర ఏర్పాటు జరిగింది. మీ పదవులు, ఆస్తులు, సంపద అంతా సోనియా తెలంగాణ ఇవ్వడం వల్లనే. అది మీ నాన్న అసెంబ్లీలో కూడా చెప్పారు’ అంటూ ఆక్షేపించారు.

ఏపీ టన్నెల్ ప్రాజెక్ట్‌పై తెలంగాణ సర్కార్

ది
సాగర్ డెడ్ స్టోరేజీ నుండి అక్రమంగా నీటిని తరలించేందుకు ఏపీ ప్రభుత్వం భారీ టన్నెల్ ప్రాజెక్ట్ చేపట్టినా తెలంగాణ ప్రభుత్వం ఎందుకు పట్టించుకోవడంలేదు? అని ప్రశ్నించారు. తెలంగాణ ముఖ్యమంత్రి అనుమతితోనే ఏపీ ప్రభుత్వం ఈ టన్నెల్ ప్రాజెక్టును చేపట్టిందా? అని నిలదీశారు. ఏపీ ప్రభుత్వం ఇంత భారీ ఎత్తున ప్రాజెక్టు పనులు చేస్తున్నా తెలంగాణ ప్రభుత్వానికి కనీస సమాచారం లేదా? అంటూ మండిపడ్డారు.

15 వేల కుటుంబాల

ఇళ్లు ఉన్నాయని స్పష్టం చేవారు. అలాగే జీవో నంబర్ 58, 59, 60ల కింద పేదలు క్రమబద్ధీకరించుకున్న 68 గజాల స్థలాలు, బస్తీలలో దాదాపు 10 నుంచి 15 వేల కుటుంబాలు దశాబ్దాలుగా అక్కడ నివసిస్తున్నాయని పేర్కొన్నారు. 30 ఏళ్లకు పైగా వారి స్వాధీనంలో ఉన్న ఈ 150 ఎకరాల భూమి, ఇళ్లు కచ్చితంగా ఆయా కుటుంబాలకే చెందాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రభుత్వం వాటి జోలికి వెళ్లకూడదని డిమాండ్ చేశారు.

ఓటు నమోదుకు మరో అవకాశం

సీఈవో పేర్కొన్నారు. ఇప్పటికే రాష్ట్రంలో పలు మార్లు పొడిగించారు.రాష్ట్రంలో ఓటరు జాబితా సమగ్ర సవరణ ప్రక్రియ గడువును కేంద్ర ఎన్నికల కమిషన్ మరోసారి పొడిగించింది. ఈనెల 30తో ముగియాల్సిన ఎస్ఐఆర్ ప్రక్రియను డిసెంబరు 22 వరకు పొడిగించింది. ఆగస్టు 17న ప్రకటించిన ముసాయిదా జాబితాలో పేరు లేని అర్హులు ఎన్యుమరేషన్ ఫారాలు సమర్పించేందుకు కేంద్ర ఎన్నికల కమిషన్ మరో అవకాశం ఇచ్చింది.ముసాయిదా జాబితా నుంచి ఓటు తొలగించిన వారికి ఈనెల 30 వరకు ఎన్యుమరేషన్ ఫారాలను పంపిణీ చేసి డిసెంబరు 10 వరకు వాటిని పరిష్కరిస్తారు. ఆగస్టు 17 నుంచి నోటీసుల ప్రక్రియను ఈనెల 26 వరకు ముగించాల్సి ఉండగా డిసెంబరు 15 వరకు పొడిగించారు. తెలంగాణతో పాటు ఏపీ, మహారాష్ట్ర, దిల్లీ, నాగాలాండ్, హరియాణా, జార్ఖండ్‌లోనూ ఎస్ఐఆర్ గడువు పొడిగించారు.మరోవైపు రాష్ట్రంలో ఎస్ఐఆర్ ప్రక్రియ ఇప్పటికే దాదాపు కొలిక్కి వచ్చింది. సుమారు 70 లక్షల ఓట్లు తగ్గి దాదాపు 2.70 కోట్ల ఓట్లతో తుది జాబితా సిద్ధమైంది. అనర్హులుగా ప్రకటించిన ఓటర్లలో ఎక్కువగా మరో చోట ఓటు ఉన్న వారేనని అధికారులు తెలిపారు.అర్హులైన ఓటర్లు గతంలో ఎన్యుమరేషన్ ఫారం ఇవ్వలేకపోతే ఇప్పటికైనా సమర్పించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి తెలిపారు. మరింత సమాచారం, సహాయం కోసం స్థానిక బీఎల్ఓను లేదా 1950 టోల్‌ఫ్రీనంబరును సంప్రదించాలని సీఈవో చెప్పారు. డిసెంబరు 22 వరకు నోటీసులు, అభ్యంతరాలు, కొత్త దరఖాస్తుల క్లియర్‌కు గడువు ఉందన్నారు.

స్థానిక ఎన్నికలపై సీఎం చంద్రబాబు

పొత్తు ధర్మానికి ప్రతి ఒక్కరూ కట్టుబడి ఉండాలని, కూటమి అభ్యర్థుల విజయానికి సమష్టిగా కృషి చేయాలని సూచించారు. ప్రతి ఎన్నికలోనూ విజయం సాధించడమే లక్ష్యంగా పెట్టుకోవాలన్నారు. ఏ ఒక్క వార్డులో ఓటమి ఎదురైనా అందుకు గల కారణాలను విశ్లేషిస్తానని తెలిపారు. గ్రామాల్లో, నియోజకవర్గాల్లో నాయకుల మధ్య ఉన్న ఐక్యతను పరిశీలించి, దానికి అనుగుణంగా తదుపరి నిర్ణయాలు తీసుకుంటామని చెప్పారు. రాజకీయ ముసుగులో వ్యక్తిత్వాన్ని కించపరిచే విధంగా వ్యవహరించే వారికి ప్రజలే తగిన సమాధానం చెప్పేలా వాస్తవాలను వివరించాలని పార్టీ శ్రేణులకు సూచించారు.

గిగ్ కార్మికులకు సంక్షేమ రక్షణ

డిజిటల్ ఆర్థిక వ్యవస్థ విస్తరిస్తున్న కొద్దీ గిగ్ కార్మికుల సంఖ్య కూడా వేగంగా పెరుగుతోంది. ఆన్‌లైన్ వేదికల ద్వారా ఆహారం, సరుకులు, ప్రయాణ సేవలు అందిస్తున్న డెలివరీ సిబ్బంది, డ్రైవర్లు నగర జీవనంలో కీలక భాగంగా మారారు. వినియోగదారులకు తక్కువ సమయంలో సేవలు అందిస్తూ, డిజిటల్ వ్యాపార వ్యవస్థకు వెన్నెముకగా నిలుస్తున్న వీరి జీవితం మాత్రం అనేక సమస్యలతో నిండి ఉంది. స్వేచ్ఛగా పనిచేసే అవకాశమున్నప్పటికీ ఆదాయ భద్రత, ఉద్యోగ రక్షణ, ఆరోగ్య సంరక్షణ, ప్రమాద బీమా వంటి కనీస సదుపాయాలు లేకపోవడం ఆందోళనకరం. గిగ్ కార్మికుల సంక్షేమం, భద్రతపై ప్రభుత్వాలు ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.గిగ్ కార్మికులకు సామాజిక భద్రత కల్పించేందుకు తెలంగాణ ప్రభుత్వం తీసుకొచ్చిన చట్టం ఈ రంగంలో కీలక మార్పులకు నాంది పలికే అవకాశం ఉంది. కార్మికుల సంక్షేమం కోసం ప్రత్యేక నిధి ఏర్పాటు, ప్రమాద బీమా, ఆరోగ్య సంరక్షణ, ప్రసూతి ప్రయోజనాలు, పింఛన్ వంటి సదుపాయాలను కల్పించడం అభినందనీయం. అయితే ఈ ప్రయోజనాలు కాగితాలకే పరిమితం కాకుండా అర్హులైన ప్రతి కార్మికుడికి అందాలి. చట్టం అమలులో పారదర్శకత ఉండాలి. కార్మికుల సమస్యలను పరిష్కరించే వ్యవస్థ సమర్థంగా పనిచేయాలి. డిజిటల్



వేదికల ద్వారా ఉపాధి పొందుతున్న వారిని కేవలం సేవలందించే వ్యక్తులుగా కాకుండా, హక్కులు కలిగిన కార్మికులుగా గుర్తించాలి.గిగ్ కార్మికుల సంక్షేమానికి తీసుకున్న చర్యలు ఇతర రాష్ట్రాలకు కూడా ఆదర్శంగా నిలవాలి. ఉపాధి కల్పించే సంస్థలు తమ బాధ్యతలను గుర్తించి కార్మికుల భద్రతకు సహకరించాలి. ప్రభుత్వం, సంస్థలు, కార్మిక సంఘాలు సమన్వయంతో పనిచేస్తేనే ఈ చట్టం ఆశించిన ఫలితాలను అందిస్తుంది. ఆధునిక ఉపాధి విధానాల్లో కార్మికులకు గౌరవం, ఆర్థిక భరోసా, సామాజిక రక్షణ కల్పించడం సమాజ బాధ్యత. వారి శ్రమతో నడుస్తున్న డిజిటల్ ఆర్థిక వ్యవస్థలో వారి కుటుంబాలకు భద్రమైన భవిష్యత్తు కల్పించినప్పుడే నిజమైన అభివృద్ధి సాధ్యమవుతుంది.**డిజిటల్ కార్మికులకు భరోసా.. సంక్షేమమే లక్ష్యం**తెలంగాణ ప్రభుత్వం గిగ్ కార్మికుల కోసం తీసుకొచ్చిన ప్రత్యేక చట్టం దేశవ్యాప్తంగా చర్చకు దారితీసే విధంగా ఉంది. సుమారు ఆరు లక్షల మంది కార్మికులకు సామాజిక భద్రత కల్పించాలనే లక్ష్యం పెద్దదే. ఈ లక్ష్యాన్ని సాధించేందుకు కార్మికుల నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలి. ప్రతి కార్మికుడికి చట్టం ద్వారా కల్పించే ప్రయోజనాలపై అవగాహన కల్పించాలి. ప్రమాదాలు జరిగినప్పుడు, అనారోగ్య సమస్యలు ఎదురైనప్పుడు, కుటుంబంలో ఆర్థిక సంక్షోభం ఏర్పడినప్పుడు ప్రభుత్వం అందించే సహాయం వారికి అండగా నిలవాలి.సంక్షేమ నిధి నిర్వహణలో జవాబుదారీతనం ఉండాలి. ఆన్‌లైన్ వేదికల లావాదేవీలపై విధించే సెస్ ద్వారా సమకూరే నిధులు కార్మికుల ప్రయోజనాలకే వినియోగించాలి. నిధుల వినియోగంపై ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహిస్తూ, అర్హులైన వారికి సకాలంలో ఆర్థిక సహాయం అందేలా చర్యలు తీసుకోవాలి. కార్మికులు తమ హక్కుల కోసం కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి లేకుండా సరళమైన విధానాలను రూపొందించాలి. డిజిటల్ వేదికలపై పనిచేసే వారికి డిజిటల్ విధానంలోనే సంక్షేమ సేవలు అందుబాటులోకి తీసుకురావడం సముచితం.**శ్రమకు గౌరవం.. కుటుంబాలకు భరోసా**గిగ్ కార్మికులు ప్రతిరోజూ రోడ్లపై ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటున్నారు. వాతావరణ పరిస్థితులు, రహదారి ప్రమాదాలు,

మహిళల ఆర్థిక స్వావలంబనకు బంగారు బాట వేస్తున్న మహిళా సంఘాలు

- చిన్న దుకాణాల ఏర్పాటుకు ప్రోత్సాహం.. మహిళలకు వెన్నుదన్నుగా ప్రభుత్వం
- రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క







ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి నవంబర్ 18మల్లంపల్లి:బుధవారం ములుగు జిల్లా మల్లంపల్లి మండల కేంద్రంలో నిర్వహించిన నూతన చేయూత పింఛన్ల మంజూరు ఉత్తర్వుల పంపిణీ కార్యక్రమంలో మంత్రి దనసరి అనసూయ సీతక్క ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక సర్పంచులతో కలిసి లబ్ధిదారులకు నూతన చేయూత పింఛన్ల మంజూరు ఉత్తర్వులను అందజేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా నూతన చేయూత పింఛన్ల కోసం అందిన దరఖాస్తులను పరిశీలించి అర్హులైన సుమారు 4.60 లక్షల మందికి పింఛన్లు మంజూరు చేసినట్లు తెలిపారు. ముఖ్యంగా వితంతువులు, ఒంటరి మహిళలు, దివ్యాంగులు, చేనేత, గీత కార్మికులతో పాటు తలసేమియా వ్యాధి బాధితులకు కూడా పింఛన్ల సదుపాయం కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. నిరుపేద కుటుంబాలకు నెలవారీ పింఛన్ ఎంతో ఆసరాగా నిలుస్తుందని, అర్హత ఉండి ఇప్పటివరకు పింఛన్లు మంజూరు కాని వారు నిరాశ చెందాల్సిన అవసరం లేదన్నారు. వారి దరఖాస్తులను పరిశీలించి అర్హత మేరకు పింఛన్లు మంజూరు చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.మహిళలను కోటీశ్వరులను చేయాలనే దృఢ సంకల్పంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళల ఆర్థికాభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నారని మంత్రి తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా కోటి మంది మహిళలను స్వయం సహాయక సంఘాల్లో చేర్చి ఆర్థికంగా ఎదిగేలా స్వయం ఉపాధి కార్యక్రమాలను చేపడుతున్నట్లు పేర్కొన్నారు. మహిళల ఆదాయాన్ని పెంపొందించేందుకు చిన్న దుకాణాలు, కిరాణా షాపులు, వస్త్ర దుకాణాలు, పాల కేంద్రాలు, ఇతర వ్యాపారాల ఏర్పాటును ప్రోత్సహిస్తూ వారికి అవసరమైన ఆర్థిక తోడ్పాటును అందిస్తున్నట్లు తెలిపారు. మహిళల జీవనానికి భరోసా కల్పించడంతో పాటు ఆర్థిక స్వతంత్రతను పెంపొందించేందుకు చర్యలు చేపడుతున్నామన్నారు. మహిళలు తమకు అందుతున్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని స్వయం ఉపాధి ద్వారా ఆర్థికంగా ఎదగాలని సూచించారు.

స్వయం సహాయక సంఘాలు మహిళల ఆర్థిక స్వావలంబనకు బంగారు బాట వేస్తున్నాయని మంత్రి తెలిపారు. ఒక్కో మహిళా సంఘానికి రూ.20 లక్షల వరకు రుణాలు అందిస్తున్నామని, రూ.10 లక్షల వరకు వడ్డీ లేని రుణ సదుపాయం కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. మల్లంపల్లి మండలంలోని మహిళా సంఘాలకు రూ.20 కోట్ల మేర రుణాలు అందించినట్లు తెలిపారు. మహిళా సంఘాల్లో సభ్యత్వం పొందడం ద్వారా బ్యాంకు రుణాలతో పాటు ఆపద సమయంలో పరస్పర సహకారం, ఆర్థిక భరోసా లభిస్తుందని వివరించారు. ఆపదలో ఉన్న మహిళలకు మహిళా సంఘాలు అండగా నిలుస్తున్నాయని, సంఘాల్లో లేని మహిళలు కూడా సభ్యత్వం పొంది ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఇందిరమ్మ ఇండ్ల మంజూరు నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని మంత్రి తెలిపారు. అర్హత ఉండి ఇప్పటివరకు ఇండ్లు మంజూరు కాని పేద కుటుంబాలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, రాబోయే విడతల్లో మరిన్ని ఇండ్లు మంజూరు చేసేందుకు చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందిస్తున్నామని, ఇంటి పునాది నిర్మాణానికి అవసరమైన పెట్టుబడి సమకూర్చుకోవడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్న మహిళా సంఘాల సభ్యులకు రూ.50 వేల నుంచి రూ.లక్ష వరకు తక్కువ వడ్డీతో రుణ సదుపాయం కల్పిస్తున్నట్లు తెలిపారు. మహిళలకు సామాజిక, ఆర్థిక భద్రత కల్పించేందుకు ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులను వారి పేరిట మంజూరు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, సన్న బియ్యం పంపిణీ వంటి సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. మహిళా సంఘాల సభ్యులకు ప్రమాద బీమా సదుపాయం కూడా కల్పిస్తున్నామని, ప్రమాదవశాత్తు మరణించిన సభ్యురాలి కుటుంబానికి పథకం నిబంధనల మేరకు రూ.10 లక్షల వరకు బీమా రక్షణ అందిస్తున్నట్లు తెలిపారు.మేడారం జాతర సందర్భంగా మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టామని మంత్రి తెలిపారు. సుమారు 550 నుంచి 600 మంది మహిళలు వ్యాపారాలు చేసేందుకు ముందుకు రాగా, వారికి సుమారు రూ.3 కోట్ల రుణాలు అందించినట్లు పేర్కొన్నారు. జాతర సమయంలో ఆ మహిళలు సుమారు రూ.9 కోట్ల మేర వ్యాపారం నిర్వహించినట్లు తెలిపారు. రాబోయే గోదావరి పుష్కరాలు, ఇతర ఉత్సవాల సమయంలో కూడా మహిళలు వ్యాపార అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. స్థానికంగా మహిళలు ఏర్పాటు చేస్తున్న చిన్న దుకాణాలను ప్రజలు ప్రోత్సహించాలని కోరారు.

■మల్లంపల్లి మండలంలో 215 నూతన చేయూత పింఛన్లు

మల్లంపల్లి మండల పరిధిలోని 10 గ్రామ పంచాయతీల్లో మొత్తం 215 మందికి నూతన చేయూత పింఛన్లు మంజూరయ్యాయి. వీరిలో 54 మంది దివ్యాంగులు, 19 మంది ఒంటరి మహిళలు, నలుగురు గీత కార్మికులు, 138 మంది వితంతువులు ఉన్నారు. గ్రామ పంచాయతీల వారీగా భూపాల నగర్‌లో 18 మందికి, దేవ నగర్‌లో 17 మందికి, గుర్తూరు తండాలో 10 మందికి, కోడిశాలకుంటలో 16 మందికి, మల్లంపల్లి లో 66 మందికి, మహమ్మద్ గౌస్‌పల్లిలో 24 మందికి, ముద్దునూరు తండాలో 13 మందికి, రామ చంద్రాపూర్‌లో 32 మందికి, శివతండా లో 9 మందికి, శ్రీ నగర్‌లో 10 మందికి నూతన చేయూత పింఛన్లు మంజూరయ్యాయి.

■మూడు స్వయం ఉపాధి దుకాణాల ప్రారంభం

మల్లంపల్లి మండల కేంద్రంలో మహిళా స్వయం సహాయక సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మూడు దుకాణాలను మంత్రి దనసరి అనసూయ సీతక్క ప్రారంభించారు. మహిళలు స్వయం ఉపాధి ద్వారా ఆదాయం పొందేందుకు బ్యాంకుల సహకారంతో రూ.2 లక్షల నుంచి రూ.5 లక్షల వరకు రుణ సదుపాయం కల్పిస్తున్నట్లు తెలిపారు. మల్లంపల్లిలో మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఇందిరమ్మ మహిళా శక్తి క్యాంటీన్ ఏర్పాటు చేసే అవకాశాలను పరిశీలించాలని సంబంధిత అధికారులకు సూచించారు.మల్లంపల్లి మండలంలో అభివృద్ధి పనులకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు మంత్రి తెలిపారు.మహిళా సంఘాల భవనాలు, వర్క్‌షెడ్ల నిర్మాణం, గ్రామాల్లో సీసీ, బీటీ రోడ్ల అభివృద్ధికి చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఉపాధి హామీ పనుల ద్వారా గ్రామీణ ప్రజలకు ఉపాధి అవకాశాలు కల్పించాలని సూచించారు. శిక్షణ పొందిన మహిళలకు కుట్టుమిషన్లు అందించేందుకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.మహిళల అక్షరాస్యత పెంపునకు ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నామని మంత్రి తెలిపారు. చదువుకోని మహిళలకు విద్యాభ్యాసం కల్పించేందుకు కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. 60 ఏళ్లు దాటిన మహిళలను కూడా స్వయం సహాయక సంఘాల్లో చేర్చుకొని ఆర్థికంగా ఆదుకోవాలని సూచించారు. కుటుంబ సంపాదన సభ్యుడిని కోల్పోయిన నిరుపేద కుటుంబాలకు కుటుంబ ప్రయోజన పథకం కింద రూ.20 వేల ఆర్థిక సహాయం అందించే సదుపాయం ఉందని, మండలంలో ఇప్పటివరకు 81 కుటుంబాలకు ఈ సహాయం అందించినట్లు తెలిపారు. అర్హులైన కుటుంబాలు సంబంధిత అధికారులను సంప్రదించి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

అనంతరం మంత్రి దనసరి అనసూయ సీతక్క మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ, ములుగు నియోజకవర్గంలోని మల్లంపల్లి మండలం తో పాటు ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధిలోని పరకాల, వర్ధన్నపేట నియోజకవర్గాలు, మహబూబాబాద్ జిల్లాలోని గంగారం, కొత్తగూడ మండలాల్లో నూతన చేయూత పింఛన్ల మంజూరు ఉత్తర్వుల పంపిణీ కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా మంజూరైన పింఛన్లలో మహిళలకు అధిక ప్రాధాన్యత కల్పించినట్లు పేర్కొన్నారు. మంజూరు ఉత్తర్వులు అందుకున్న లబ్ధిదారుల వివరాలను అధికారులు వెంటనే ఆన్‌లైన్‌లో నమోదు చేసి, నాలుగైదు రోజుల్లో పింఛన్ నగదు వారి బ్యాంకు ఖాతాల్లో జమ అయ్యేలా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. కార్యక్రమాలకు హాజరుకాని లబ్ధిదారుల వివరాలు, పేర్ల నమోదులో పొరపాట్లు, ఒకే పేరుతో రెండుసార్లు నమోదైన దరఖాస్తులను పునఃపరిశీలించి అర్హులకు పింఛన్లు అందేలా చర్యలు తీసుకుంటామన్నారు. నవంబర్ 19న రాష్ట్రవ్యాప్తంగా ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈ పథకం ద్వారా కుటుంబం ఎంపిక చేసుకున్న సభ్యుడు ఏ కారణంతో నైనా మరణించిన సందర్భంలో పథకం నిబంధనల ప్రకారం బాధిత కుటుంబానికి రూ.5 లక్షల బీమా రక్షణ కల్పించనున్నట్లు పేర్కొన్నారు. అర్హులైన కుటుంబాలు ఈ పథకం కింద తమ వివరాలను నమోదు చేసుకోవాలని మంత్రి సీతక్క కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ రేగ కళ్యాణి, డీఆర్డీఓ చంద్రశేఖర్, జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య, ఆత్మ కమిటీ చైర్మన్ రవీందర్ రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు,సొసైటీ చైర్మన్లు, స్థానిక ప్రజాప్రతినిధులు, మహిళా సంఘాల ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కల్లూరు మండలంలో 1,049 మందికి నూతన చేయూత పింఛన్లు





- పేదల సంక్షేమం, సామాజిక భద్రతకు ప్రజా ప్రభుత్వం పెద్దపీట -- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

సత్తుపల్లి, ప్రజాబలం ప్రతినిధి నవంబర్ 18:అర్హులైన నిరుపేదలకు ఆర్థిక భరోసా కల్పించడమే లక్ష్యంగా తెలంగాణ ప్రజా ప్రభుత్వం సంక్షేమ కార్యక్రమాలను విస్తరిస్తోంది. ఇందులో భాగంగా సత్తుపల్లి నియోజకవర్గంలోని కల్లూరు మండలంలో నూతనంగా మంజూరైన 1,049 చేయూత పింఛన్ల ఉత్తర్వులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. కల్లూరులో నిర్వహించిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు, సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ పాల్గొని అర్హులైన లబ్ధిదారులకు పింఛన్ల మంజూరు ఉత్తర్వులను అందజేశారు.కల్లూరు మండల పరిధిలో గ్రామీణ ప్రాంతానికి చెందిన 721 మందికి, కల్లూరు పురపాలక సంఘం పరిధిలో 328 మందికి కలిపి మొత్తం 1,049 మందికి నూతనంగా చేయూత పింఛన్లు మంజూరయ్యాయి. వీరిలో వితంతువులు, ఒంటరి మహిళలు, దివ్యాంగులు, గౌడ కులవృత్తిదారులు తదితర వర్గాలకు చెందిన అర్హులు ఉన్నారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. సమాజంలోని అట్టడుగు వర్గాలు, నిరుపేదలు, వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, దివ్యాంగులు, కులవృత్తులపై ఆధారపడి జీవిస్తున్న వారికి చేయూత పింఛన్లు ఆర్థికంగా అండగా నిలుస్తున్నాయని అన్నారు. పింఛన్ అనేది కేవలం నెలవారీ ఆర్థిక సహాయం మాత్రమే కాదని, వృద్ధాప్యంలోనూ, ఉపాధి పొందలేని పరిస్థితుల్లోనూ గౌరవప్రదమైన జీవనం సాగించేందుకు కల్పించే సామాజిక భద్రత అని పేర్కొన్నారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందాలన్నదే ప్రభుత్వ సంకల్పమని, అర్హులైనప్పటికీ పింఛన్లు పొందని వారిని గుర్తించి నిబంధనల ప్రకారం వారికి కూడా న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.ప్రజా సంక్షేమమే ప్రధాన ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తోందని, పేద కుటుంబాల జీవన ప్రమాణాలను మెరుగుపరచడంతో పాటు సామాజిక భద్రత కల్పించేందుకు నిరంతరం కృషి చేస్తుందని మంత్రి వెల్లడించారు.ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ మాట్లాడుతూ.. అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు చేరాలన్నదే ప్రజా ప్రభుత్వ ఆశయమని తెలిపారు. చేయూత పింఛన్లు పేదలు, వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులకు ఆర్థిక తోడ్పాటుతో పాటు ఆత్మవిశ్వాసాన్ని, ఆత్మగౌరవాన్ని అందిస్తాయని పేర్కొన్నారు. నూతనంగా పింఛన్లు మంజూరైన ప్రతి కుటుంబానికి ఈ ఆర్థిక సహాయం ఎంతగానో ఉపయోగపడుతుందని ఆకాంక్షించారు.



ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పింఛన్ల లబ్ధిదారులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఎమ్మెల్యే చేతుల మీదుగా చేయుత పింఛన్ల పంపిణీ
460 మంది లబ్ధిదారులకు వర్తింపు



ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి నవంబర్ 18వాజేడు :వాజేడు మండల కేంద్రంలో 17 గ్రామ పంచాయతీలకు సంబంధించిన వృద్ధులకు వికలాంగులకు వితంతువులకు లబ్ధిదారులకు భద్రాచలం నియోజకవర్గం శాసనసభ్యులు తెల్ల వెంకట్రావు స్వయంగా మంజూరు పత్రాలను పంపిణీ చేశారు బుధవారం వాజేడు మండల కేంద్రంలో రైతు వేదికలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై ఒక్కొక్క లబ్ధిదారుని కి స్వయంగా పత్రాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు పేదల పక్షాన పనిచేయడమే ప్రభుత్వ ధ్యేయమని ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందేలా కృషి చేస్తానని ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెలిపారు ప్రభుత్వం అందిస్తున్న పింఛన్లు ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందని ఆర్థికంగా భరోసా ఇస్తుందని దీనిని అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు

ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ రామ్మోహన్ తాసిల్దార్ శ్రీనివాస్ ఎంపీడీవో కృపాకర్ మండల సర్పంచులు నాయకులు పాల్గొన్నారు

సిద్దిపేట సీఎం సభకు భారీగా తరలిరావాలి



● మాజీ మంత్రి డా. చంద్రశేఖర్

జహీరాబాద్, నవంబర్ 18 ప్రజాబలం ప్రతినిధి: ఈ నెల 19న గురువారం సిద్దిపేటలో ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి పాల్గొననున్న కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జహీరాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులకు మాజీ మంత్రి, నియోజకవర్గ ఇన్‌ఛార్జి డా. ఎ. చంద్రశేఖర్ పిలుపునిచ్చారు. ఈ మేరకు జహీరాబాద్‌లోని శభాష్‌గంజ్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ ముఖ్య నాయకులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ.. సిద్దిపేటలో జరిగే ముఖ్యమంత్రి సభకు జహీరాబాద్ నియోజకవర్గం నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తరలిరావాలని కోరారు. గ్రామ స్థాయి నుంచి మండల స్థాయి వరకు పార్టీ నాయకులు సమన్వయంతో పనిచేసి జనసమీకరణకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని సూచించారు. ప్రతి మండలానికి బస్సు సౌకర్యం కల్పించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఆత్మ కమిటీ చైర్మన్ రామలింగారెడ్డి, జహీరాబాద్, కోహిర్ మున్సిపల్ చైర్మన్లు యూనుస్, అశోక్‌కుమార్, జహీరాబాద్ పట్టణ అధ్యక్షుడు నరేష్‌గౌడ్, కోహిర్ మండల అధ్యక్షుడు సువర్ణ మల్లన్న పాటిల్, కోహిర్ పట్టణ అధ్యక్షుడు ముజాఫ్ఫర్, మాజీ పట్టణ అధ్యక్షుడు కండేం నర్సింలు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అర్షద్ అలీ, మాజీ వైస్ చైర్మన్ ఖాజా, కౌన్సిలర్లు మహేష్‌కుమార్, చౌహన్ వకీల్ తదితరులు పాల్గొన్నారు.

గుర్తుతెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి

జహీరాబాద్, నవంబర్ 18 ప్రజాబలం ప్రతినిధి: గుర్తుతెలియని వాహనం ఢీకొని ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన కోహిర్ ఎక్స్‌రోడ్డు సమీపంలో బుధవారం చోటుచేసుకుంది. కోహిర్ ఎస్సై నరేష్ తెలిపిన వివరాల ప్రకారం.. ఎల్గోయి గ్రామానికి చెందిన గినియార్పల్లి విఠల్ (50) రాజధాని వెంచర్ ముందు నడుచుకుంటూ వెళ్తుండగా ముంబయి నుంచి హైదరాబాద్ వైపు వెళ్తున్న గుర్తుతెలియని వాహనం వేగంగా వచ్చి ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన విఠల్‌ను జహీరాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అప్పటికే



మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. మృతుడి భార్య రాసమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

ఎల్ నినో ప్రభావం..రైతులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి

● రైతు సంక్షేమ సేవా సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు కొమ్ము ప్రేమ్మొమ్ము ప్రేమ్ సాగర్ యాదవ్

హైద్రాబాద్ నవంబర్ 18;రానున్న యాసంగి 2026 సీజన్‌లో ఎల్ నినో ప్రభావం కారణంగా నీటి ఎద్దడి మరియు విద్యుత్ సరఫరా సమస్యలు తలెత్తే అవకాశం ఉన్నందున రైతులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలనిరైతు సంక్షేమ సేవా సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు కొమ్ము ప్రేమ్మొమ్ము ప్రేమ్ సాగర్ యాదవ్ సూచించారునీటి లభ్యతను దృష్టిలో ఉంచుకుని వరి సాగును తగ్గించి, తక్కువ నీటితో సాగు చేయగల ఆరుతడి పంటలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.పంటల మార్పిడి విధానాన్ని అవలంబించాలని విత్తనాలు (వరి తప్ప) కావలసిన చిరుదాన్యాలను ఎంపిక చేసుకొని డ్రిప్, స్ప్రింక్లర్, మల్చింగ్ వంటి ఆధునిక సాగు పద్ధతులపై పంటలు వేసుకోవాలని సూచించారు.

ఉత్కర్ష అభియాన్ పథకం పనులను నాణ్యతా ప్రమాణాలతో వేగవంతంగా పూర్తి చేయాలి

● ఐటీడీఏ పీఓ లెనిన్ వత్సల్ టోప్పో



ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి నవంబర్ 18గోవిందరావుపేట్ :గోవిందరావుపేట్ మండలంలో అభివృద్ధి పనులు, ఆశ్రమ పాఠశాల, బాలికల పోస్ట్ మెట్రిక్ హాస్టల్ ను క్షేత్రస్థాయిలో గిరిజన ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధి, విద్యార్థులకు మెరుగైన వసతి సౌకర్యాల కల్పనే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ధర్తి ఆబా జన జాతీయ గ్రామ ఉత్కర్ష్ అభియాన్ పథకం కింద చేపడుతున్న అభివృద్ధి పనులను నాణ్యతా ప్రమాణాలతో, నిర్ణీత గడువులో పూర్తి చేయాలని ఐటీడీఏ పీఓ లెనిన్ వత్సల్ టోప్పో అధికారులను ఆదేశించారు. పథకం అమలు పురోగతిని స్వయంగా పరిశీలించేందుకు బుధవారం గోవిందరావుపేట మండల పరిధిలోని పలు ప్రాంతాల్లో పర్యటించి నిర్మాణ పనులు, విద్యాసంస్థల నిర్వహణను క్షేత్రస్థాయిలో సమీక్షించారు.

■ ఉత్కర్ష అభియాన్ పథకం కింద సిబ్బంది క్వార్టర్స్ నిర్మాణ పనుల పరిశీలన:

గోవిందరావుపేట మండలం కార్లాపల్లి గ్రామంలో దర్జీ అభజన పథకం కింద చేపడుతున్న సిబ్బంది క్వార్టర్స్ నిర్మాణ పనులను పీఓ పరిశీలించారు. ప్రస్తుతం కొనసాగుతున్న ప్లాస్టరింగ్ పనుల పురోగతిని సంబంధిత సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.



నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని, పనుల్లో ఎలాంటి నాణ్యతా లోపాలు లేకుండా నిర్దేశిత ప్రమాణాలకు అనుగుణంగా పూర్తి చేయాలని సూచించారు. పనుల పురోగతిని నిరంతరం పర్యవేక్షిస్తూ నిర్ణీత సమయంలో పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

■ ఆశ్రమ పాఠశాలలో విద్యార్థుల సదుపాయాలు, విద్యా ప్రమాణాల పరిశీలన:

అనంతరం ఈ హెచ్ ఎస్ బాలుర ఆశ్రమ పాఠశాలను సందర్శించిన పీఓ వంటగది, స్టోర్ గదులను పరిశీలించారు. పాఠశాలలో అందుబాటులో ఉన్న గ్యాస్ సిలిండర్లు, వంట సామగ్రి నిల్వలు, విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా అవసరమైన వివరాలను అడిగి తెలుసుకున్నారు. అవసరమైన పరిమాణాల్లో పెద్ద, చిన్న వంట పాత్రలు అందుబాటులో ఉండేలా చూడాలని, విద్యార్థులకు నిర్ణీత మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు.

అలాగే పదో తరగతి విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడి వారి చదువు, పరీక్షల సన్నద్ధత, అభ్యసన స్థాయిని తెలుసుకున్నారు. పాఠశాలలో విద్యార్థులకు కల్పిస్తున్న 21 రకాల సదుపాయాల అమలు, ఎఫ్ ఆర్ ఎస్ యాప్ ద్వారా హాజరు నమోదు, వివరాల నవీకరణను పరిశీలించారు. విద్యార్థుల్లో చదవడం, రాయడం వంటి అభ్యసన సామర్థ్యాలను పెంపొందించేలా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని, తరగతి గదుల్లో మెరుగైన విద్యా వాతావరణం కల్పించాలని సూచించారు. పాఠశాలలో అవసరమైన మౌలిక సదుపాయాలను గుర్తించి, సమస్యలను పరిష్కరించాలని ప్రధానోపాధ్యాయులకు తెలిపారు.

■ దర్జీ అభజన కింద బాలికల హాస్టల్‌లో 20 యూనిట్ల నిర్మాణ పనుల పరిశీలన:

తదుపరి చల్వాయి పోస్ట్ మెట్రిక్ హాస్టల్‌ను సందర్శించిన పీఓ, దర్జీ అభజన పథకం కింద బాలికల కోసం చేపడుతున్న టాయిలెట్ బ్లాక్ నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ నిర్మాణంలో 10 టాయిలెట్లు, 10 బాత్‌రూమ్‌లు కలిపి మొత్తం 20 యూనిట్లు ఏర్పాటు చేస్తున్న పనుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. బాలికలకు అవసరమైన పారిశుధ్య సదుపాయాలు మెరుగుపడేలా నిర్మాణ పనులను నాణ్యతతో, ప్రణాళికాబద్ధంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. పనుల నాణ్యత, పురోగతిపై నిరంతరం పర్యవేక్షణ ఉండాలని స్పష్టం చేశారు.గిరిజన ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధి, విద్యార్థులకు నాణ్యమైన విద్య, మెరుగైన వసతి, పారిశుధ్య సౌకర్యాల కల్పనకు దర్జీ అభజన పథకం ద్వారా చేపడుతున్న పనులు ఎంతో కీలకమని పీఓ లెనిన్ వత్సల్ టోప్పో పేర్కొన్నారు. ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా ప్రతి పనిని బాధ్యతతో, నాణ్యతతో పూర్తి చేయాలని, విద్యార్థుల సంక్షేమం మరియు గిరిజన ప్రాంతాల అభివృద్ధికి అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు

రాష్ట్రవ్యాప్తంగా ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని నవంబర్ 19న సిద్దిపేటలో పథకాన్ని


● ప్రారంభించనున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
●రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు



ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి నవంబర్ 18 కలెక్టరేట్ :బుధవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు నుంచి ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ప్రారంభోత్సవ ఏర్పాట్లు, దరఖాస్తుల సేకరణ, ప్రజలకు అవగాహన కల్పించడం తదితర అంశాలపై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు ములుగు జిల్లా సమీకృత కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు హాజరయ్యారు.

ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ,



నవంబర్ 19న సిద్దిపేట జిల్లాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని లాంఛనంగా ప్రారంభించనున్నారని తెలిపారు. అదే సమయంలో రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో స్థానిక ప్రజాప్రతినిధుల భాగస్వామ్యంతో పండుగ వాతావరణంలో ప్రారంభోత్సవ కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.

ప్రతి గ్రామం, మున్సిపల్ వార్డులో ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేసి, ప్రతి కుటుంబం నుంచి బీమా పొందే వ్యక్తి, నామినీ వివరాలతో కూడిన దరఖాస్తులను సేకరించాలని ఆదేశించారు. వివరాల నమోదులో ఎలాంటి పొరపాట్లు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, అర్హులైన ఏ కుటుంబం కూడా పథకానికి దూరం కాకుండా చూడాలని స్పష్టం చేశారు.

పథకం ప్రయోజనాలు, దరఖాస్తు విధానం, ప్రత్యేక శిబిరాల వివరాలను ప్రింట్, ఎలక్ట్రానిక్, సోషల్ మీడియాతో పాటు గ్రామాల్లో మైక్ ప్రచారం, పోస్టర్లు, కరపత్రాల ద్వారా ప్రజలకు తెలియజేయాలని సూచించారు. జిల్లా కలెక్టర్లు సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ పథకం అమలును నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, సీపీఓ, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

భారత్ వికాస్ పరిషత్ ఆధ్వర్యంలో భారత్ కో జానో క్విజ్ పోటీలు

గండిపేట మండలం ప్రజాబలం ప్రతినిధి 18 నవంబర్ 2026: భారత్ వికాస్ పరిషత్ ఆధ్వర్యంలో మణికొండ జిజియాబాయి శాఖ నేతృత్వంలో బుధవారం రోజున “భారత్ కో జానో” క్విజ్ పోటీలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ పోటీలలో సుమారు 14 పాఠశాలలకు చెందిన విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ప్రాథమిక స్థాయి పోటీలలో జూనియర్స్ విభాగంలో 547 మంది, సీనియర్స్ విభాగంలో 316 మంది, మొత్తం 863 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థుల్లో జూనియర్స్ విభాగం నుంచి ప్రథమ స్థానానికి 10 మంది, ద్వితీయ స్థానానికి 14 మంది ఎంపికయ్యారు. అదేవిధంగా సీనియర్స్ విభాగం నుంచి ప్రథమ స్థానానికి 10 మంది, ద్వితీయ స్థానానికి 12 మంది ఎంపికయ్యారు. ఎంపికైన విద్యార్థులతో నిర్వహించిన తుది స్థాయి పోటీలలో సుమారు 55 మంది విద్యార్థులు పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు.జూనియర్స్ విభాగం పోటీల విజేతలు ప్రథమ స్థానం ఎస్.వై.వి.ఆర్. ఎక్స్ సీడీ స్కూల్ టీచర్ ఆధ్వర్యంలో స్వాతి, రాయదుర్గం నాగార్జున హైస్కూల్టీచర్ నరేష్ ఆధ్వర్యంలో ద్వితీయ స్థానం కైవసం చేసుకున్నారు. సీనియర్స్ విభాగంలో ప్రథమ స్థానం నాగార్జున హైస్కూల్, రాయదుర్గం, ద్వితీయ స్థానం గౌతమి టాలెంట్ హైస్కూల్ సాధించగా, విజేతలుగా నిలిచిన పాఠశాలల విద్యార్థులకు నిర్వాహకులు అభినందనలు తెలియజేశారు. ఈ పోటీలు విద్యార్థుల్లో



భారతదేశ చరిత్ర, సంస్కృతి, సంప్రదాయాలు, జాతీయ సమైక్యత మరియు దేశభక్తి భావాలను పెంపొందించేందుకు ఎంతగానో దోహదపడతాయని నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మణికొండ జిజియాబాయి శాఖ అధ్యక్షులు పెంటా రెడ్డి, జనరల్ సెక్రటరీ మల్లేష్, వైస్ ప్రెసిడెంట్ జగన్నాథ్, ఫైనాన్స్ సెక్రటరీ శ్రీనివాస్, ఆర్గనైజింగ్ సెక్రటరీ పి.బి. సతీష్, చీఫ్ ప్యాట్రన్ రాజశేఖర్, చీఫ్ అడ్వైజర్ సతీష్ కుమార్, అడ్వైజర్ అండె లక్ష్మణ్ రావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ ప్రభుజి, రామచంద్ర, వెంకటేశ్వర్లు, బుచ్చయ్య, రామానుజం తదితరులు పాల్గొన్నారు. విద్యార్థుల్లో జాతీయ భావాలు, విజ్ఞానం, సంస్కృతి పట్ల అవగాహన పెంపొందించే ఇలాంటి కార్యక్రమాలను భవిష్యత్తులో కూడా మరింత విస్తృతంగా నిర్వహిస్తామని భారత్ వికాస్ పరిషత్ మణికొండ జిజియాబాయి శాఖ నిర్వాహకులు తెలిపారు.

12 మంది ఆటగాళ్లు ఔట్.. రూ.41.65 కోట్లతో వేలానికి కోల్‌కతా..!



మూడు సార్లు ఐపీఎల్ టైటిల్ సాధించిన కోల్‌కతా నైట్‌రైడర్స్.. 2027 సీజన్ కోసం జట్టులో భారీ మార్పులు చేసింది. శ్రీలంక పేసర్ మతీష పతిరణను రూ.18 కోట్లకు, బంగ్లాదేశ్ బౌలర్ ముస్తాఫిజుర్ రెహమాన్‌ను రూ.9.20 కోట్లకు గతంలో తీసుకున్న కేకేఆర్.. ఇప్పుడు ఇద్దరినీ విడుదల చేసింది. ఈ ఇద్దరి విడుదలతోనే రూ.27.20 కోట్ల మొత్తం పర్స్‌లో అందుబాటులోకి రానుంది. న్యూజిలాండ్ ఆల్‌రౌండర్ రచిన్ రవీంద్రకు కూడా జట్టు వీడ్కోలు పలికింది. 2026 సీజన్‌లో అతడికి ఒక్క మ్యాచ్‌లోనూ ఆడే అవకాశం రాలేదు .వీరితో పాటు అజింక్య రహానే, ఆకాష్ దీప్, నవదీప్ సైనీ, రాహుల్ త్రిపాఠి, ఉమ్రాన్ మాలిక్ తదితరులను కూడా విడుదల చేసింది.

కామెరాన్ గ్రీన్‌కు మరో అవకాశం..

ఆస్ట్రేలియా ఆల్‌రౌండర్ కామెరాన్ గ్రీన్‌ను మాత్రం కేకేఆర్ కొనసాగించింది. గత వేలంలో అతడి కోసం ఏకంగా రూ.25.20 కోట్లు ఖర్చు చేసింది. ఆస్ట్రేలియా అంతర్జాతీయ షెడ్యూల్ బిజీగా ఉండటంతో అతడి అందుబాటుపై సందేహాలు ఉన్నప్పటికీ ఫ్రాంచైజీ ఈ నిర్ణయం తీసుకుంది.కేకేఆర్ హెడ్ కోచ్ అభిషేక్ నాయర్ మాట్లాడుతూ.. రిటెన్షన్ సమయంలో భవిష్యత్తును దృష్టిలో ఉంచుకోవడం సహజమే అయినా, రాబోయే సీజన్‌లో జట్టు ఫలితాలను ప్రభావితం చేయగల ఆటగాళ్లకే ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చామని వివరించారు.

భారత ఆటగాళ్లపై ప్రత్యేక దృష్టి..క్రికెట్ స్ట్రాటజీ హెడ్ ర్యాన్ టెన్ డోషేట్ కూడా భారత ఆటగాళ్లను కొనసాగించడంపై మాట్లాడారు. రింకూ సింగ్, వరుణ్ చక్రవర్తి, హర్షిత్ రాణా, రమణ్‌దీప్ సింగ్ వంటి అనుభవం ఉన్న ఆటగాళ్లతో పాటు గత సీజన్‌లో రాణించిన కార్తీక్ త్యాగి, సౌరభ్ దూబేలను కూడా జట్టులో ఉంచినట్లు తెలిపారుఅనుభవం ఉన్న ఆటగాళ్లు, భవిష్యత్తులో మంచి ప్రదర్శన చేసే సామర్థ్యం ఉన్న యువ ఆటగాళ్ల కలయికతో జట్టును సిద్ధం చేస్తున్నట్లు పేర్కొన్నారు.

ఏడాదికి 4 సార్లు ఉచితంగా సిబిల్ స్కోర్ రిపోర్ట్ డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.. చాలా సింపుల్..



మీకు బ్యాంక్ నుంచి రుణాలు రావాలన్నా, క్రెడిట్ కార్డులు తీసుకోవాలన్నా సిబిల్ స్కోర్ అనేది తప్పనిసరి. సిబిల్ స్కోర్ మెరుగ్గా లేకపోతే ఏ బ్యాంక్ రుణం లేదా క్రెడిట్ కార్డులు జారీ చేయవు. దీంతో మీరు భవిష్యత్తులో రుణాలు పొందాలని భావిస్తున్నా.. క్రెడిట్ కార్డు కోసం అప్లై చేసుకుంటున్నా క్రెడిట్ రిపోర్ట్ తప్పనిసరిగా చెక్ చేసుకోవాలి. కేవలం ఇదే కాదు మీ పేరుపై జరిగే ఆర్థిక మోసాలకు చెక్ పెట్టాలన్నా తప్పనిసరిగా తనిఖీ చేసుకోవాలి. మీకు తెలియకుండా మీ పేరుపై తీసుకునే మోసపూరిత రుణాలు బయటపడతాయి. మీ పాన్ కార్డు ద్వారా ఎవరైనా లోన్ తీసుకున్నా ఇది చూసుకోవడం వల్ల మీకు తెలిసిపోతుంది. దీంతో మీరు వెంటనే స్పందించడం వల్ల మోసాల నుంచి బయటపడతారు.నాలుగుసార్లు ఫ్రీమీరు క్రెడిట్ రిపోర్ట్ చెక్ చేసుకోవడానికి ఒక్క రూపాయి కూడా ఖర్చు పెట్టాల్సిన అవసరం లేదు. ఏడాదికి నాలుగుసార్లు ఉచితంగా డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. మీరు ఏజెంట్ లేదా థర్డ్ పార్టీని ఆశ్రయించాల్సిన అవసరం లేదు. ఆన్లైన్ ద్వారా చూసుకోవచ్చు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (=దీ×) రూల్స్ ప్రకారం.. దేశంలోని అన్ని క్రెడిట్ బ్యూరోలు ప్రతి ఏడాదికి ఒకసారి ఉచితంగా క్రెడిట్ రిపోర్ట్‌ను చూసుకునే అవకాశం కల్పిస్తున్నాయి. భారతదేశంలో మొత్తం నాలుగు క్రెడిట్ బ్యూరోలు రిపోర్ట్ అందిస్తున్నాయి. ట్రాన్స్‌యూనియన్ సిబిల్, ఎక్స్‌పీరియన్, ఈక్విఫాక్స్, సిఆర్ఐఎఫ్ హై మార్క్ రిపోర్ట్ సేవలను అందిస్తున్నాయి. మీరు ఒక్కో సంస్థను నుంచి ఒకసారి రిపోర్ట్ డౌన్ లోడ్ చేసుకోవచ్చు. దీని వల్ల నాలుగు సార్లు ఫ్రీగా క్రెడిట్ స్కోర్ తనిఖీ చేసుకోవచ్చు.ఆన్‌లైన్‌లో ఉచిత క్రెడిట్ రిపోర్ట్ ఎలా డౌన్‌లోడ్ చేసుకోవాలి..?

-- సిబిల్ అధికారిక వెబ్‌సైట్‌ను సందర్శించండి

-- మీ మొబైల్ నెంబర్‌తో లాగిన్ అవ్వండి. ఇప్పటివరకు అకౌంట్ లేకపోతే ముందుగా ఖాతా సృష్టించుకోండి

-మీ ఇమెయిల్, మొబైల్ నంబర్, ఇతర అవసరమైన సమాచారాన్ని అందించండి

-మీ మొబైల్‌కు వచ్చిన ఓ్కాని నమోదు చేయండి

-అక్కడ మీ క్రెడిట్ రిపోర్ట్ చూడటంతోట పాటు డౌన్ లోడ్ కూడా చేసుకోవచ్చు

-ఎక్స్పీరియన్, ఈక్విఫాక్స్, జ=×ఖీ హై మార్క్ లాంటి వెబ్ సైట్ల నుంచి కూడా ఇదే తరహాలో చూసుకోవచ్చు

హార్షల్ ఇన్.. షారుఖ్ ఔట్.. గుజరాత్ టైటాన్స్ రిటెన్షన్ పూర్తి జాబితా ఇదే..!

ఓటమి నుంచి పాఠాలు నేర్చుకున్న జట్టే చరిత్ర సృష్టిస్తుంది. గుజరాత్ టైటాన్స్ సరిగ్గా అదే చేసింది. నవంబర్ 17, రిటెన్షన్ గడువు ముగిసిన రోజున +ు యాజమాన్యం ఎలాంటి భావోద్వేగాలకు తావు ఇవ్వలేదు. కేవలం లెక్కలు, ఫామ్, భవిష్యత్ అవసరాలు మాత్రమే పరిగణనలోకి తీసుకుంది. 2026 సీజన్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు చేతిలో ఫైనల్ ఓటమి ఇంకా అభిమానుల గుండెల్లో మంటగానే ఉంది. 732 పరుగులతో కెప్టెన్ శుభ్‌మన్ గిల్, 722 పరుగులతో సాయి సుదర్శన్ ఆ సీజన్‌ను ఏకచ్ఛత్రాధిపత్యంతో ఏలారు. జోస్ బట్లర్ దూకుడు, రషీద్ ఖాన్ మాయాజాలం, మహ్మద్ సిరాజ్, ప్రసిద్ధ్ కృష్ణ, కగిసో రబాడా పేస్ త్రయం.. ఇలా విజేత జట్టుకు కావాల్సిన అన్ని అస్త్రాలు ఉన్నా, కీలక సమయంలో ఫినిషింగ్ లోపించింది. అందుకే ఈసారి +ు కత్తిని ఫినిషర్లపైనే ఝుళిపించింది.

షారుఖ్ ఖాన్‌కు షాక్ -- ఎందుకీ నిర్ణయం?

జట్టు నుంచి రిలీజ్ అయిన జాబితాలో అతిపెద్ద పేరు షారుఖ్ ఖాన్. గత ఏడాది రూ.4 కోట్ల భారీ ధరతో జట్టులోకి వచ్చిన ఈ తమిళనాడు పవర్-హిట్టర్, 2026 సీజన్ మొత్తంలో కేవలం 43 పరుగులకే పరిమితమయ్యాడు. ఫినిషర్‌గా కోట్ల రూపాయలు తీసుకుని, జట్టును గెలిపించలేకపోతే ఏ ఫ్రాంచైజీ ఉంచుకుంటుంది? క్రికెట్‌లో సెంటిమెంట్‌కు చోటు లేదని +ు మరోసారి నిరూపించింది. అతడితో పాటు ఒక్క మ్యాచ్ కూడా ఆడని అనుభవజ్ఞుడు ఇషాంత్ శర్మ (రూ.75 లక్షలు), పృథ్వీరాజ్ యర్రాలను రిలీజ్ చేసింది.ఐదుగురి రిలీజ్ ద్వారా దాదాపు రూ.6.55 కోట్లు ఆదా చేసిన +ు, ఇప్పుడు మొత్తం రూ.8.75 కోట్ల ఎడిసెంబర్ 16న గోవాలో జరగనున్న మినీ వేలానికి వెళ్తోంది.

కోర్ టీమ్‌కు ఢోకా లేదు -- 22 మంది సేఫ్..!

రిలీజ్‌లో కఠినంగా వ్యవహరించిన +ు, రిటెన్షన్‌లో మాత్రం నమ్మకాన్ని నిలబెట్టుకుంది. మొత్తం 22 మందిని అట్టిపెట్టుకుంది. ఇది సాధారణ నిర్ణయం కాదు. రన్నరప్ జట్టును చెదరగొట్టకుండా, అవసరమైన చోట మాత్రమే సర్జరీ చేయడం అనుభవజ్ఞుల లక్షణం.కెప్టెన్ గిల్, సాయి సుదర్శన్, బట్లర్ టాప్ ఆర్డర్‌కు తిరుగులేదు. మిడిల్ ఆర్డర్‌లో గుజరాత్ గుండె చప్పుడు అయిన రాహుల్ తెవాటియాను ఉంచుకోవడం అభిమానులకు ఊరట. గతంలో ఎన్నో మ్యాచ్‌లను ఒంటి చేత్తో



గెలిపించిన తెవాటియాపై మేనేజ్‌మెంట్‌కు ఇంకా నమ్మకం పోలేదని అర్థమవుతోంది. అలాగే స్పిన్ ఆల్‌రౌండర్ ఆర్. సాయి కిషోర్, పేస్ సంచలనం అశోక్ శర్మను కొనసాగించడం +ు భవిష్యత్తుకు భరోసా. వాషింగ్టన్ సుందర్, గ్లెన్ ఫిలిప్స్, జేసన్ హోల్డర్ వంటి ఆల్‌రౌండర్ల బలగం, రషీద్, రబాడా, సిరాజ్ బౌలింగ్ దళం చెక్కుచెదరలేదు.

అసలు మాస్టర్ స్ట్రోక్: హర్షల్ పటేల్ ట్రేడ్..!

రిటెన్షన్ డెడ్‌లైన్‌కు కొన్ని గంటల ముందు +ు వేసిన ఎత్తుగడ అందరినీ ఆశ్చర్యపరిచింది. సన్‌రైజర్స్ హైదరాబాద్ నుంచి రెండుసార్లు పర్పుల్ క్యాప్ విజేత హర్షల్ పటేల్‌ను ఆల్-క్యాష్ డీల్‌లో జట్టులోకి తెచ్చుకుంది. విశేషం ఏంటంటే, గత ఏడాది ా=ా రూ.8 కోట్లకు కొన్న హర్షల్, +ుకి మాత్రం రూ.4 కోట్లకే దక్కాడు. 50% తక్కువ ధరకు డెత్ ఓవర్ల స్పెషలిస్టును దక్కించుకోవడం నిజంగా చాణక్యమే. సిరాజ్-రబాడా-ప్రసిద్ధ్ పేస్ దళంలోకి హర్షల్ రాకతో +ు డెత్ బౌలింగ్ మరింత పదును తేలనుంది.రిటైన్ చేసిన 22 మంది: శుభ్‌మన్ గిల్ (కెప్టెన్), సాయి సుదర్శన్, జోస్ బట్లర్, టామ్ బాంటన్, అనుజ్ రావత్, కుమార్ కుషాగ్ర, గ్లెన్ ఫిలిప్స్, జేసన్ హోల్డర్, నిషాంత్ సింధు, రాహుల్ తెవాటియా, ఆర్. సాయి కిషోర్, వాషింగ్టన్ సుందర్, కగిసో రబాడా, మహ్మద్ సిరాజ్, ప్రసిద్ధ్ కృష్ణ, రషీద్ ఖాన్, హర్షల్ పటేల్ (ట్రేడ్), అర్షద్ ఖాన్, అశోక్ శర్మ, గుర్నూర్ బ్రార్, మానవ్ సుతార్, జయంత్ యాదవ్

ధంతేరస్ రోజున బంగారం, వెండి కొంటున్నారా.. ఈ టైమ్ మిస్ కావొద్దు.

ప్రతి సంవత్సరం దీపావళికి ముందు వచ్చే ధంతేరస్ రోజున బంగారం కొంటే మంచిదని చాలామంది నమ్ముతారు. ఈ ఏడాది నవంబర్ 8వ తేదీన దీపావళి వస్తుండగా.. నవంబర్ 6న శుక్రవారం ధంతేరస్ వస్తుంది. లక్ష్మీదేవి, కుబేరుడికి ఈ పండుగను అంకితం చేశారు. దీంతో నవంబర్ 6న బంగారం కొంటే శుభం జరుగుతుందని, సంపద, ఆరోగ్యం, శ్రేయస్సు కలుగుతుందని బాగా నమ్ముతారు. ముఖ్యంగా స్త్రీలు ఈ రోజున బంగారం కొనుగోలు చేయడానికి ఎంతో ఉత్సాహంగా ఎదురుచూస్తుంటారు. ధంతేరస్ రోజున బంగారం కొనుగోలు చేయడానికి మంచి ముహూర్తం ఏంటనేది ముందే తెలుసుకుంటారు. ఆ సమయానికి వెళ్లి బంగారం, సిల్వర్ లాంటివి కొనుగోలు చేసే సాంప్రదాయం దేశంలో కొనసాగుతోంది. ఈ క్రమంలో ధంతేరస్ రోజున బంగారం కొనుగోలు చేయడానికి మంచి సమయం ఏంటనేది తెలుసుకుందాం.హైదరాబాద్‌లో మంచి సమయం ఇదే..ధంతేరస్ రోజున బంగారం, వెండి కొంటే శ్రేయస్సు, సమృద్ధి, అదృష్టం కలుగుతుందనే నమ్మకం చాలామందిలో ఉంటుంది. ఈ రోజున బంగారు ఆభరణాలు, నాణెలు లేదా వెండి పాత్రలు, ఇతర విలువైన లోహాలను కొనుగోలు చేసే సాంప్రదాయం ఇప్పటికీ ఉంది. కొనుగోలు చేసిన వస్తువులను పూజ గదిలో పెట్టి పూజలు నిర్వహిస్తారు. ఈ రోజున బంగారం, వెండి కొనుగోలు చేసేందుకు మంచి సమయం, ముహూర్తం ఏంటనేది ముందే పండితుల ద్వారా తెలుసుకుని తమ కొనుగోళ్లను ప్లాన్ చేసుకుంటారు. అయితే మంచి సమయాలు అనేవి ప్రాంతాన్ని బట్టి మారుతుంటాయి. హైదరాబాద్ విషయానికొస్తే.. నవంబర్ 6న ఉదయం 10.30 గంటల



తర్వాత ఎప్పుడైనా బంగారం కొనుగోలు చేసేందుకు మంచి సమయమని పండితులు చెబుతున్నాయి. అయితే సాయంత్రం 6.15 గంటల నుంచి 8.13 గంటల వరకు మధ్య కొనుగోలు చేస్తే మరింత మంచిదని అంటున్నారు. సాయంత్రం షాపుల్లో ఎక్కువ జనం రద్దీ ఉంటుంది గనుక ఉదయం 10.30 గంటల తర్వాత ఎప్పుడైనా కొనుగోలు చేయవచ్చని సూచిస్తున్నారు.ఈ వస్తువులను కూడా కొనుగోలు చేసే సాంప్రదాయం ఇక ధంతేరస్ రోజున బంగారం, వెండితో పాటు ఇత్తడి, రాగి, స్టెయిన్‌లెస్ స్టీల్ పాత్రలను ఎక్కువగా కొనుగోలు చేస్తారు. కొత్తగా కొన్న

ఎప్పటికీ మా తలా నువ్వే".. ధోనీకి సహచరుల భావోద్వేగ వీడ్కోలు..!

భారత క్రికెట్‌లో తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న మహేంద్ర సింగ్ ధోనీ ఐపీఎల్‌లో ఆటగాడిగా తన ప్రయాణానికి ముగింపు పలికాడు. చెన్నై సూపర్ కింగ్స్ మంగళవారం ధోనీని ఐపీఎల్ 2027 నుంచి టీమ్ మెంటార్‌గా నియమిస్తున్నట్లు ప్రకటించింది. దీంతో 2008లో ప్రారంభమైన అతడి ఐపీఎల్ ఆటగాడి ప్రయాణం ముగిసినట్లయింది.ఈ ప్రకటన వెలువడిన వెంటనే పలువురు క్రికెటర్లు, మాజీ సహచరులు ధోనీతో తమ అనుబంధాన్ని గుర్తుచేసుకుంటూ సోషల్ మీడియాలో పోస్టులు పెట్టారు. సీఎస్‌కే తరఫున ధోనీతో 12 సీజన్లు ఆడిన రవీంద్ర జడేజా "8 /7 ఎ అంటూ తన అభిమానాన్ని వ్యక్తం చేశాడు.

బ్రావో, దూబే భావోద్వేగ సందేశాలు..

మాజీ వెస్టిండీస్ ఆల్‌రౌండర్ డ్వేన్ బ్రావో తన మాజీ కెప్టెన్‌కు కృతజ్ఞతలు తెలిపాడు. "థ్యాంక్యూ స్కిప్పర్.. నీ వారసత్వం ఎప్పటికీ నిలిచిపోతుంది" అంటూ ధోనీని ఉద్దేశించి సందేశం ఇచ్చాడు.సీఎస్‌కే ఆల్‌రౌండర్ శివమ్ దూబే కూడా తన కెరీర్‌లో ధోనీ పాత్రను గుర్తుచేసుకున్నాడు. ధోనీ కెప్టెన్సీలో ఆడటం తన కల అని, సీఎస్‌కేలో ఎంపికైన తర్వాత డ్రెస్సింగ్ రూమ్‌లో తొలిసారి ధోనీని కలిసిన సందర్భం ఇప్పటికీ గుర్తుందని తెలిపాడు.



మ్యాచ్‌ల సమయంలో ధోనీ ఇచ్చిన సూచనలు తన కెరీర్‌ను మార్చాయని పేర్కొన్నాడు. ఇక మైదానంలో ధోనీతో కలిసి ఆడే అవకాశం లేకపోవడం బాధగా ఉందని చెప్పాడు.

చిన్ననాటి అభిమానుల నుంచి సహచరులుగా.

సాయి సుదర్శన్ తన చిన్ననాటి జ్ఞాపకాలను పంచుకున్నాడు. చెన్నైలో చిన్న పిల్లాడిగా స్టాండ్స్‌లో కూర్చొని ధోనీని చూసిన తాను, ఆ తర్వాత అతడితో కలిసి మైదానంలో ఆడే అవకాశం పొందడం ఎంతో ప్రత్యేకమని చెప్పాడు. ఒక తరం క్రికెటర్లకు ధోనీ స్ఫూర్తిగా నిలిచాడని, ఇకపై యువ ఆటగాళ్లకు అతడి మార్గదర్శకత్వం ఉపయోగపడుతుందని అభిప్రాయపడ్డాడు.

దీపక్ చాహర్ కూడా తన కెరీర్‌లో ధోనీ అందించిన ప్రోత్సాహం, మద్దతును గుర్తుచే సుకున్నాడు. తనపై నమ్మకం ఉంచి అవకా శాలు ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలిపాడు. ధోనీ ఆటను ప్రత్యక్షంగా చూసే అవకాశం దక్కడం ంగా భావిస్తున్నట్లు పేర్కొన్నాడు. తుషార్ దేశ్‌పాండే తన అనుభవాన్ని ప్రత్యేకంగా పంచుకున్నాడు. ఒకప్పుడు బాల్ బాయ్‌గా ధోనీని చూసిన తాను, ఆ తర్వాత అతడితో కలిసి డ్రెస్సింగ్ రూమ్ పంచుకోవడం, ఐపీఎల్ టైటిల్ వేడుకల్లో భాగం కావడం జీవితాంతం గుర్తుండిపోయే అనుభవమని చెప్పాడు.

ఆపిల్ నుంచి అమెరికా భద్రతా సంస్థ వరకు.. ప్రపంచవ్యాప్తంగా డిజిటల్ సేవలకు అంతరాయం!



ప్రపంచవ్యాప్తంగా పలు కీలక డిజిటల్ సేవలు సాంకేతిక అంతరాయాలను ఎదుర్కొన్నాయి. ఆపిల్‌కు చెందిన ఐక్లౌడ్, యాప్ స్టోర్, ఆపిల్ పే, ఆపిల్ మ్యూజిక్, ఆపిల్ సపోర్ట్ వంటి సేవలు నిలిచిపోవడంతో వేలాది మంది వినియోగదారులు ఇబ్బందులు పడ్డారు. మరోవైపు అమెరికా జాతీయ భద్రతా సంస్థ (మీూా) అత్యంత రహస్య కమ్యూనికేషన్ల నెట్‌వర్క్‌లోనూ తాత్కాలిక అంతరాయం ఏర్పడింది. ఇదే సమయంలో 178 సంస్థల వెబ్‌సైట్లలో హానికరమైన జావాస్క్రిప్ట్ కోడ్ గుర్తించడం ప్రపంచవ్యాప్తంగా సైబర్ భద్రతపై ఆందోళనలు పెంచింది.

ఆపిల్ సేవల్లో భారీ అంతరాయం

ఆపిల్ అంతర్గత సాఫ్ట్‌వేర్ అప్‌డేట్ కారణంగా తన పలు సేవల్లో అంతరాయాలు ఏర్పడినట్లు సంస్థ ధృవీకరించింది. ఈ ఘటన సైబర్‌దాడి వల్ల జరగలేదని స్పష్టం చేసింది. అంతర్గత అప్‌డేట్ అనంతరం చాలా వ్యవస్థలు తిరిగి పనిచేయడం ప్రారంభించాయని, మిగిలిన సేవలను కూడా పునరుద్ధరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని ఆపిల్ ప్రతినిధి తెలిపారు.

డౌన్‌డిటెక్టర్‌లో మంగళవారం (సవంబర్ 17) మధ్యాహ్నం తర్వాత ఫిర్యాదులు భారీగా పెరిగాయి. వినియోగదారులు ఖాతాల్లోకి లాగిన్ కావడం, ఐక్లౌడ్ సేవలను ఉపయోగించడం, కొత్త పరికరాలను యాక్టివేట్ చేయడంలో సమస్యలు ఎదుర్కొన్నారు. ఆపిల్ వాలెట్, ఆపిల్ మ్యూజిక్ సేవల్లోనూ కనెక్షన్ సమస్యలు నమోదయ్యాయి. అమెరికాతో పాటు బ్రెజిల్, గ్రీస్, లాట్వియా వంటి దేశాల్లోనూ వినియోగదారులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఆ తర్వాత ఆపిల్ మ్యూజిక్, యాప్ స్టోర్, ఆపిల్‌కేర్ సేవల్లో పూర్తి అంతరాయాలు ఉన్నట్లు సంస్థ అంగీకరించింది.

చీూా రహస్య నెట్‌వర్క్‌లోనూ అంతరాయం

అమెరికా జాతీయ భద్రతా సంస్థకు చెందిన చీూా నెట్‌లో మంగళవారం సాధారణ నిర్వహణ పనుల సందర్భంగా సాంకేతిక సమస్య తలెత్తింది. వర్గీకృత సమాచారాన్ని సురక్షితంగా మార్పిడి చేసుకునేందుకు ఉద్యోగులు ఉపయోగించే అంతర్గత కమ్యూనికేషన్ వ్యవస్థ తాత్కాలికంగా దెబ్బతిన్నట్లు ఓ అమెరికా అధికారి వెల్లడించారు. అయితే కీలక సామర్థ్యాలు పనిచేస్తున్నాయని, జాతీయ భద్రతకు ఎలాంటి ముప్పు లేదని అధికారులు తెలిపారు. అత్యవసరం కాని సిబ్బంది కార్యాలయానికి వచ్చే సమయాలను విడతలవారీగా కేటాయించారు.

యంగ్ టాలెంట్‌తోనే ఇండస్ట్రీ కళకళలాడుతోంది.. మెగాస్టార్ చిరంజీవి..



టాలీవుడ్ చలనచిత్ర పరిశ్రమలో కొత్త దర్శకులు, యువ నటీనటులు తీసుకొస్తున్న విప్లవాత్మక మార్పుల వల్లనే సినిమాలకు పూర్వవైభవం వస్తోందని మెగాస్టార్ చిరంజీవి అభిప్రాయపడ్డారు. తాజాగా విడుదలైన 'ఇట్లు అర్జున' సినిమా సక్సెస్ మీట్ వేడుకలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన, చిత్ర యూనిట్‌ను అభినందించడంతో పాటు నేటి ట్రెండ్, యువత ప్రతిభపై కీలక వ్యాఖ్యలు చేశారు. కింగ్ నాగార్జున సమక్షంలో జరిగిన ఈ కార్యక్రమంలో మెగాస్టార్ చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం సినీ వర్గాల్లో వైరలవుతున్నాయి. ఈ సందర్భంగా హీరో అనీష్ డెబ్యూకు లభించిన అపూర్వ మద్దతును ప్రత్యేకంగా ప్రస్తావించారు. "హీరో అనీష్... చాలా అదృష్టవంతుడివయ్యా నువ్వు. ఏ హీరోకి డెబ్యూటెంట్ ఫిలిం, ఒక కొత్త హీరోగా ఇంత మంది, ఇండస్ట్రీలో దాదాపుగా ఉన్నటువంటి హీరోస్ అందరూ ఏదో ఒక విధంగా సపోర్ట్ చేయటం అన్నది ఎవ్వరికీ దక్కలేదు. అది ఒక... అనీష్‌కే దక్కింది," అని చిరంజీవి వ్యాఖ్యానించారు. మాకెవ్వరికీ కూడా ఇలాంటి మద్దతు దక్కలేదని, నాగార్జున గారికి కూడా ఇంతటి మద్దతు దక్కుంటుందని తాను అనుకోవడం లేదని చిరంజీవి అన్నారు.అనీష్ చిన్నతనం నుంచే సినిమా షూటింగ్‌లు చూస్తూ సినిమా పట్ల మక్కువ పెంచుకున్నాడని, తాను కూడా నటుడు కావాలని సంకల్పించుకున్నాడని చిరంజీవి తెలిపారు. ఈ విషయాన్ని తల్లిదండ్రులకు చెప్పగా, వారు ప్రోత్సహించారని పేర్కొన్నారు. "మా మహేష్ రెడ్డి అబ్బాయి అనేసరికి మాకు కూడా, యస్, ఇలాంటోడు రావాలి, ఇంత టాలెంట్ ఉండి, ఇంత ఇంట్రెస్ట్ ఉన్నందుకు మనం కూడా ఎంకరేజ్ చేయాలి అంటూ ప్రతి ఒక్కళ్ళు ఈ రోజున అతని వెనకాల నిలబడ్డారు," అని చిరంజీవి అన్నారు.ఈ చిత్రంలో హీరోయిన్‌గా నటించిన అనస్వర రాజన్ తన అభినయంతో, క్యూట్ ఎక్స్‌ప్రెషన్స్‌తో సినిమాకే హైలైట్‌గా నిలిచారని చిరంజీవి పేర్కొన్నారు. సినిమాలో ఆమె వేరియేషన్స్ , డ్యాన్స్ అద్భుతంగా ఉన్నాయని, తెలుగు చిత్ర పరిశ్రమలో ఆమెకు మంచి భవిష్యత్తు ఉంటుందని ఆశీర్వదించారు. అలాగే ఈ సినిమాకు ప్రాణం పోసిన మ్యూజిక్ డైరెక్టర్ ఎస్.ఎస్. తమన్ అందించిన పాటలు, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ సినిమా విజయానికి ప్రధాన కారణమని కొనియాడారు. నిర్మాత వెంకీ కుడుముల ఈ సినిమా ద్వారా కొత్త టాలెంట్‌ను ప్రోత్సహించడం అభినందనీయమని చెప్పారు.

ఆ హీరో నా బెస్ట్ ఫ్రెండ్..



హీరో తరుణ్ సినీ కెరీర్ ఒక ఆసక్తికరమైన అధ్యాయం. బాలనటుడిగా, ఆ తర్వాత లవర్ బాయ్‌గా అద్భుతమైన విజయాలు సాధించి, ఒక దశలో స్టార్‌డమ్ అనుభవించిన తరుణ్, అకస్మాత్తుగా తెరమరుగవడం అనేక మందిని ఆశ్చర్యపరిచింది. ఈ అంశంపై నటుడు రాజీవ్ కనకాల ఇటీవల తన అభిప్రాయాలను వెల్లడించారు. రాజీవ్ కనకాల మాట్లాడుతూ తరుణ్ అద్భుతమైన నటుడని.. మంచి డాన్సర్, ఫైట్స్ కూడా బాగా చేయగల సమర్థుడు అని స్పష్టం చేశారు. రాజీవ్ తండ్రి దేవదాస్ కనకాల, తరుణ్ తండ్రి చక్రపాణి మంచి మిత్రులు కావడంతో, తరుణ్‌ను చిన్నతనం నుంచే చూశానని రాజీవ్ పేర్కొన్నారు. బాలనటుడిగా తరుణ్ ఎన్నో విజయవంతమైన చిత్రాల్లో నటించారని, ఆ తర్వాత ప్రియమైన నీకు, నువ్వే నువ్వే, నువ్వు లేక నేను లేను వంటి ప్రేమ కథా చిత్రాలతో హీరోగా ఎదిగి, లవర్ బాయ్ ఇమేజ్‌ను సొంతం చేసుకున్నారని గుర్తు చేశారు. ఒక దశలో తరుణ్ డేట్స్ దొరకడం కష్టంగా ఉండేదని, 20-30 హిట్‌లను తన ఖాతాలో వేసుకున్నారని రాజీవ్ వివరించారు.అన్ని అర్హతలు ఉన్నప్పటికీ, తరుణ్ కెరీర్ ఎందుకు మసకబారిందనే ప్రశ్నకు రాజీవ్ కనకాల కొన్ని కారణాలను ఊహించారు. బహుశా, కథల ఎంపికలో కొన్ని తప్పుడు నిర్ణయాలు తీసుకొని ఉండవచ్చని ఆయన అభిప్రాయపడ్డారు. అలాగే, వ్యక్తిగత నిర్ణయాలు కూడా దీనికి దోహదపడి ఉండవచ్చని సూచించారు. పరిశ్రమలో "టైం" అనేది చాలా ముఖ్యమని, వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని రాజీవ్ అన్నారు. కొన్నిసార్లు నెమ్మదిగా మంచి ప్రాజెక్ట్ కోసం ఎదురు చూసే క్రమంలో, వేరొకరు ఆ స్థానాన్ని భర్తీ చేసే అవకాశం ఉందని ఆయన అన్నారు."అగ్రెసివ్‌గా వెళ్ళాలి" అనే సూత్రాన్ని తరుణ్ పాటించలేదేమో అని రాజీవ్ కనకాల అభిప్రాయపడ్డారు. తరుణ్ చాలా మంచివాడు, నెమ్మదస్తుడు కావడంతో, ప్రస్తుత సినిమా పరిశ్రమ వేగానికి అతను సరిపోలేదేమో అని ఆయన అన్నారు. ఒక వయసు వచ్చిన తర్వాత సరైన మార్గదర్శకులు ఉండటం కూడా ముఖ్యమని, తరుణ్ తండ్రయన జడ్జిమెంట్ తప్పు అయ్యుండొచ్చని రాజీవ్ కనకాల పేర్కొన్నారు. తరుణ్ ఇప్పటికీ గొప్ప నటుడని, మంచి కంబ్యాక్ సినిమా పడితే, అతను ఖచ్చితంగా తిరిగి వస్తాడని రాజీవ్ కనకాల విశ్వాసం వ్యక్తం చేశారు. ఒకప్పుడు యూత్, కుటుంబాలు, ముఖ్యంగా అమ్మాయిలలో తరుణ్‌కు ఉన్న క్రేజ్ అపారమని గుర్తు చేశారు. తరుణ్ తిరిగి రావాలని తాను కోరుకుంటున్నానని, అతని ప్రతిభకు తగ్గ గుర్తింపు మళ్లీ లభించాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

నా భార్య ఎప్పుడూ నా పక్కన నడవదు..



టాలీవుడ్ చలనచిత్ర పరిశ్రమలో ఒకప్పుడు లవర్ బాయ్‌గా, ఆ తర్వాత స్టార్ హీరోగా వెలుగొందిన జగపతి బాబు ప్రస్తుతం వైవిధ్యమైన పాత్రలతో విలన్‌గా, క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా సెకండ్ ఇన్నింగ్స్‌లోనూ అద్భుతమైన విజయాలను అందుకుంటున్నారు. అయితే ఆయన వృత్తిపరంగా ఎంతటి ఉన్నత స్థితిని చూశారో, వ్యక్తిగత జీవితంలోనూ అన్నింటికంటే కఠినమైన ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొన్నారు.తాజాగా ఒక ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆయన తన జీవితంలోని క్లిష్ట పరిస్థితులు, ఎదురైన ఇబ్బందులు, తన కుటుంబం ముఖ్యంగా తన భార్య తన జీవితంలో పోషించిన కీలక పాత్ర గురించి తొలిసారిగా చాలా విషయాలను పంచుకున్నారు. తన కెరీర్‌లో ఊహించని విధంగా ఎదురుదెబ్బలు తగిలినప్పుడు ఆర్థికంగా ఎంతో ఇబ్బంది పడ్డానని జగపతిబాబు గుర్తుచేసుకున్నారు. ఆ సమయంలో పరిస్థితులు ఎంత తీవ్రంగా మారాయంటే ఏకంగా తమ ఇంటిని సైతం విక్రయించాల్సి వచ్చిందని తెలిపారు. తాజాగా ఒక ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆయన తన జీవితంలోని క్లిష్ట పరిస్థితులు, ఎదురైన ఇబ్బందులు, తన కుటుంబం ముఖ్యంగా తన భార్య తన జీవితంలో పోషించిన కీలక పాత్ర గురించి తొలిసారిగా చాలా విషయాలను పంచుకున్నారు. తన కెరీర్‌లో ఊహించని విధంగా ఎదురుదెబ్బలు తగిలినప్పుడు ఆర్థికంగా ఎంతో ఇబ్బంది పడ్డానని జగపతిబాబు గుర్తుచేసుకున్నారు. ఆ సమయంలో పరిస్థితులు ఎంత తీవ్రంగా మారాయంటే ఏకంగా తమ ఇంటిని సైతం విక్రయించాల్సి వచ్చిందని తెలిపారు.ఇల్లు అమ్మినప్పటికీ అప్పట్లో ఇంకా మూడు కోట్ల రూపాయల అప్పు మిగిలిపోయిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా 'లెజెండ్' సినిమా షూటింగ్ నిమిత్తం తాను వైజాగ్‌లో ఉన్న సమయంలో తన కుటుంబం ఇల్లు ఖాళీ చేసిందని, ఆ సమయంలో తాను వారి దగ్గర లేకపోవడం వల్ల తన భార్య, పిల్లలు ఎంతటి మానసిక వేదనను అనుభవించారో తలుచుకుంటే ఇప్పటికీ బాధనిపిస్తుందని ఎమోషనల్ అయ్యారు.ఇల్లు అమ్మినప్పటికీ అప్పట్లో ఇంకా మూడు కోట్ల రూపాయల అప్పు మిగిలిపోయిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా 'లెజెండ్' సినిమా షూటింగ్ నిమిత్తం తాను వైజాగ్‌లో ఉన్న సమయంలో తన కుటుంబం ఇల్లు ఖాళీ చేసిందని, ఆ సమయంలో తాను వారి దగ్గర లేకపోవడం వల్ల తన భార్య, పిల్లలు ఎంతటి మానసిక వేదనను అనుభవించారో తలుచుకుంటే ఇప్పటికీ బాధనిపిస్తుందని ఎమోషనల్ అయ్యారు.తన కష్టకాలంలో భార్య, పిల్లలు ఏనాడూ తనను నిందించలేదని, తన గైర్హాజరీ గురించి ప్రస్తావించి ఇబ్బంది పెట్టలేదని జగపతిబాబు ప్రశంసించారు. 'అంతఃపురం' సినిమా డబ్బింగ్ సమయంలో తన చిన్న కుమార్తెకు తీవ్రమైన ఆరోగ్య సమస్య వస్తే, తన భార్య ఒంటరిగా ధైర్యంగా నిలబడి ఆ పరిస్థితిని ఎదుర్కొన్న తీరు తనను ఎంతగానో కదిలించిందన్నారు. తన భార్య లేకపోతే తాను లేనని, ఆమెకు ఎప్పటికీ రుణపడి ఉంటానని జగపతి బాబువల్ల లైమ్‌లైట్‌కు, పబ్లిసిటీకి పూర్తిగా దూరంగా ఉంటారని తెలిపారు. అందుకే తాము ఎక్కడికైనా వెళ్లినప్పుడు తన పక్కన కాకుండా ముందు లేదా వెనుక నడుస్తారని, వారి వ్యక్తిగత జీవితానికి వారు ఎంతో గౌరవం ఇస్తారని ఆయన స్పష్టం చేశారు. కుటుంబం అందించిన అండదండలు, ఆత్మస్థైర్యమే తనను ఈరోజు ఈ స్థాయిలో నిలబెట్టాయని జగపతిబాబు చెప్పిన మాటలు ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతున్నాయి.తన కుటుంబ సభ్యులు సినీ నేపథ్యం ఉన్నవారు కాకపోవడం వల్ల లైమ్‌లైట్‌కు, పబ్లిసిటీకి పూర్తిగా దూరంగా ఉంటారని తెలిపారు. అందుకే తాము ఎక్కడికైనా వెళ్లినప్పుడు తన పక్కన కాకుండా ముందు లేదా వెనుక నడుస్తారని, వారి వ్యక్తిగత జీవితానికి వారు ఎంతో గౌరవం ఇస్తారని ఆయన స్పష్టం చేశారు. కుటుంబం అందించిన అండదండలు, ఆత్మస్థైర్యమే తనను ఈరోజు ఈ స్థాయిలో నిలబెట్టాయని జగపతిబాబు చెప్పిన మాటలు ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతున్నాయి.



ప్రపంచవ్యాప్తంగా సినీ ప్రేమికులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న హాలీవుడ్ చిత్రం 'అవెంజర్స్: డూమ్స్‌డే' . ఇంతకుముందెన్నడూ ఏ హాలీవుడ్ చిత్రంలోనూ కనిపించని ఎందరో ప్రముఖ నటీనటులు ఈ సినిమా కోసం ఒకచోట చేరారు. ఈ చిత్రంలో 30 మందికి పైగా తారలు నటించడం విశేషం. 'ఐరన్ మ్యాన్'గా మెరిసిన రాబర్ట్ డౌనీ జూనియర్, ఈ చిత్రంలో ప్రధాన ప్రతినాయకుడి పాత్రలో నటించారు. ఈ సినిమాపై ఇంతటి హైప్‌కు ఇది కూడా ఒక ప్రధాన కారణం. ఇప్పుడు ఈ సినిమా అడ్వాన్స్ బుకింగ్ ప్రారంభం కాగా, 'అవెంజర్స్: డూమ్స్‌డే' చిత్రం భారతదేశంలో మొదటి రోజే మంచి ఘనమైన ప్రారంభాన్ని అందుకుంది. భారతదేశంలో ఈ సినిమాకు సంబంధించిన అడ్వాన్స్ బుకింగ్‌లు మంగళవారం (నవంబర్ 17) ప్రారంభమయ్యాయి. ప్రారంభమైన కొన్ని గంటల్లోనే, బుక్‌మైషో ద్వారా 50,000కు పైగా టిక్కెట్లు అమ్ముడయ్యాయి. దేశవ్యాప్తంగా కేవలం 500 స్క్రీనింగ్‌లలోనే 'అవెంజర్స్: డూమ్స్‌డే' ఇప్పటికే 50,000కు పైగా టిక్కెట్లు అమ్ముడయ్యాయి. ఈ అమ్మకాలలో అధికభాగం పీవీఆర్, ఇనాక్స్‌లలో జరిగాయి. సింగిల్-స్క్రీన్ లేదా ప్రైవేట్‌గా నడిచే మల్టీప్లెక్స్‌లలో అడ్వాన్స్ బుకింగ్‌లు ఇంకా ప్రారంభం కాలేదు.'అవెంజర్స్: డూమ్స్‌డే ఈ సినిమాపై ఉన్న క్రేజ్ ఎంత ఎక్కువగా ఉందంటే, అడ్వాన్స్ బుకింగ్ కారణంగా మొదటి రోజు షోలన్నీ హౌస్‌ఫుల్ అయ్యే బలమైన అవకాశం ఉంది. అంతేకాకుండా, మొదటి రోజు షో టిక్కెట్లు ఈ వారంలోనే ముందుగానే బుక్ అయిపోతాయి. విశేషమేమిటంటే, ముంబై, కేరళలోని అనేక ప్రదేశాలలో 'అవెంజర్స్: డూమ్స్‌డే' సినిమా షోలు అర్ధరాత్రి ప్రారంభమవుతాయి. ఇక్కడ అర్ధరాత్రి 12 గంటలకే ఒక స్పెషల్ షోను ప్రదర్శిస్తున్నారు. ఇక ఉత్తర భారతదేశంలోని అనేక నగరాల్లో ఈ షోను ఉదయం 6 గంటలకు ప్రదర్శిస్తున్నారు. ప్రస్తుతం, ఈ సినిమాకు సంబంధించిన అడ్వాన్స్ బుకింగ్‌లు కేవలం రెగ్యులర్ మల్టీప్లెక్స్ థియేటర్లలో మాత్రమే ప్రారంభమయ్యాయి. ఐమాక్స్, 4డిఎక్స్, డాల్బీ వంటి ప్రీమియం ఫార్మాట్‌ల టిక్కెట్లు ఇంకా అమ్మకానికి రాలేదు. ముందుగా రెగ్యులర్ స్క్రీన్‌లను నింపి, ఆ తర్వాత ప్రీమియం ఫార్మాట్‌లకు బుకింగ్‌లు ప్రారంభించాలన్నది ప్రణాళిక. అయితే, ఇది అవెంజర్స్ సినిమా కాబట్టి, ఏ స్క్రీన్ తెరిచినా అది నిండిపోతుందని అంటున్నారు. 'అవెంజర్స్: డూమ్స్‌డే' సరిగ్గా నేటి నుండి ఒక నెల తర్వాత, అంటే డిసెంబర్ 17న భారతదేశంలో విడుదల కానుంది. ఇది మరుసటి రోజు, అంటే డిసెంబర్ 18న ప్రపంచవ్యాప్తంగా విడుదల అవుతుంది.

అడ్వాన్స్ బుకింగ్స్‌తోనే రచ్చ రేపుతోన్న 'అవెంజర్స్ డూమ్స్‌డే'..

అప్పుడు లావుగా ఉన్నా అన్నారు.. ఇప్పుడు చిక్కిపోయా అంటున్నారు



సినీ ఇండస్ట్రీలో హీరోయిన్లకు అందం ఎంత ముఖ్యమో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. అయితే వెండితెరపై కనిపించే నటీమణుల రూపం, శరీరాకృతిపై సోషల్ మీడియాలో తరచూ వివాదాలు ఎదురవుతుంటాయి. ముఖ్యంగా కొందరు హీరోయిన్లు కాస్త బరువు పెరిగినా, బరువు తగ్గినా నెటిజన్లు ట్రోలింగ్ చేయడం కామన్‌గా మారిపోయింది. ఇలాంటి విమర్శలను కొందరు లైట్ తీసుకుంటే.. మరికొందరు మాత్రం వాటి కారణంగా మానసికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తాజాగా ఇదే విషయంపై ఓ హీరోయిన్ చేసిన వ్యాఖ్యలు మరోసారి చర్చనీయాంశంగా మారాయి.ఆమె మరెవరో కాదు.. మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్ నటించిన 'దేవర' సినిమాతో తెలుగు ప్రేక్షకులకు దగ్గరైన మరాఠీ నటి శ్రుతి మరాఠే. ఈ సినిమాలో ఎన్టీఆర్ భార్య పాత్రలో కనిపించి తన నటనతో ఆకట్టుకుంది. అందం, అభినయంతో తెలుగు ప్రేక్షకుల్లో గుర్తింపు సంపాదించుకుంది. దేవర సినిమా విడుదలైన తర్వాత శ్రుతి మరాఠే గురించి నెటిజన్లు సోషల్ మీడియాలో తెగ వెతికారు. దీంతో ఆమెకు సంబంధించిన ఫొటోలు, వ్యక్తిగత విషయాలు కూడా నెట్టింట వైరల్ అయ్యాయి.ఆమె మరెవరో కాదు.. మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్ నటించిన 'దేవర' సినిమాతో తెలుగు ప్రేక్షకులకు దగ్గరైన మరాఠీ నటి శ్రుతి మరాఠే. ఈ సినిమాలో ఎన్టీఆర్ భార్య పాత్రలో కనిపించి తన నటనతో ఆకట్టుకుంది. అందం, అభినయంతో తెలుగు ప్రేక్షకుల్లో గుర్తింపు సంపాదించుకుంది. దేవర సినిమా విడుదలైన తర్వాత శ్రుతి మరాఠే గురించి నెటిజన్లు సోషల్ మీడియాలో తెగ వెతికారు. దీంతో ఆమెకు సంబంధించిన ఫొటోలు, వ్యక్తిగత విషయాలు కూడా నెట్టింట వైరల్ అయ్యాయి.అయితే శ్రుతి మరాఠే గతంలో తన శరీరాకృతిపై ఎదురైన విమర్శల గురించి ఓ ఇంటర్వ్యూలో ఆసక్తికర విషయాలు వెల్లడించింది. ముఖ్యంగా తన బరువును టార్గెట్ చేస్తూ చాలామంది కామెంట్స్ చేసేవారని చెప్పుకొచ్చింది. కొన్నేళ్ల పాటు ఇలాంటి విమర్శలు ఎదుర్కోవడంతో మానసికంగా ఎంతో ఒత్తిడికి గురయ్యానని తెలిపింది. ఆ మాటలు తనపై తీవ్ర ప్రభావం చూపించాయని, చివరకు

దిల్ మూవీతో వచ్చిన ప్రాఫిట్ అంతా తరుణ్ సినిమాతో పోయింది



ప్రముఖ నిర్మాత దిల్ రాజు తన సినీ ప్రస్థానంలోని ఒడిదుడుకులను, ముఖ్యంగా తన మొదటి బ్లాక్‌బస్టర్ దిల్ సినిమా విజయం, ఆ లాభాన్ని హీరో తరుణ్ నటించిన నిన్నే ఇష్టపడ్డాను చిత్రం ఎలా హరించివేసిందో ఇటీవల ఓ ఇంటర్వ్యూలో పంచుకున్నారు. ఈ వ్యాఖ్యలు సినీ వర్గాల్లో ఆసక్తిని రేకెత్తించాయి. తొలినాళ్లలో దిల్ రాజు డిస్ట్రిబ్యూటర్‌గా మూడు వరుస ప్లాపులు చవిచూశారు. దీనివల్ల పరిశ్రమలో చేయి మంచిది కాదు అనే సెంటిమెంట్‌తో ఆయనను ఎవరూ పెద్దగా పట్టించుకోలేదు. ఈ దశలో ఆయన దిల్ సినిమా నిజాం హక్కులను కొనుగోలు చేసేందుకు ప్రయత్నించారు. ఆరు లక్షల రూపాయలు చెల్లించి, మొత్తం 60 లక్షల రూపాయల డీల్‌ను పూర్తి చేయడానికి చాలా మంది ఆఫీసుల చుట్టూ తిరిగారు. అయితే ఆయన గత రికార్డు, సినిమా కాన్సెప్ట్‌రణంగా ఎవరూ పెట్టుబడి పెట్టడానికి ముందుకు రాలేదు. ఇలాంటి సమయంలో, సినీ దిగ్గజం ఎం.ఎస్. రెడ్డి (తలంబాలు, ఆవుతి, అంకుశం వంటి చిత్రాల నిర్మాత) ఒక మీడియేటర్ ద్వారా దిల్ రాజును సంప్రదించారు. ఎం.ఎస్. రెడ్డి భాగస్వామ్యం అదగడం దిల్ రాజుకు ఆశ్చర్యాన్ని, సంతోషాన్ని కలిగించింది. హైదరాబాద్‌లో జరిగిన చర్చల అనంతరం, ఎం.ఎస్. రెడ్డి దిల్ సినిమాలో 50% వాటా తీసుకునేందుకు అంగీకరించారు. దిల్ రాజు చెల్లించిన ఆరు లక్షల రూపాయలకు అదనంగా, ఎం.ఎస్. రెడ్డి మరో ఆరు లక్షలు చెల్లించి, వారి భాగస్వామ్యాన్ని ప్రారంభించారు. ఆ తర్వాత దిల్ రాజుతో కలిసి చెన్నై వెళ్లి, సుబ్రమణ్యేశ్వర ఫిలిమ్స్ పేరు మీద అగ్రిమెంట్‌ను పూర్తి చేయించారు.దిల్ చిత్రం

కన్నాయిగూడెం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు

● మండల అధ్యక్షులు జాడి రాంబాబు



ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి నవంబర్ 18కన్నాయిగూడెం :మంత్రిసీతక్క గారి ఆదేశాల మేరకు డీసీసీ అధ్యక్షులు పైడకుల అశోక్ సూచనల మేరకు కన్నాయిగూడెం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండల కాంగ్రెస్ పార్టీ కార్యలయంలో మండల అధ్యక్షులు జాడి రాంబాబు అధ్యక్షున వహిస్తూ ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు ఇటీవల నూతనంగా ఎన్నికైన నూతన మండల కమిటీ నాయకులకు శుభాకాంక్షలు అభినందనలు తెలియజేసి అందరం ఐక్యతతో కలిసి కట్టుగా పని చేసి పార్టీ అధిష్టానం మేరకు ఎవరు కూడా హద్దులు దాటకుండా పార్టీ కోసం పని చేయాలనీ మండల నాయకులకు సూచించారు

ఈ సందర్భంగా జాడి రాంబాబు మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో జరుతునటువంటి ప్రజా సంక్షేమ పథకాలు గుర్తు చేస్తూ ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రజలకు వివరించాలని మండల నాయకులను సుశీంచారు, అదేవిధంగా ప్రభుత్వ పథకాలు పట్ల ఎవరైనా అర్హులైన ప్రతి పథకం ప్రజలకు వర్తించేలా చూడాలని కోరారు ఎవరు కూడా చిన్న పెద్ద తేడా లేకుండా మంత్రి సీతక్క గారి ఆధ్వర్యంలో పార్టీ కోసం పని చేసి అందరు ఐక్యతతో పని చేసి పార్టీని మరింత ముందుకు తీసుకెళ్లాలని మండల కాంగ్రెస్ నాయకులను కోరారుఈ కార్యక్రమంలో మండల నాయకులు, జిల్లా నాయకులు, సీనియర్ నాయకులు, నూతనంగా ఎన్నికైన కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు, అన్ని అనుబంధ సంఘాల నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, డైరెక్టర్లు, చైర్మన్లు, సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు, యూత్ నాయకులు, గ్రామాల
సీనియర్ నాయకులు,
తదితరులు పాల్గొన్నారు

కాళేశ్వరం ప్రాజెక్టు మూసివేసి నీళ్లు విడుదల చేయకుండా వ్యవసాయానికి ఎడ్డబెటారు

● పెద్దోళ్ల ను తిడితే గొప్పొల్లవుతారని అనుకుంటే సాధ్యం కాదు

● ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పై విరుచుకుపడ్డ గొంగిడి సునీత



యాదాద్రి భువనగిరి నవంబర్ 18:బంగారు తెలంగాణ కు బాటలు వేసిన కార్యసాధకులు కేటీఆర్, హరీశ్ రావు ల పై నోరు పారేసుకుంటే ఊరుకోం అని ఆలేరు మాజీ ఎం ఎల్ ఏ గొంగిడి సునీత హెచ్చరించారు.బుదవారం భువనగిరి బిఆర్ ఎస్ పార్టీ కార్యాలయం లో ఏర్పాటు చేసిన మెఫియా సమావేశం లో మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్టు మూసివేసి నీళ్లు విడుదల చేయకుండా వ్యవసాయానికి ఎడ్డబెట్టిన మీరు కేసీఆర్ పై మాట్లాడటం సిగ్గు చేత్నారు.పెద్దోళ్ల ను తిడితే గొప్పొల్లవుతారని అనుకుంటే సాధ్యం కాదన్నారు.కేటీఆర్ ను డ్రామా రావు అంటావా.. ఎంత ధైర్యం.అబద్దాల కేటీఆర్ అంటే నిన్ను భూదందా ల అయిలయ్య అంటాం.ఆలేరు కు వెళ్ళు చూడు.. అండర్ పాస్ ఎందుకు పూర్తి చేయలేదని ప్రశ్నించారు.యాదగిరిగుట్ట అండర్ పాస్ బ్రిడ్జి ఎందుకు తొలగించలేదు.100 రోజుల్లో ఆలేరు రెవెన్యూ డివిజన్ చేస్తానని హమీ ఎక్కడ పోయిందని ప్రశ్నించారు.

3 ఏళ్ల కాలంలో ఆలేరు కు చేసిన అభివృద్ధి పై శ్వేత పత్రం విడుదల చేయాలని సునీత డిమాండ్ చేశారు.

అవగాహన లేక నోటికి వచ్చిన మాట్లాడితే ప్రజలు చూస్తూ ఊరుకోరు.నిర్మల్ లో రైతు దీక్ష పెడితే ప్రభుత్వానికి వెన్ను లో వణుకు.ఏ గ్రామంలో రైతుకు రుణమాఫీ జరిగిందో వచ్చి చూపించాలని సవాల్ విసిరారు.రైతులను నట్టేట మంచి, రైతులు సంతోషంగా ఉన్నారు అంటే ఎట్లా ఆలేరులో సాగు జలాల పరిస్థితి ఏంటి.చెరువులు ఎండిపోతున్నాయి. తలాపున గోదావరి ఉంటే ఎందుకు నీళ్లు ఎత్తిపోసి ఆలేరు కు సాగు జలాల ఎందుకు తీసుకురాలేద అని ప్రశ్నించారు..

కేటీఆర్ హరీష్ రావు పై విమర్శలు మానీ ఆలేరు అభివృద్ధిపై దృష్టి పెట్టు అని హితవు పలికారు రూ. 73 వేల కోట్ల రైతు బంధు, 24 వేల కోట్ల రైతు భీమా కు బీ ఆర్ ఎస్ పార్టీ ఖర్చు చేసింది.లక్ష అరవై వేల కోట్ల నిధులు ఖర్చు చేసి రైతులకు సాగు జలాలు అందించింది ప్రభుత్వం బీ ఆర్ ఎస్.

వ్యవసాయానికి 5 లక్షల కోట్ల ఖర్చు చేసి దేశానికే అన్నపూర్ణగా మార్చి ఈ రాష్ట్రాని అభివృద్ధి బాటలో నడిపిన ఘనత కేసీఆర్ దే నన్నారు.కేంద్రం వ్యవసాయ మోటార్లకు మీటర్లు పెడుతామంటే అడ్డుకున్న నాయకుడు కేసీఆర్.

మీరు వాడే ప్రతి సాగు జలాలు కాళేశ్వరం లో భాగమే.

కేసీఆర్ సింహం లాంటి వ్యక్తిని గెలికితే మీ ఖర్మ.. మిమ్ముల్ని ఎవ్వరు కాపాడలేరు.కేసీఆర్ ఈ రాష్ట్రానికి జాతిపిత.

ఎల్ నినో వస్తే అప్రమత్తమై చేపట్టాల్సిన ముందస్తు చర్యలు ఎందుకు చేపట్టలేదని ప్రశ్నించారు.ప్రపంచమంతా ఎల్ నినో సమస్య ఉంది. కేవలం తెలంగాణ లోనే రాలేదు.

పేద, మధ్య తరగతి కుటుంబాలు బియ్యం కొనుగోలు చేసే పరిస్థితి లేదు.గతంలో రూ. 25 నుంచి 30 ఉంటే ఇప్పుడు కిలో బియ్యానికి రూ. 100 పెరిగింది.మహిళలకు మీరు ఎం చేశారు. హన్మకొండలో మహిళలకు వడ్డీ లేని రుణాలు కింద రూ. 13 వేల కోట్ల చెక్కు బౌన్స్ అయిన ఘటన మహిళలు మరిచిపోలేదన్నారు.ఆశా, ఎన్ హెచ్ ఎం, మధ్యాహ్న భోజన పథకం లో పనిచేసే మహిళలను ప్రభుత్వం మరిచిపోయింది.

మహిళల ను కోటీశ్వరులను చేస్తామని చెప్పిన ఎమ్మెల్యే నీ ఆలేరు నియోజక వర్గం ఎంత మంది మహిళలు కోటీశ్వరులయ్యారో చెప్పు అని నిలదీశారు.రైతును రాజు చేయాలని కేసీఆర్ పాలనలో 2023-2024 లో 59,89,000 హెక్టార్ల వ్యవసాయ భూమి సాగుకు వచ్చింది.

టీ ఎస్ ఐ పాస్ కింద గత కేటీఆర్ పాలనలో రూ. 2,67,000 కోట్ల పెట్టుబడులు హైదరాబాద్ కు వచాయి. 2016 లో కేంద్ర ప్రభుత్వ బీ ఆర్ ఎస్ ప్రభుత్వాన్ని మెచ్చుకున్న సంగతి తేలుకొని మాట్లాడు.కేసీఆర్ పాలనలో 15,804 స్టార్టప్ ఈ రాష్ట్రంలో నెలకొన్నాయి.హైడ్రా తో పేదల భూములు కబ్జా చేసి, బడాబాబులకు కొమ్ము కాసిన కాంగ్రెస్ సర్కార్ అని దుయ్యబట్టారు.రాజపేటలో డిస్టిబ్యూటరీ కాలువ ఎందుకు పెండింగ్ లో పెట్టారు. చెరువులు మూసుకుపోతుంటే ఎందుకు మౌనం వహిస్తున్నావు.మిషన్ భగీరథ పథకం ద్వారా ఉమ్మడి నల్లగొండ లో ఫ్లోరైడ్ తరిమి కొట్టింది కేసీఆర్..

మీది ప్రజా పాలన ప్రభుత్వం కాదు.. ప్రజలను పీడించుకునే ప్రభుత్వము.కేసీఆర్ హయాంలో నిర్మించిన ప్రాజెక్టులను తొలగించాలనే కుట్ర సాగుతున్నది. కాళేశ్వరం ప్రాజెక్టు పేరు మారిస్తే రైతులు తరిమికొట్టడం ఖాయం.కేటీఆర్ రైతు గర్జన పేరిట ప్రజలకు ఒక భరోసా కల్పిస్తుంటే ఎందుకు భయం.

కేటీఆర్, హరీష్ రావు ల పై ఎందుకు వ్యాఖ్యలు చేస్తున్నావో చెప్పాలి. పేర్లు మార్చే పనిని పక్కనబెట్టి కాళేశ్వరం ప్రాజెక్టు వినియోగించి రైతులకు సాగు నీళ్ళివండి.మాట్లాడేటప్పుడు ఆలోచించి అవగాహనతో మాట్లాడు..అని గొంగిడి సునీత హితవు పలికారు.

విద్యార్థుల్లో ఓటు హక్కు, ఎన్నికల ప్రక్రియపై అవగాహన పెంపొందించాలి

●ములుగు ఆర్డీవో కృష్ణవేణి





ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి నవంబర్ 18ములుగు :
భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఎలక్టోరల్ లిటరసీ క్లబ్‌ల ఆధ్వర్యంలో బుధవారం ములుగు ఆర్డీవో కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా స్థాయి వ్యాసరచన, క్విజ్ పోటీలను నిర్వహించారు. ఆర్డీవో కృష్ణవేణి అధ్యక్షతన జరిగిన ఈ పోటీల్లో ములుగు అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని 10 మండలాల పాఠశాలలు, కళాశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కృష్ణవేణి మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు అత్యంత కీలకమని, ప్రతి విద్యార్థి ఎన్నికల ప్రక్రియపై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. బాధ్యతాయుత పౌరులుగా ఎదగడంతో పాటు ఎన్నికల ప్రక్రియలో చురుకైన భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడమే ఈ పోటీల ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. స్వచ్ఛమైన ఓటరు జాబితా ప్రాముఖ్యత, ఓటు హక్కు ప్రాధాన్యత అంశాలపై వ్యాసరచన పోటీలు నిర్వహించగా, ఓటరు జాబితా తయారీ, సవరణలు, ఈవీఎంలు, వీవీప్యాట్, పోలింగ్ ప్రక్రియ, ఓట్ల లెక్కింపు తదితర అంశాలపై క్విజ్ పోటీల ద్వారా విద్యార్థుల అవగాహనను పరీక్షించారు.

పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు అధికారులు బహుమతులు, మెరిట్ సర్టిఫికెట్లు అందజేసి అభినందించారు. విద్యార్థులను ప్రోత్సహిస్తూ భవిష్యత్తులోనూ ప్రజాస్వామ్య విలువలు, ఎన్నికల ప్రక్రియపై అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. పాఠశాలలు, కళాశాలల్లో ఎలక్టోరల్ లిటరసీ క్లబ్‌ల ద్వారా ఎన్నికల అవగాహన కార్యక్రమాలను నిరంతరం నిర్వహించాలని ఆర్డీవో తెలిపారు.

ఈ కార్యక్రమంలో ములుగు తహసీల్దార్ విజయభాస్కర్, మండల విద్యాధికారి వజ్జ తిరుపతి, డిప్యూటీ తహసీల్దార్ నితీష్, ఎన్నికల అధికారులు, ఎలక్టోరల్ లిటరసీ క్లబ్‌ల సమన్వయకర్తలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బీరపల్లిలో భక్తిశ్రద్ధలతో అయ్యప్ప స్వామి ఊరేగింపు

● గురు స్వామి పోతుగంటి పిచ్చాచారి ఆధ్వర్యంలో ఘనంగా సంకీర్తన ఆరాధన



సత్తుపల్లి, ప్రజాబలం ప్రతినిధి నవంబర్ 18: వేంసూరు మండలం బీరపల్లి గ్రామంలో అయ్యప్ప స్వామి సంకీర్తన ఆరాధనలో భాగంగా బీరపల్లిలో అయ్యప్ప స్వామి ఊరేగింపును భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు. గురు స్వామి పోతుగంటి పిచ్చాచారి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో స్వామివారి చిత్రపటాన్ని వివిధ రకాల పుష్పాలు, పూల మాలలతో సుందరంగా అలంకరించి గ్రామంలో ఊరేగించారు. ఈ సందర్భంగా అయ్యప్ప మాలధారులు నల్లవస్త్రాలు ధరించి స్వామివారి సంకీర్తనలు ఆలపిస్తూ ఊరేగింపులో భక్తిపారవశ్యంతో పాల్గొన్నారు. స్వామియే శరణం అయ్యప్ప నామస్మరణతో బీరపల్లి గ్రామం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. గ్రామంలో ఎటుచూసినా అయ్యప్ప నామస్మరణ మార్మోగుతూ భక్తులను ఆధ్యాత్మిక ఆనందంలో ముంచెత్తింది. ఈ కార్యక్రమంలో అయ్యప్ప మాలధారులు, గురుస్వాములు, గ్రామస్తులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు
పాత్రులయ్యారు.

సిద్దిపేట సమగ్ర అభివృద్ధికి 12 డిమాండ్లు

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి సిద్దిపేట జిల్లా ఫోరం బహిరంగ లేఖ





సిద్దిపేట, నవంబర్ 18: సిద్దిపేట జిల్లా సమగ్ర అభివృద్ధికి పెండింగ్‌లో ఉన్న సమస్యలను శాశ్వత ప్రాతిపదికన పరిష్కరించాలని కోరుతూ సిద్దిపేట జిల్లా ఫోరం రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్‌రెడ్డికి బహిరంగ లేఖ విడుదల చేసింది. జిల్లా అభివృద్ధికి సంబంధించి ద్వాదశ అంశాలను ప్రస్తావిస్తూ, వాటిని వెంటనే అమలు చేయాలని ఫోరం ప్రతినిధులు ప్రభుత్వాన్ని కోరారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సిద్దిపేట కేంద్రంగా అన్ని ఉన్నత విద్యా కోర్సులతో కూడిన విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేయాలని, క్యాన్సర్ ఆసుపత్రిని నిర్మించడంతో పాటు వెయ్యి పడకల ఆసుపత్రిని వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో అత్యంత పురాతనమైన సిద్దిపేట మున్సిపాలిటీని కార్పొరేషన్‌గా విస్తరించి, వెంటనే ఎన్నికలు నిర్వహించాలని కోరారు. రాజీవ్ రహదారిని జాతీయ రహదారిగా గుర్తించి ఎనిమిది వరుసలుగా విస్తరించాలని, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేలా డ్రై పోర్టును ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. సుడా (ఖాణాూ)కు వెంటనే పాలకవర్గాన్ని నియమించి, అభివృద్ధి పనుల కోసం రూ.1,000 కోట్ల నిధులు కేటాయించాలని కోరారు. జిల్లా కేంద్రం చుట్టూ నిర్మిస్తున్న రింగ్‌రోడ్డు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని పేర్కొన్నారు.

కొత్తపల్లి-మనోహరాబాద్ రైల్వే లైన్ పనులను వేగవంతం చేసి చర్లపల్లి టెర్మినల్‌తో అనుసంధానం చేయాలని, జిల్లా కోర్టు భవన సముదాయాన్ని, జిల్లా పరిషత్ భవనాన్ని, బీసీ భవనాన్ని వెంటనే నిర్మించాలని డిమాండ్ చేశారు. జిల్లాలో అసంపూర్తిగా ఉన్న అభివృద్ధి పనులన్నింటినీ పూర్తి చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా ఫోరం అధ్యక్షుడు వంగ రామచంద్రారెడ్డి, సమన్వయకర్త తుమ్మనపల్లి శ్రీనివాసు మాట్లాడారు. కార్యక్రమంలో గుర్రాల శ్రీని వాసు, గుండ్ల జనార్దన్, అమ్మాన చంద్రారెడ్డి, వీరారెడ్డి, బోయ రాములు, చొప్పదండి సుధాకర్, ముజఫర్ హుస్సేన్
తదితరులు పాల్గొన్నారు.

బిఆర్ ఎస్ అంటే భూ బకాసుర రాష్ట్ర సమితి


●సిద్ది పేటకు పట్టిన చీడ, పీడ హరీష్ రావు

●హరీష్ రావు కు టీపీసీసీ ఫిషరీస్ చైర్మన్ మెట్టుసాయి కౌంటర్



హైద్రాబాద్ నవంబర్ 18;బి ఆర్ ఎస్ అంటే భూ బకాసుర రాష్ట్ర సమితి అని,సిద్ది పేటకు పట్టిన చీడ, పీడ హరీష్ రావు అని టీపీసీసీ ఫిషరీస్ చైర్మన్ మెట్టుసాయి తీవ్ర స్థాయి లో విమర్శించారు.గాంధీ భవన్ లో మీడియా సమావేశం లో మాట్లాడుతూ త్వరలో సిద్దిపేట కు హరీష్ రావు చీడ పీడ వదులబోతుందన్నారు. 1,సిరిసిల్లూ2 సిద్దిపేట కాంగ్రెస్ ఖాతాలోకి రాబోతున్నాయిహరీష్ రావును ఓడగొట్టేది సిద్దిపేట ప్రజలేసీఎం రేవంత్ రెడ్డి వస్తే మోసాలు,అక్రమాలు, భూ దండాలు బయట పడతాయో అని హరీష్ రావు లబోదిబో అని మొత్తుకుంటుండుసిద్దిపేట లో నిరుపేద కుటుంబాలకు పెన్షన్లు రాకుండా అడ్డుకుంటుండుసిద్దిపేట లో హరీష్ రావు రైతుల భూములు గుంజుకుండుసిద్ది పేటను నానా గోస పెట్టింది హరీష్ రావు, మాజీ xూూ వెంకట్ రామిరెడ్డి20సంవత్సరాలనుండి హరీష్ రావు ఎమ్మెల్యే గా ఉండి సిద్ది పేట ప్రజలకు చేసింది బోడి గుండు మాత్రమే
సిద్దిపేట ను రియలేస్టేట్ అడ్డాగా చేసుకొని దందా చేసిండుమల్లన్న సాగర్ రైతులను హరీష్ రావు బేడీలు వేసి ఇబ్బందులు పెట్టిండు
మల్లన్న సాగర్, కొండపోచమ్మ ,రైతుల గోస హరీష్ రావు కు తగిలింది తెలుగు రాష్ట్రాలలో హరీష్ రావు లాంటి కన్నింగ్ దొరకడు
2028 అసెంబ్లీ ఎన్నికల్లో హరీష్ రావు తాజా మాజీ సభ్యుడు కావడం ఖాయ మన్నారు.
సిద్దిపేటకు పట్టిన చీడ పీడ విరగడం ఖాయం
సిద్దిపేట లో అభివృద్ధి కి మరో శఖం మొదలవుతుంది1983 లో అనంతల మదన్ మోహన్ రావు తర్వాత మళ్ళీ సిద్దిపేట లో కాంగ్రెస్ జెండా ఎగరబోతుంది
కారు,కమలం కాంగ్రెస్ సునామిలో కోట్టుక పోతుందివచ్చే ఎన్నికల్లో 153 సీట్లు ఉంటే 177199 సీట్లు ఉంటే 100 సీట్లు కాంగ్రెస్ గెలవడం ఖాయ మన్నారు.

పంచలింగాల్ నూతన గృహప్రవేశ కార్యక్రమంలో మండల ప్రెసిడెంట్ తుమ్మల సురేష్ యాదవ్





వికారాబాద్ నియోజకవర్గ ప్రతినిధి నవంబర్ 18(ప్రజాబలం) వికారాబాద్ జిల్లా: మర్పల్లి మండలం పంచలింగాల్ గ్రామంలో వడ్ల మాణిక్యం గృహప్రవేశ కార్యక్రమం లో పాల్గొన్న మర్పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షు తుమ్మల సురేష్ యాదవ్, ఇందిరమ్మ గృహ నిర్వాహకులు మాణిక్యం దంపతులకు నూతన వస్త్రాలు తెలంగాణ శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ పంపిన వస్త్రాలు వాటి సగృహంలో అందజేయడం జరిగిందని తెలిపారు నూతన గృహప్రవేశ కార్యక్రమంలో మర్పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుమ్మల సురేష్ యాదవ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సురేష్ యాదవ్, పట్లూర్ మాజీ ఎంపీటీసీ సురేష్, మరియు మండల కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు నాయకులు పెద్దలు యువకులు గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నట్టు తెలిపారు

ఈ రోజు నా జీవితంలో అలాంటి ఒక మరపురాని రోజు





చేసి, వారిని స్వయంగా ఆటోల్లో తీసుకెళ్లి పెన్షన్లు అందించేలా చేయడం నాకు ఎంతో సంతృప్తి నిచ్చింది.పెన్షన్ పత్రాలను చేతుల్లో పట్టుకున్నప్పుడు కొందరి కళ్లలోఆనంద బాష్పాలు,మరికొందరి ముఖాల్లో ఎన్నో రోజుల నిరీక్షణకు దక్కిన చిరునవ్వులు ,ఆదృశ్యాలను, చూసినప్పుడు ప్రజలకు సేవ చేయడానికి లభించిన ఈ పదవి ఎంత గొప్ప బాధ్యతతో కూడు కున్నదో మరోసారి అర్థమైంది వారిఆనం దాన్ని చూస్తుంటే నా జీవితానికి, నా సర్పంచ్ బాధ్యతకు, ఇంతకంటే గొప్ప సార్థకత మరొకటి లేదనిపించింది,ఈకార్యక్రమంలో ఉపసర్పంచ్ ఈశ్వర్ తో పాటు గ్రామపంచాయతీ వార్డు సభ్యులు పాల్గొని కార్యక్రమం విజయవంతం కావడా నికి సహకరించారు. వారందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు.

● నేరేడుగుంట సర్పంచి ఒగ్గు సాయికిరణ్ యాదవ్

ఆందోల్ నియోజకవర్గం ప్రతినిధి నవంబర్ 18 (ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా:ఎన్నో సంవత్స రాలు గా పెన్షన్ కోసం ఎదురుచూస్తున్న మన అమ్మలు, అక్కలు, అవ్వలు, చెల్లెళ్ల చేతుల్లో పెన్షన్ పత్రాలను పెట్టిన క్షణం నా మనసుకు కలిగిన ఆనందాన్ని మాటల్లో చెప్పలేను.పెన్షన్ అందుకోవాలనే ఆశతో వచ్చిన ప్రతి ఒక్కరికీ దగ్గరుండి, వారి కష్టాలను తెలుసుకుంటూ, ఎవరూ ఇబ్బంది పడకుండా ఆటోలను ఏర్పాటు నాకు పదవి ముఖ్యం కాదు... ఆ పదవి ద్వారా ఒక పేద కుటుంబం ముఖంలో చిరునవ్వు తీసుకురావడమే ముఖ్యం ప్రజల కష్టాల్లో తోడుగా ఉండటం, వారి అవసరాల్లో అండగా నిలబడటం, వారి ఆనందంలో భాగస్వామి కావడంఇదే నా ప్రజాసేవా ప్రయాణంఈ రోజు నా చేతుల మీదుగా పెన్షన్లు అందుకున్న ప్రతి ఒక్కరి ఆనందం నా జీవితాంతం గుర్తుండి పోతుంది,మీఆశీర్వాదమే నా బలంమీ ఆనందమే నా విజయం,మీ సేవే నా బాధ్యత, ఎంతో బాగోద్వానికి గురైన, ఒగ్గు సాయి కిరణ్ యాదవ్, నేరేడు గుంట, ఎమక్తాగూడెం, గ్రామపంచాయతీ...

ఎనగండ్ల బీజేపీ నాయకుల కృషి, పోరాట ఫలితంగా సొసైటీ మంజూరు



● బీజేపీ కొల్చారం మండల అధ్యక్షుడు హరీష్ పటేల్

కొల్చారం 18 నవంబర్ (ప్రజాబలం): ప్రతినిధి:కొల్చారం మండలంలోని ఎనగండ్ల గ్రామానికి ప్రైమరీ అగ్రికల్చర్ క్రెడిట్ సొసైటీ మంజూరు కావడం ఎంతో సంతోషకరమైన విషయం. ఇది ముఖ్యంగా ఎనగండ్ల గ్రామ బీజేపీ నాయకులు చేసిన నిరంతర కృషి, పట్టుదల, పోరాటంతో ఫలితం దక్కింది అని అన్నారు.ఎనగండ్ల గ్రామ రైతులకుసొసైటీ అవసరాన్ని గుర్తించిన స్థానిక బీజేపీ నాయకులు గత కొంతకాలంగా ఈ విషయంపై నిరంతరం కృషి చేస్తూ, సంబంధిత ప్రజాప్రతినిధులు, అధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్లారు. గ్రామ రైతుల ప్రయోజనాల కోసం వారు చేసిన సమిష్టి ప్రయత్నాల ఫలితంగానే ఈరోజు సొసైటీ మంజూరు ప్రక్రియ ముందుకు సాగింది. ఈ కార్యక్రమంలో కొరబోయిన శివప్రసాద్ గారు చేసిన ఎనలేని కృషి ప్రత్యే కంగా అభినందనీయం. గ్రామ రైతుల కోసం ఆయన చూపిన చొరవ, పట్టుదల, నిరంతర ప్రయత్నాలు ప్రశంసనీయం. ఆయనతో పాటు ఎనగండ్ల గ్రామ బీజేపీ నాయకులందరూ చేసిన కృషిని ప్రత్యేకంగా అభినందిస్తున్నామన్నారు. ఈ ప్రయత్నానికి సహకరించిన మన మెదక్ పార్లమెంట్ సభ్యులు శ్రీ మాధవనేని రఘునందన్ రావు గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. అలాగే బీజేపీ జిల్లా అధ్యక్షులు శ్రీ వాల్దాస్ మల్లేశ్ గౌడ్ గారు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీ మురళి యాదవ్ గారు, జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు శ్రీ సత్యనా రాయణ గారు, ఇతర జిల్లా నాయకులు, మండల నాయకులు అందించిన సహకారానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నా మనీ అన్నారు.సొసైటీ మంజూరుతోనే ఆగిపోకుండా, త్వరితగతిన పూర్తిస్థాయిలో ప్రారంభించి రైతులకు అన్ని సేవలు అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులను కోరుతున్నామన్నారు.

రైతుల సమస్యల పరిష్కారం కోసం, గ్రామాల అభివృద్ధి కోసం బీజేపీ నాయకులు ఎల్లప్పుడూ ప్రజల పక్షాన నిలబడి పనిచేస్తామని అన్నారు.

ఇందిరా గాంధీ కేవలం ప్రధాని మాత్రమే కాదు, పేదల కోసం, ఎస్సీ , ఎస్టి బిసి, మైనార్టీల కోసం దేశ సంపదను జాతికి అంకితం చేసిన ప్రధాని

● ఆమె చేసిన ప్రతి పెద్ద నిర్ణయం వెనుక "గరీబీ హటావో" – పేదరికాన్ని తరిమేద్దాం అనే ఒక్కటే నినాదం ఉంది



ములుగు :ములుగు ఆత్మ కమిటీ చైర్మన్ చిటమట రఘు మాట్లాడుతూ

1. బ్యాంకుల జాతీయీకరణ – 19 జూలై 1969

ఇదే అత్యంత పెద్ద విప్లవం.

అప్పటి వరకు బ్యాంకులు కేవలం ధనవంతులవి. పేదవాడికి రుణం దొరికేది కాదు.

ఇందిరా గారు 14 పెద్ద ప్రైవేట్ బ్యాంకులను జాతీయం చేశారు.

–ఎస్సీ ఎస్టీ బీసీ, మైనార్టీలకు ఏం లాభం? అన్నదానిపై

– గ్రామాల్లో బ్యాంక్ బ్రాంచీలు వచ్చాయి

– చిన్న రైతులు, కూలీలు, చేనేత, చిన్న వ్యాపారులకు తక్కువ వడ్డీకి రుణాలు వచ్చాయి

– వ్యవసాయం, పశుపోషణ, కుటీర పరిశ్రమలకు లోన్లు మొదలయ్యాయి

2. రాజుల భత్యాలు రద్దు – 1971

– రాజులు, సంస్థానాధీశులకు ప్రభుత్వం ఇచ్చే ప్రివీ పర్స్ (రాచరిక భత్యం) ని పూర్తిగా రద్దు చేశారు.

– ఆ డబ్బు పేదల సంక్షేమానికి మళ్ళించారు.

3. భూ సంస్కరణలు ఉ భూదానం

భూమి ఉన్న ధనవంతుల దగ్గర నుంచి మిగులు భూమిని తీసుకుని భూమి లేని ఎస్సీ ఎస్టీ బీసీ పేదలకు పంచారు.

కౌలు రైతులకు హక్కులు కల్పించారు. –

4. బానిసత్వం నుంచి విముక్తి – 1976

వెట్టి చాకిరి ని చట్టపరంగా రద్దు చేశారు.

ఎన్నో తరాలుగా అగ్రవర్ణ భూస్వాముల దగ్గర వెట్టి చేస్తున్న దళిత, గిరిజన కుటుంబాలకు విముక్తి లభించింది.

5. 20 సూత్రాల కార్యక్రమం – 1975

పేదల కోసం ప్రత్యేకంగా తెచ్చిన పథకం:

గృహ నిర్మాణానికి స్థలాలు– తాగునీరు, విద్యుత్– బాల కార్మికుల నిషేధం– కనీస వేతనాలు అమలు

ఎస్సీ ఎస్టీ లకు ఉద్యోగాల్లో రిజర్వేషన్ ని కఠినంగా అమలు చేయించారు

6. మైనార్టీల కోసంలి– మైనార్టీ కమిషన్ ని బలోపేతం చేశారు– ఉర్దూ, మైనార్టీ విద్యా సంస్థలకు ప్రోత్సాహం– వక్ఫ్ బోర్డులకు రక్షణ– "అందరూ భారతీయులే, మతం పేరుతో విపక్ష లేదు" అని లౌకికవాదాన్ని గట్టిగా నిలబెట్టారు

7. మరో 3 పెద్ద జాతీయీకరణలు– కోల్ ఇండియా (1973): బొగ్గు గనుల జాతీయీకరణ – లక్షలాది కార్మికులకు ప్రభుత్వ ఉద్యోగ భద్రత– జనరల్ ఇన్సూరెన్స్ (1972): భీమా కంపెనీల జాతీయీకరణ– ఆహార ధాన్యాల వ్యాపారం: పేదలకు చౌక ధరలకు బియ్యం, గోధుమలు అందించేందుకు ఖీజ× ని బలోపేతం చేశారు

ఫలితం ఏంటి?ఈ ఇందిరా గాంధీ గారి వల్లే దళితుడు బ్యాంకులోకి అడుగు పెట్టగలిగాడు, బీసీ బిడ్డ చదువుకు లోన్ తీసుకోగలిగాడు, గిరిజనుడు తన భూమికి పట్టా పొందాడు.

అందుకే ఇప్పటికీ గ్రామాల్లో పెద్దవాళ్ళు "ఇందిరమ్మ" అంటే తల్లిలా గుర్తు చేసుకుంటారు.

ఇందిరమ్మ కుటుంబ బీమా పథకం అమలుకు పకడ్బందీ చర్యలు చేపట్టాలి: సి.ఎస్. సంజయ్ జాజు





హైదరాబాద్, నవంబర్ 18: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న ఇందిరమ్మ కుటుంబ బీమా పథకం అమలుకు అవసరమైన అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు జిల్లా కలెక్టర్లను ఆదేశించారు.ఇందిరమ్మ కుటుంబ బీమా పథకం అమలుపై నేడు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయం నుంచి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, ప్రణాళిక శాఖ కార్యదర్శి గౌరవ్ ఉప్పల్, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి. కర్ణన్, పౌర సరఫరాల కమిషనర్ నాగిరెడ్డి, కార్మిక శాఖ కార్యదర్శి హరిచందన, ఐ.టి శాఖ ప్రత్యేక కార్యదర్శి అనుదీప్ దురిశెట్టి తదితరులు ఈ వీడియో కాన్ఫరెన్స్ కు హాజరయ్యారు.

ఈ సందర్భంగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ, రాష్ట్రంలోని ప్రతి గ్రామ పంచాయతీతో పాటు అన్ని మున్సిపల్ వార్డుల్లో ప్రత్యేక నమోదు కేంద్రాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ప్రస్తుతం వివిధ వర్గాలకు ప్రస్తుతం అమలులో ఉన్న వివిధ బీమా పథకాలను ఈ ఇందిరమ్మ కుటుంబ బీమా పథకం గొడుగు కిందకు వస్తాయని స్పష్టం చేశారు. వివిధ శాఖల్లోద్వారా ప్రస్తుతం ఉన్న నేతన్న, గౌడ, కార్మిక, మత్స్యకారులకు అమలులో ఉన్న రెండు లక్షల రూపాయల జీవిత బీమాను ఇందిరమ్మ బీమా పరిధిలోకి తీసుకురావడం ద్వారా ఐదు లక్షల రూపాయలకు పెరుగుతాయని అన్నారు. ఇందిరమ్మ కుటుంబ బీమా పథకం ద్వారా అర్హులైన ప్రతి కుటుంబానికి భద్రత కల్పించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

అర్హులైన ప్రతి కుటుంబంలోని సభ్యులందరూ ఈ పథకంలో నమోదు చేసుకునేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. పథకంపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించేందుకు అన్ని మాధ్యమాల ద్వారా పెద్ద ఎత్తున ప్రచారం నిర్వహించాలని ఆదేశించారు. పథకం మార్గదర్శకాలను అధికారులు కచ్చితంగా పాటిస్తూ, నమోదు ప్రక్రియను పారదర్శకంగా, సమర్థవంతంగా పూర్తి చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి స్పష్టం చేశారు.

దాదాపు నెలరోజుల పాటు కొనసాగే ఈ నమోదు ప్రక్రియను పకడ్బందీగా చేపట్టాలని అన్నారు. ఈ భీమా నమోదుకు ప్రత్యేక యాప్ కు కూడా రూపొందిస్తున్నామని, ఆన్-లైన్ లోనూ నమోదుకు దరకాస్తులను అందుబాటులో ఉంచాలన్నారు.

అగ్నిప్రమాద బాధిత కుటుంబానికి అండగా నిలిచిన కాంగ్రెస్ పార్టీ

● మంత్రి సీతక్క ప్రత్యేక చొరవతో రూ.10 వేల ఆర్థిక సహాయం

● మండల పార్టీ అధ్యక్షులు చెట్టిపెల్లి వెంకటేశ్వర్లు



ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి నవంబర్ 18మంగపేట:

తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు శ్రీమతి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క గారి ఆదేశానుసారం జిల్లా పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్ సూచన మేరకు మంగపేట మండలంలోని రమణక్కపేట గ్రామంలో బుధవారం ఉదయం సుమారు 10 గంటల సమయంలో నిరుపేద కుటుంబానికి చెందిన ఇందారపు చెంచులక్ష్మి నివాసంలో ప్రమాదవశాత్తు గ్యాస్ సిలిండర్ పేలడంతో ఇల్లు పూర్తిగా మంటల్లో కాలిపోయి దిక్కులేని పరిస్థితిలో ఉన్న ఆ కుటుంబాన్ని ఈ ప్రమాద ఘటన గురించి తెలుసుకున్న మంగపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెట్టిపెల్లి వెంకటేశ్వర్లు పార్టీ నాయకులతో కలిసి వెంటనే బాధిత కుటుంబం నివాసానికి చేరుకుని అగ్నిప్రమాదంలో దగ్ధమైన ఇంటిని పరిశీలించారు.అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి,వారికి ధైర్యం చెప్పారు.అనంతరం తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు శ్రీమతి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క గారికి ఫోన్ ద్వారా ప్రమాద వివరాలను తెలియజేసి బాధిత కుటుంబ సభ్యులతో ఫోన్‌లో మాట్లాడించి తమ పరిస్థితిని తెలుసుకొన్న మంత్రివర్యులు సీతక్క బాధిత కుటుంబానికి తక్షణ అవసరాలు,ప్రాథమిక ఖర్చుల నిమిత్తం రూ.10,000 ఆర్థిక సహాయం అందజేశారు.ఆపద సమయంలో కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు ముందంజలో ఉంటుందని ఈ సందర్భంగా చెట్టుపల్లి వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు అయ్యోరి యానయ్య, శ్రీ భద్రాచల సీతారామచంద్ర స్వామి దేవస్థానం డైరెక్టర్ పూజారి సురేందర్,జిల్లా లీగల్ సెల్ చైర్మన్ బండ జగన్మోహన్ రెడ్డి, శ్రీ హేమాచల లక్ష్మీనరసింహస్వామి దేవస్థాన చైర్మన్ యర్రంగారి సురేష్, మండల పార్టీ ఉపాధ్యక్షులు కొంకతి సాంబశివరావు, ప్రధాన కార్యదర్శి చందర్లపాటి శ్రీనివాస్ రావు, వర్కింగ్ ప్రెసిడెంట్ తుడి భగవాన్ రెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షులు ఇందారపు లక్ష్మణ్, సీనియర్ నాయకులు తుంబూరి రామ్ రెడ్డి, పొట్రు సమ్మయ్య మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

● అర్హులందరికీ చేయూత పింఛన్లు అందిస్తున్నాం: ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్‌రెడ్డి



మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి ప్రజాబలం, నవంబరు 18: రాష్ట్రంలోని ప్రతి నిరుపేద కుటుంబానికి సంక్షేమ ఫలాలు అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్‌రెడ్డి అన్నారు. బుధవారం మేడ్చల్--మల్కాజిగిరి జిల్లాలోని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కేవీఆర్ గార్డెన్, కూకట్‌పల్లి నియోజకవర్గం శ్రీ సీతారామ కల్యాణ మండపం, అలియాబాద్‌లోని ఏఆర్‌కే గార్డెన్‌లో నిర్వహించిన చేయూత పింఛన్ల పంపిణీ కార్యక్రమాలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివ్యాంగులు, ఒంటరి మహిళలు, వితంతువులు, గీత కార్మికులు, చేనేత కార్మికులకు ప్రభుత్వం ప్రతినెలా పింఛన్ల రూపంలో ఆర్థిక చేయూత అందిస్తోందన్నారు. నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయడంతో పాటు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించి రాష్ట్రవ్యాప్తంగా ప్రయాణించే అవకాశం కల్పించిందని తెలిపారు. కొత్త రేషన్ కార్డుల పంపిణీ, రూ.500కే వంటగ్యాస్ వంటి పథకాల ద్వారా పేద కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమాల్లో ఎమ్మెల్యేలు మల్లారెడ్డి, వివేకానందరెడ్డి, అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి, కుత్బుల్లాపూర్ జోనల్ కమిషనర్ పింకేష్ కుమార్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, అలియాబాద్ మున్సిపల్ చైర్మన్ శిరీష, మార్కెట్ కమిటీ చైర్మన్ నర్సింహులు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



సర్పంచులకు సంకెళ్లు.. అధికార పార్టీకి పెద్దపీట!

- కాంగ్రెస్ పాలనలో బీఆర్ఎస్ సర్పంచులకు అవమానాలా?
- పెన్షన్ల పంపిణీలో ప్రోటోకాల్‌కు పాతర.. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికలో రాజకీయ వివక్ష అంటూ ఆరోపణలు.
- సమాచారం ఇవ్వరు.. జాబితాలు చూపరు.. అభివృద్ధి పనుల్లో భాగస్వామ్యం కల్పించరు
- అధికారుల తీరుపై వేంసూరు మండలం బీఆర్ఎస్ సర్పంచుల ఆగ్రహం.



సత్తుపల్లి, ప్రజాబలం ప్రతినిధి నవంబర్ 18 : గ్రామాల్లో ప్రజలచే ఎన్నికైన సర్పంచులకు కనీస గౌరవం దక్కడం లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ముఖ్యంగా వేంసూరు మండలంలో బీఆర్ఎస్‌కు చెందిన సర్పంచులను కాంగ్రెస్ ప్రభుత్వం, స్థానిక అధికారులు ఉద్దేశపూర్వకంగా నిర్లక్ష్యం చేస్తున్నారనే ఆరోపణలు రాజకీయంగా చర్చనీయాంశంగా మారాయి. ప్రభుత్వ కార్యక్రమాలకు సమాచారం అందించ ాకపోవడం, పెన్షన్ల పంపిణీలో ప్రోటోకాల్ పాటించకపోవడం, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికలో సర్పంచుల అభిప్రాయాలకు ప్రాధాన్యత ఇవ్వకపోవడంపై బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.

ఈ అంశాలపై బుధవారం మండలంలోని మర్లపాడు గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో సర్పంచులు, పార్టీ నాయకులు ప్రభుత్వంతో పాటు అధికారుల తీరుపై తీవ్ర విమర్శలు చేశారు.

■ పెన్షన్ల పంపిణీలో ప్రోటోకాల్‌కు పాతర!

పెన్షన్ల పంపిణీ కార్యక్రమానికి సంబంధించి లబ్ధిదారులకు మూడు, నాలుగు రోజుల ముందుగానే సమాచారం ఇచ్చిన అధికారులు, గ్రామ ప్రథమ పౌరులైన సర్పంచులకు మాత్రం కనీన సమాచారం కూడా అందించలేదని ఆరోపించారు. సాయంత్రం 4.30 గంటలకు కార్యక్రమం నిర్వహించాలని నిర్ణయించి, నాలుగు గంటల సమయంలో వాట్సాప్ సందేశాలు పంపడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. దీనిపై ఎంపీడీవోను వివరణ కోరగా పంచాయతీ కార్యదర్శులు

రాష్ట్ర మహిళా భద్రతా, షీ- టీమ్స్, భరోసా



రాష్ట్ర మహిళా భద్రతా, షీ- టీమ్స్, భరోసా సెంటర్స్ డీజీపీ గా భాద్యతలు స్వీకరించిన సౌమ్య మిశ్రా, జైళ్ల శాఖ డీజీపీ గా భాద్యతలు



చేపట్టిన స్వాతి లక్రా లు నేడు సచివాలయంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు ను మర్యాద పూర్వకంగా కలిశారు .

నిరుపేద కుటుంబానికి అండగా నర్సాపూర్ నియోజకవర్గం ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి

- వైద్యశీ ఖర్చుల కోసం రూ.3.25 లక్షల
- ఎల్ఓసీ మంజూరు



ఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా రూ.3.25 లక్షల ఎల్ఓసీ మంజూరుకు చొరవ తీసుకున్నారు.

కొల్చారం, నవంబర్ 18 (ప్రజాబలం): ప్రతినిధి : ఆపదలో ఉన్న నిరుపేద కుటుంబానికి నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి అండగా నిలిచారు. కొల్చారం మండలం వరిగుంతం గ్రామానికి చెందిన మంగలి నర్సమ్మ కుటుంబానికి వైద్య చికిత్స ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎం ఆర్ఎఫ్) ద్వారా రూ.3,25,000 విలువైన ఎల్ఓసీని మంజూరు చేయించేందుకు కృషి చేశారు.వైద్య చికిత్స కోసం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న నర్సమ్మ కుటుంబ పరిస్థితిని తెలుసుకున్న ఎమ్మెల్యే స్పందించి, వారికి ఆర్థిక సహాయం అందేలా చర్యలు చేపట్టారు. ము

ప్రతిభకు గుర్తింపు విద్యకు ప్రోత్సాహం భవిష్యత్తుకు భరోసా

- తెలంగాణ రక్షణ సేన మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్ కోల శ్రీనివాస్





విద్యార్థుల్లో విద్యాపరమైన పోటీ తత్వాన్ని, సాధించాలనే తపనను పెంపొందించాలని కోల శ్రీనివాస్ గారు పిలుపునిచ్చారు.

రసంగా రెడ్డి జిల్లా (మహేశ్వరం) నవంబర్18; విద్యార్థుల్లో విద్యాపరమైన ప్రతిభను గుర్తించి, వారిని ఉన్నత లక్ష్యాల వైపు ప్రోత్సహించే ఉద్దేశంతో తెలంగాణ రక్షణ సేన ఆధ్వర్యంలో, శ్రీరామ్ గ్రూప్ సహకారంతో నేడు జెల్లుగూడ ప్రభుత్వ పాఠశాలలోఅ ప్రత్యేక ప్రోత్సాహక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గత సంవత్సరం పదో తరగతి పరీక్షల్లో విద్యా ప్రతిభను అభినందిస్తూ చెక్కును అందజేశారు.

అనంతరం ఈ సంవత్సరం పదో తరగతి పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులతో మాట్లాడి, ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని కష్టపడి చదివి అత్యుత్తమ ఫలితాలు సాధించాలని ప్రోత్సహించారు. మహేశ్వరం మండలంలోని ప్రతిభావంతులైన విద్యార్థులకు మొత్తం రూ.2 కోట్ల ప్రైజ్ మనీ అందించే లక్ష్యంతో

ఈ కార్యక్రమాన్ని తెలంగాణ రక్షణ సేన మహేశ్వరం నియోజకవర్గ ఇన్‌చార్జి కోలా శ్రీనివాస్, శ్రీరామ్ గ్రూప్ రీజినల్ మేనేజర్ సోమ శ్రీధర్, యూత్ ప్రెసిడెంట్ కంచర్ల శివారెడ్డి. మేనేజర్ శ్రీనివాస్, యూత్ ప్రెసిడెంట్ కంచర్ల శివారెడ్డి. జిల్లా అధ్యక్షులు పురం మహేందర్ రెడ్డి, డా. ఏం. స్వప్న, టిఆర్ఎస్ నాయకులు సుచరిత రెడ్డి, వినోద్,, జూలా శివ యాదవ్, నర్సింలు , మరియు ఇతర పార్టీ నాయకులు, కార్యకర్తల సమన్వయంతో నిర్వహించారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉప ప్రధానోపాధ్యాయులు ఈ కార్యక్రమం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, విద్యార్థులను గుర్తించి ప్రోత్సహించడం అభినందనీయమని పేర్కొన్నారు. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంతో పాటు, మరింత మెరుగైన ఫలితాలు సాధించేందుకు స్ఫూర్తినిస్తాయని తెలిపారు. విద్యార్థుల ప్రతిభను గుర్తించడం, వారి కృషికి తగిన ప్రోత్సాహం అందించడం, గ్రామీణ ప్రాంతాల్లో విద్యా అభివృద్ధికి తోడ్పడటమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని నిర్వాహకులు పేర్కొన్నారు. తెలంగాణ రక్షణ సేనప్రతిభకు గుర్తింపు -- విద్యకు ప్రోత్సాహం -- భవిష్యత్తుకు భరోసా.

బాటసారులకు దాహం తీర్చని చేతి పంపు కథనంపై ప్రజాబలం వార్తకు స్పందించిన అధికారులు





ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి నవంబర్ 18ఏటూరు నాగారం : ఏటూరు నాగారం మండల కేంద్రంలోని క్రాస్ రోడ్ లో గ్రామ పంచాయతీ నుంచి ఏర్పాటు చేసిన చేతిపంపు నిరుపయోగంగా మారడంతో తుపాకులగూడెం బాటసారిలకు క్రాస్ రోడ్ నివాసకుల కు దాహం తీర్చే చేతి పంపు పనిచేయకపోవడంతో తాగునీరు అందక బాటసారులు గ్రామస్తులు చాలా ఇబ్బందులకు గురి కావలసిన పరిస్థితినీ చవిచూసింది దీనితో ప్రజాబలం పేపర్లో ప్రచురించిన వార్తకు స్పందించిన ఏటూరునాగారం గ్రామ కార్యదర్శి వార్డ్ మెం బర్ చొరువ తో మళ్ళీ పనిచేస్తున్న చేతి పంపు దీనితో బాటసారులు గ్రామస్తులు కార్యదర్శికి వార్డ్ మెంబర్ కి కృతజ్ఞతలు తెలియజేశారు

భవన్ న్యూ సైన్స్ కాలేజ్ లోగణితంలో ఏఐ పాత్ర" అనే అంశముతో "నెంబర్ కార్నివాల్





హైదరాబాద్, నవంబర్ 18, హైదరాబాద్ : నారాయణగూడలోని భవన్ న్యూ సైన్స్ కాలేజ్ ఆడిటోరియంలో " గణితంలో ఏఐ పాత్ర" అనే అంశముతో "నెంబర్ కార్నివాల్ 2k26"ను నిర్వహించింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, అధ్యాపక బృందం ఉత్సాహంగా పాల్గొన్నారు.గణితశాస్త్రంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ యొక్క పెరుగుతున్న ప్రాముఖ్యతను, ఆధునిక విద్య, సమస్య పరిష్కారం, పరిశోధన మరియు సాంకేతిక ఆవిష్కరణలపై దాని పరివర్తనాత్మక ప్రభావాన్ని ఈ కార్యక్రమం హైలైట్ చేయడమే లక్ష్యంగా పెట్టుకుంది. సాంకేతికత, సృజనాత్మకత, జట్టుకృషి మరియు ఆరోగ్యకరమైన పోటీ ద్వారా గణిత భావనలను అన్వేషించడానికి ఇది విద్యార్థులకు ఒక ఆసక్తికరమైన వేదికను అందించింది.ఈ కార్యక్రమానికి భవన్ న్యూ సైన్స్ కాలేజ్ ఛైర్మన్ డా. ఎస్. జై కిషన్, ప్రిన్సిపాల్ డా. పి. కృష్ణారావు, ముఖ్య అతిథిగా ప్రొఫెసర్ ఐ. జి. శ్యామ్ సుందర్, మరియు గౌరవ అతిథిగా డా. టి. శ్రీలత హాజరయ్యారు.

సభను ఉద్దేశించి మాట్లాడుతూ, ఛైర్మన్ డా. ఎస్. జై కిషన్, విభాగం యొక్క చొరవను ప్రశంసించారు. విద్యార్థులలో శాస్త్రీయ ఆలోచనా విధానం, సృజనాత్మకత మరియు అభ్యాసం పట్ల అభిరుచిని పెంపొందించే వినూత్న విద్యా కార్యకలాపాలను నిర్వహించడం యొక్క ప్రాముఖ్యతను ఆయన నొక్కి చెప్పారు.

ప్రిన్సిపాల్ డా. పి. కృష్ణారావు, సాంకేతిక పురోగతిలో గణితం యొక్క కీలక పాత్రను ప్రముఖంగా ప్రస్తావిస్తూ, విద్యార్థులు తమ జ్ఞానాన్ని పెంపొందించుకోవడానికి మరియు భవిష్యత్ అవకాశాలకు సిద్ధం కావడానికి, అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలను, ముఖ్యంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌ను స్వీకరించాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పారు.

ప్రొఫెసర్ ఐ. జి. శ్యామ్ సుందర్ మరియు డా. టి. శ్రీలత అందించిన విజ్ఞానదాయకమైన అతిథి ఉపన్యాసాలు ఈ కార్యక్రమానికి ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. గణితంలో ఏఐ యొక్క పెరుగుతున్న అనువర్తనాలు మరియు విద్య, పరిశోధన మరియు సమాజంపై దాని ప్రభావం గురించి వక్తలు తమ విలువైన దృక్కోణాలను పంచుకున్నారు. వారి ప్రసంగాలు గణితం మరియు ఆధునిక సాంకేతికత మధ్య ఉన్న అంతర్విభాగ సంబంధాన్ని అన్వేషించడానికి విద్యార్థులను ప్రేరేపించాయి.

ఈ కార్నివాల్లో ఛాలెంజ్ జోన్ కింద అనేక ఉత్తేజకరమైన మరియు మేధోపరంగా ప్రేరేపించే పోటీలు జరిగాయి. వీటిలో పీపీటీ ప్రజెంటేషన్లు, ఏఐ బ్యాటిల్, బ్లిట్జ్ మ్యాథ్స్, మ్యాథ్స్ ఫేస్-ఆఫ్ మరియు వివిధ సరదా గణిత కార్యకలాపాలు ఉన్నాయి. ఈ కార్యక్రమాలు విద్యార్థులకు వారి గణిత ప్రజ్ఞ, సాంకేతిక అవగాహన, సృజనాత్మకత, సమస్య పరిష్కార సామర్థ్యాలు మరియు శీఘ్ర ఆలోచనా నైపుణ్యాలను ప్రదర్శించడానికి ఒక అవకాశాన్ని అందించాయి.ఈ కార్యక్రమం విద్యాభ్యాసాన్ని వినోదంతో విజయవంతంగా మేళవించి, గణితాన్ని మరింత ఇంటరాక్టివ్గా, ఆసక్తికరంగా మరియు ఆనందదాయకంగా మార్చింది. ఇది విద్యార్థులను సాంప్రదాయ తరగతి గది అభ్యాసానికి అతీతంగా వెళ్ళడానికి మరియు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ యుగంలో గణితం యొక్క విస్తరిస్తున్న పాత్రను గుర్తించడానికి కూడా ప్రోత్సహించింది.ఈ కార్యక్రమం ఘనవిజయం సాధించడానికి తమ అమూల్యమైన మద్దతు మరియు సహకారం అందించిన చైర్మన్, ప్రిన్సిపాల్, ముఖ్య అతిథి, గౌరవ అతిథి, అధ్యాపక బృందం, (శ్రీమతి బి. అలఖ్య, శ్రీమతి మెహ్రోజ్ సుల్తానా, శ్రీమతి జి. అరుణ, కుమారి డి. నవ్య) మరియు విద్యార్థి భాగస్వాములకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుతూ ధన్యవాదాలతో ముగిసింది.నెంబర్ కార్నివాల్ 2k26 వంటి కార్యక్రమాల ద్వారా, భవన్'స్ న్యూ సైన్స్ కాలేజ్ అనుభవపూర్వక అభ్యాసం, సాంకేతిక అవగాహన, ఆవిష్కరణ మరియు విద్యా నైపుణ్యం పట్ల తన నిబద్ధతను పునరుద్ఘాటిస్తూనే ఉంది.

ఏటూరు నాగారం నుండి తుపాకులగూడెం బీటి రోడ్డుకు మోక్షం ఎప్పుడు నిరుపయోగంగా మారిన తుపాకులగూడెం రోడ్డు





ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి నవంబర్ 18ఏటూరు నాగారం : ఏటూరు నాగారం మండల కేంద్రంలో 2018 నాడు 3 75 కోట్ల రూపాయలతో ఏటూరునాగారం నుండి తుపాకులగూడెం వరకు 40 కిలోమీటర్ల దూరం వరకు బీటీ రోడ్డు ఏర్పాటు చేయడం జరిగింది దీనిని 2020 వరకు పూర్తి చేసి ప్రయాణానికి ముహూర్తం ఏర్పాటు చేశారు అనివార్య కారణాల వలన ఈ రోడ్డును తాత్కాలికంగా నిలిపివేశారు దీనితో రోడ్డు ప్రయాణానికి సహకరించక పోవ డంతో రోడ్డుపై చెట్లు పెద్ద ఎత్తున పెరిగి రోడ్డును కమ్మివేశాయి దీనితో తుపాకులగూడెం నుంచి వచ్చే వాహనదారులు ఆర్టీసీ బస్సులు క్రాస్ రోడ్డు మీద నుంచి తిరిగి వెళ్లవలసిన పరిస్థితి కనబడుతుంది దీనితో చాలా దూరం ప్ర యాణం చేయవలసిన వస్తుంది కావున మంత్రి సీతక్క చొరువ తీసుకొని మరల ఈ రోడ్డును పునఃప్రారంభం చేయాలని కోరుతున్నారు

భారత్ వ్యతిరేక ప్రచారానికి రాహుల్‌గాంధీ నాయకత్వం



న్యూఢిల్లీ: భారత్ వ్యతిరేక ప్రచారానికి కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ నాయకత్వం వహిస్తున్నారని బీజేపీ ఆరోపించింది. కొలంబియా యూనివర్సి టీలో దేశ ఆర్థిక వ్యవస్థపై రాహుల్ చేసిన వ్యాఖ్యలపై మండిపడింది. ప్రపంచ దేశాలు భారత్‌ను అత్యంత వేగంగా అభివృద్ధి చెందు తున్న ఆర్థిక వ్యవస్థగా గుర్తిస్తుంటే, రాహుల్ మాత్రం భారత్‌పై విష ప్రచారం చేస్తున్నారని బీజేపీ నేత ఆశిశ్ ఉషా అగర్వాల్ దుయ్యబ ట్టారు. ఈ మేరకు ఎక్స్? వేదికగా ఆయన రాహుల్‌పై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించా రు."రాహుల్ గాంధీ విదేశాలకు వెళ్లిన ప్రతిసారీ తప్పుడు ప్రకటనలు చేస్తారు. అతని ఉద్దేశం ఒక్కటే. భారతదేశ ప్రగతిని దెబ్బతీయడం, అలాగే అంతర్జాతీయంగా దేశ ప్రతిష్టను బలహీనపరచడం. అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థల్లో భారత్? ఒకటన్న విషయాన్ని ప్రపంచం గుర్తిస్తుండగా, రాహుల్ గాంధీ మాత్రం విదేశీ గడ్డపై దేశాన్ని 'ఆర్థిక విపత్తు'గా చిత్రీకరించడంలో నిమగ్నమై ఉన్నారు. , వంటి సంస్థలు ఈ ఏడాది ఆర్థిక సంవత్సరానికి దేశ వృద్ధి రేటును 7 నుంచి 7.1 శాతంగా అంచనా వేశాయి. ప్రపంచ ఆర్థిక అనిశ్చితిలోనూ గోల్డ్‌మన్ శాక్స్ దేశ జీడీపీ వృద్ధిని 6.9 శాతంగా అంచనా వేసింది. మౌలిక సదుపాయాలు, డిజిటల్ పరివర్తన రంగాల్లో భారత్ దూసుకుపోతుంటే, విదేశీ గడ్డపై రాహుల్ ఎందుకు ప్రతికూల ప్రచారం చేస్తున్నారు."– ఆశిశ్ ఉషా అగర్వాల్, బీజేపీ నేతఆ ఉద్దేశంతోనే రాహుల్ ఈ వ్యాఖ్య లు చేశారు!మరోవైపు, అంతర్జాతీయ వేదికలపై దేశాన్ని అప్రతిష్టపాలు చేసే ఉద్దేశంతోనే రాహుల్ ఈ వ్యాఖ్యలు చేశారని బీజేపీ జాతీయ అధికార ప్రతినిధి గౌరవ్ భాటియా అన్నారు. రాహుల్ గాంధీని 'భారతదేశపు మీర్ జాఫర్' అని అభివర్ణిస్తూ, ఆయన వ్యాఖ్యలు విద్వేష పూరితమైనవని భాటియా పేర్కొన్నారు. రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉంటూ జాతీయ ప్రయోజనాలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తు న్నారని ఆయన ఆరోపించారు.' విదేశాలకు వెళ్లడం రాహుల్‌కు ఒక అలవాటుగా మారింది' పార్లమెంట్ శీతాకాల సమావేశాలకు ముందు రాహుల్ గాంధీ విదేశాలకు వెళ్లడం ఒక సమావేశాలు జరగనున్న నేపథ్యంలో ఆయన అమెరికా పర్యటనకు వెళ్లారని గౌరవ్ భాటియా ఎత్తిచూపారు. విదేశీ శక్తుల నుంచి సలహాలు, సూచనలు తీసుకోవడానికే ఆయన అక్కడికి వెళ్తున్నారా అని ప్రశ్నించారు. గతంలో జార్జ్ సోరోస్, ఇల్హాన్ ఒమర్ వంటి వారితో రాహుల్ గాంధీ జరిపిన భేటీలను ప్రస్తావిస్తూ, భారతదేశాన్ని బలహీనపరిచేందుకు ఆయన ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. స్థిరంగా ఉన్న కేంద్ర ప్రభుత్వాన్ని అస్థిరపరిచే ఉద్దేశంతో రాహుల్ గాంధీ పదేపదే ఇలాంటి తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని, ఆయన ఒక 'హ్యాబిట్యువల్ అఫెండర్' అని భాటియా వ్యాఖ్యానించారు.భారత వ్యతిరేక ప్రచారానికి నాయకుడిగా రాహుల్ గాంధీ : ప్రదీప్ భండారిఇటీవల హైదరాబాద్‌లో జరిగిన భారత్ సదస్సు సందర్భంగా భారత ప్రజాస్వామ్యంపై విదేశీయులతో విమర్శలు చేయించారని బీజేపీ అధికార ప్రతినిధి ప్రదీప్ భండారి ఆరోపించారు. ప్రతిపక్ష నాయకుడిగా ఆయన ప్రవర్తనను ప్రశ్నించారు. భారతదేశ ప్రగతి, భారత ప్రజాస్వామ్యం పట్ల రాహుల్ గాంధీకి ఉన్న ద్వేషం, ఆయన విదేశాలకు వెళ్లిన ప్రతిసారీ భారత్? గురించి చెడుగా మాట్లాడేలా చేస్తుందని విమర్శించారు. అదే సమయంలో ప్రధాని మోదీ గురించి ప్రస్తావిస్తూ, ప్రధాని తన అధికారిక విదేశీ పర్యటనల సమయంలో జాతీయ ప్రయోజనాలను కాపాడతారని భండారీ అన్నారు.'రాహుల్? గాంధీ ధర్డ్?క్లాస్? రాజకీయాలకు పాల్పడుతున్నారు'విదేశీ గడ్డపై రాహుల్? గాంధీ ధర్డ్?క్లాస్? రాజకీయాలకు పాల్పడుతున్నారని బీజేపీ నాయకుడు సి.ఆర్. కేశవన్? ఆరోపించారు. అలాగే, భారత్? పట్ల ప్రధాని మోదీకి, రాహుల్? గాంధీ ఉన్న వ్యత్యాసాన్ని ఆయన ఎత్తిచూపారు. "క్వాడ్ సదస్సు సందర్భంగా నేలపై మనచూసినప్పుడు ప్రధాని మోదీ దానిని గౌరవంగా చేతిలోకి తీసుకున్నారు. మరోవైపు, తాను స్వయంగా ఎంపిక చేసుకున్న విదేశీ ప్రతినిధులు భారత ప్రజాస్వామ్యాన్ని దూషించినప్పుడు రాహుల్ గాంధీ చప్పట్లు కొట్టి, కేరింతలు కొడతారు" అని కేశవన్? వ్యాఖ్యానించారు.

ఘనంగా అయ్యప్ప స్వామి పడిపూజ కార్యక్రమం



హైదరాబాద్ నవంబర్ 18 : నాంపల్లిలోని స్వామి దయానంద నగర్ లో టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీనివాస్ గౌడ్ నిర్వహించిన అయ్యప్ప స్వామి పడిపూజ కార్యక్రమం ఘనంగా జరిగింది ఈ కార్యక్రమంలో ఖైరతాబాద్ డిసిసి కార్యదర్శి ఎస్ ధనరాజ్ తోపాటు పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

మైత్రి ఫెర్టిలిటీ కేంద్రంలో తనిఖీలు



- అల్ట్రాసౌండ్ స్కానింగ్ మెషిన్ సీజ్
- షోకాజ్ నోటీసులు జారీ
- మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. ఆనంద్

మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి ప్రజాబలం నవంబర్ 18: మైత్రి ఫెర్టిలిటీ కేంద్రంపై అందిన ఫిర్యాదు మేరకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె. ఆనంద్ ఆధ్వర్యంలో వైద్యశాఖ అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో పలు నిబంధనల ఉల్లంఘనలు గుర్తించినట్లు అధికారులు వెల్లడించారు.కేంద్రంలో వైద్య సేవల ధరల వివరాలు, వైద్యుల విద్యార్హతలను సక్రమంగా ప్రదర్శించకపోవడం, సిబ్బంది వివరాల్లో వ్యత్యాసాలు, వైద్యుల అర్హతలకు సంబంధించి అనుమానాలు, సహాయక పునరుత్పత్తి చికిత్సలకు సంబంధించిన రికార్డుల నిర్వహణలో లోపాలను గుర్తించారు.
అలాగే అల్ట్రాసౌండ్ స్కానింగ్ రికార్డుల్లో వ్యత్యాసాలు గుర్తించారు. పీసీపీఎన్డీటీ చట్ట ఉల్లంఘనలకు సంబంధించిన అనుమానాల నేపథ్యంలో అల్ట్రాసౌండ్ స్కానింగ్ యంత్రాన్ని సీజ్ చేసి, కేంద్రానికి షోకాజ్ నోటీసులు జారీ చేశారు. తదుపరి చర్యల నిమిత్తం ఉన్నతాధికారులకు నివేదిక సమర్పించనున్నట్లు తెలిపారు.ఈ తనిఖీల్లో ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ గీత ప్రసాద్, జిల్లా నిఘా అధికారి డాక్టర్ నాగరాజ్, గైనకాలజిస్ట్ డాక్టర్ స్వర్ణలత, వైద్యాధికారి డాక్టర్ ఇర్షాద్ అహ్మద్ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌కు అఖిలేశ్ యాదవ్ షాకిచ్చారా.. కేవలం 24 సీట్లే ఇస్తామంటూ ఆఫర్..



ఉత్తరప్రదేశ్ :అసెంబ్లీ ఎన్నికలకు సమయం దగ్గర పడుతుండడంతో ఇండియా కూటమిలో చర్చలు వేడెక్కుతున్నాయి. ముఖ్యంగా సమాజ్‌వాదీ పార్టీ (ఎస్పీ), కాంగ్రెస్ మధ్య సీట్ల పంపకాల వ్యవహారం ఆసక్తికరంగా మారింది. 2027 అసెంబ్లీ ఎన్నికల్లో తమకు 181 స్థానాలు కేటాయించాలని కాంగ్రెస్ కోరుతుండగా.. అఖిలేశ్ యాదవ్ నేతృత్వంలోని సమాజ్‌వాదీ పార్టీ మాత్రం కేవలం 24 స్థానాలే ఇచ్చేందుకు సిద్ధమవుతున్నట్లు సమాచారం. దీంతో ఇరు పార్టీల మధ్య సీట్ల సర్దుబాటు అంత సులభంగా సాగేలా కనిపించడం లేదు
2022 ఉత్తరప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులు 20 వేలకుపైగా ఓట్లు సాధించిన నియోజకవర్గాలను ప్రాతిపదికగా తీసుకుని ఎస్పీ ఈ ప్రతిపాదన సిద్ధం చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇలాంటి స్థానాలు 21 ఉండగా.. మరో మూడు నియోజకవర్గాల్లో కాంగ్రెస్ అభ్యర్థులు 20 వేల ఓట్లకు చేరువగా వచ్చారు. దీంతో 24 స్థానాలతో చర్చలు ప్రారంభించాలని ఎస్పీ భావిస్తోందని తెలుస్తోంది. సీట్ల పంపకాల కోసం సమాజ్‌వాదీ పార్టీ ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేయనుంది. నవంబర్ 23, 24, 25 తేదీల్లో కాంగ్రెస్ నేతలతో ఈ బృందం ఢిల్లీలో చర్చలు జరిపే అవకాశముందని ఎస్పీ ఎంపీ రాజీవ్ రాయ్ తెలిపారు మరోవైపు కాంగ్రెస్ కూడా ప్రియాంక గాంధీ వాద్రా, కేసీ వేణుగోపాల్ సహా ఐదుగురు సభ్యులతో కూడిన కమిటీని ఏర్పాటు చేసింది ఈ కమిటీ సీట్ల పంపకాలపై ఎస్పీతో చర్చించనుంది. 403 అసెంబ్లీ స్థానాలున్న ఉత్తరప్రదేశ్‌లో తమకు 181 సీట్లు కేటాయించాలని కాంగ్రెస్ ఇప్పటికే ఎస్పీకి జాబితా సమర్పించినట్లు వార్తలు వచ్చాయి. 2022 ఎన్నికల్లో కాంగ్రెస్ ఒంటరిగా పోటీ చేసి కేవలం రెండు స్థానాల్లో మాత్రమే విజయం సాధించింది. మరోవైపు సమాజ్‌వాదీ పార్టీ 111 స్థానాలను గెలుచుకుంది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్‌కు ఎక్కువ సీట్లు కేటాయిస్తే మొదటికే మోసం వస్తుందని ఎస్పీ నేతలు భావిస్తున్నారు.

కశ్మీర్‌లో మళ్లీ ఎన్‌కౌంటర్.. ఉగ్రవాదులు, భద్రతా బలగాల మధ్య ఎదురుకాల్పులు..



జమ్మూకశ్మీర్: జమ్మూకశ్మీర్‌లో మరోసారి ఉగ్రవాదులు, భద్రతా బలగాల మధ్య ఎదురుకాల్పులు చోటుచేసుకున్నాయి. కుల్గాం జిల్లాలో బుధవారం ఉదయం ఉగ్రవాదులకు, జమ్మూకశ్మీర్ పోలీసులు, ఇతర భద్రతా బలగాల సంయుక్త బృందానికి మధ్య కాల్పులు ప్రారంభమయ్యాయి. ఈ విషయాన్ని కశ్మీర్ జోన్ పోలీసులు 'ఎక్స్' ద్వారా వెల్లడించారు. కుల్గాంలో ఉగ్రవాదులు, భద్రతా బలగాల సంయుక్త బృందం మధ్య ఎదురుకాల్పులు ప్రారంభమైనట్లు పోలీసులు పేర్కొన్నారు. ఈ ప్రాంతంలో ఉగ్రవాదుల కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. నవంబరు 11న కుల్గాంలోని అఖ్రాన్ ప్రాంతంలో సీఆర్‌పీఎఫ్ సిబ్బందిపై ఉగ్రవాదులు కాల్పులు జరిపిన ఘటన కలకలం రేపింది. ఈ దాడిలో ముగ్గురు సీఆర్‌పీఎఫ్ సిబ్బంది గాయపడ్డారు. ఈ ఘటనకు సంబంధించి భద్రతా సంస్థలు దర్యాప్తు చేపట్టాయి. ఈ దాడిలో లష్కరే తోయిబా కమాండర్ లతీఫ్ భట్‌తో పాటు ఉమర్ నిసార్ దార్ పాల్గొన్నట్లు పోలీసులు గుర్తించారు. నవంబర్ 10న వీరిద్దరూ మిర్ బజార్, అఖ్రాన్, హబ్లిష్, కిలామ్ ప్రాంతాల్లో సంచరిస్తూ భద్రతా బలగాల కదలికలను పరిశీలించినట్లు సీసీటీవీ దృశ్యాల ద్వారా బయటపడింది (సోమవారం భద్రతా బలగాలు లారూ బైపాస్ ప్రాంతంలో చేపట్టిన ఆపరేషన్ సందర్భంగా ఉమర్ నిసార్ దార్ హతమయ్యాడ). అతడితో పాటు ఉన్న లతీఫ్ భట్ తప్పించుకున్నాడు. అప్పటి నుంచి లతీఫ్ భట్ కోసం భద్రతా బలగాలు విస్తృతంగా గాలింపు చర్యలు చేపట్టాయి. ఈ క్రమంలో బుధవారం తెల్లవారుజామున మరోసారి ఉగ్రవాదుల కదలికలను గుర్తించడంతో ఎదురుకాల్పులు ప్రారంభమయ్యాయి. ప్రస్తుతం కుల్గాం ప్రాంతంలో ఆపరేషన్ కొనసాగుతోంది. కాల్పులకు సంబంధించిన పూర్తి వివరాలు వెలువడాల్సి ఉంది.

జనగణన పోర్టల్‌లో 287 ఇతర మతాలు

న్యూఢిల్లీ: జనగణనలో భాగంగా ఏర్పాటు చేసిన స్వీయగణన(సెల్ఫ్ ఎన్యూమరేషన్) పోర్టల్‌లో మతం కాలమ్ వివాదాస్పదమైంది. 'ఇతరులు' విభాగం కింద 287కి పైగా అప్షన్లతో డ్రాప్‌డౌన్ జాబితా కనిపించింది. ఇస్కాన్, రామకృష్ణ పరమహంస, శ్రీరామ్, శ్రీకృష్ణ, తిరుపతి బాలాజీ, బసవేశ్వర, రాందేవ్, తాంత్రిక్, యోగి వంటి పేర్లను 'ఇతర మతాలు'గా చూపించారు. షియా, సున్నీ, మెథడిస్ట్, పెంటెకోస్టల్, ఖల్సా, సర్నా, బిష్ణోయ్ కూడా ఈ జాబితాలో ఉన్నాయి. ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్, గోవా, పంజాబ్ రాష్ట్రాల కోసం సోమవారం సెల్ఫ్ ఎన్యూమరేషన్ పోర్టల్ అందుబాటులోకి వచ్చింది. 287 ఆప్షన్లపై మీడియా కేంద్ర హోంశాఖను వివరణ కోరడంతో అదే రోజు డ్రాప్‌డౌన్ మెనూను పోర్టల్ నుంచి తొలగించారు. గత జనగణనల మాదిరిగానే ఈసారి కూడా మతం కాలమ్‌లో 7కేటగిరీలు ఉన్నాయి. హిందూ, ముస్లిం, క్రైస్తవ, సిక్కు, బౌద్ధం, జైనం, ఇతరులు. ఇతరులు కింద ఇన్ని ఉప ఆప్షన్లు ఇవ్వడం ఇదే తొలిసారి.

త్రిపురలో బీఎస్ఎఫ్ జవాన్లపై దాడి.. సీఎం మాణిక్ సాహా ఆగ్రహం



త్రిపుర :గర్ పరిధిలోని ఆశబరిలో సోమవారం ఉదయం ఈ దాడి జరిగింది. దాడిలో గాయపడిన జవాన్ల వద్ద నుంచి స్మగ్లర్లు తుపాకులను లాక్కునేందుకు ప్రయత్నించారు. అంతేకాకుండా ప్రభుత్వ వాహనాన్ని కూడా ధ్వంసం చేశారు. దీంతో ఆ ప్రాంతంలో కొద్దిసేపుఉద్రిక్తత నెలకొంది. జవాన్లపై జరిగిన దాడిని త్రిపుర ముఖ్యమంత్రి మాణిక్ సాహా ఎక్స్‌లో తీవ్రంగా ఖండించారు. దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆయన ఆదేశించారు. దేశ భద్రత కోసం పనిచేస్తున్న జవాన్లపై దాడి ఏమాత్రం సహించరానిదని ఆయన పేర్కొన్నారు. హింసాత్మక ఘటనలపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

ఫిలిప్పీన్స్ పర్యటన వేళ.. ప్రపంచ నేతలకు మోదీ అపురూప బహుమతులు



ఫిలిప్పీన్స్:రెండు ప్రాంతీయ శిఖరాగ్ర సదస్సుల్లో పాల్గొనేందుకు ఫిలిప్పీన్స్‌లోని మనీలాకు ప్రధాని నరేంద్ర మోదీ చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆయన పలువురు దేశాధినేతలకు కొన్ని బహుమతులను ఆత్మీయంగా ఇచ్చారు. భారతీయ హస్తకళను, వస్త్ర సంప్రదాయాన్ని, సంస్కృతిక వారసత్వాన్ని అణువణువులోనూ ప్రదర్శించే, ప్రతిబింబించే వస్తువులను బహూకరించారు. మోదీ ఇచ్చిన కానుకలను ఆ నాయకులు ఆనందంగా స్వీకరించారు. రాజస్థాన్‌లో సుప్రసిద్ధమైన గోల్డెన్ పిచ్వాయ్ పెయింటింగ్‌ను అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌నకు ప్రధాని బహూకరించారు. ఫిలిప్పీన్స్ అధ్యక్షుడు ఫెర్డినాండ్ మార్కోస్ జూనియర్‌కు సంప్రదాయమైన కశ్మీరీ పట్టు తివాచీ ఇచ్చారు. ఇండోనేషియా అధ్యక్షుడు ప్రబోవో సుబియాంటోకు చోళ కాంస్య శిల్పాన్ని అందించారు. ధోక్రా కళాత్మక పదవను కంబోడియా ప్రధానమంత్రి హున్ మానెట్‌కు, బిద్రీవేర్ కళారూపాలను మయన్మార్ అధ్యక్షుడు మిన్ ఆంగ్ హ్లైంగ్‌కు, రాయల్ బ్లూ బనారసి పట్టు శాలువాను జపాన్ ప్రధాన మంత్రి సనాయే తకైచికి, జైపూర్ నీలిరంగు మట్టిపాత్ర కళాఖండాన్ని ఆస్ట్రేలియా ప్రధాన మంత్రి ఆంథోనీ అల్బనీస్‌కు బహూకరించారు. రాజస్థాన్, కశ్మీర్, తమిళనాడు, కర్ణాటక, ఉత్తర్‌ప్రదేశ్ రాష్ట్రాల్లో ఇవి ప్రాచుర్యం పొందాయి.ముచ్చటగొలిపే గోల్డెన్ పిచ్వాయ్ పెయింటింగ్రాజస్థాన్‌లో పేరు గాంచిన గోల్డెన్ పిచ్వాయ్ పెయింటింగ్‌ను ట్రంప్‌నకు మోదీ కానుకగా ఇచ్చారు. ఇది సంప్రదాయమైన వస్త్ర చిత్రకళ. దీనిలోని రంగులు, హంగులు ముచ్చటగొలిపేలా ఉంటాయి. ఈ కళాకృతిలోని బంగారు పూత ప్రత్యేమైన ఆకర్షణగా నిలుస్తుంది.మెరుపు, మృదువుల కలయిక.. కశ్మీరీ తివాచప్రసిద్ధ కశ్మీరీ తివాచీని ఫిలిప్పీన్స్ అధ్యక్షుడు ఫెర్డినాండ్ మార్కోస్.. మోదీ నుంచి స్వీకరించారు. చేతితో అల్లిన ఈ పట్టు తివాచీ మెరుపు, మృదువుల కలయిక. సాధారణంగా దీన్ని తయారు చేయడానికి కళా నిపుణులకు సంవత్సరాల కాలం పడుతుంది.శిల్పకళకు ప్రతిబింబం.. చోళ కాంస్యం..భారతీయ శిల్పకళను చోళుల కాలం నాటి కాంస్య శిల్పం ప్రతిబింబిస్తుంది. దీన్ని ఇండోనేషియా అధ్యక్షుడు ప్రబోవో సుబియాంటోకు ప్రధాని అందించారు. ఈ కళారూపం దక్షిణ భారతదేశంలోని చోళ రాజవంశం పాలనలో 9, 13 శతాబ్దాల మధ్య విలసిల్లింది.స్వచ్ఛతకు, శ్రేయస్సుకు, ఆతిథ్యానికి ప్రతీక.. ధోక్రా కళాత్మక పదవధోక్రా కళాత్మక పదవను కంబోడియా ప్రధానమంత్రి హున్ మానెట్‌కు మోదీ ఇచ్చారు. దీన్ని పూలతో సుందరంగా అలంకరిస్తారు. ఈ పదవ స్వచ్ఛతకు, శ్రేయస్సుకు ప్రతీకలోహ కళాకృతి.. బిద్రీవేర్బిద్రీవేర్ అంటే జింక్, రాగి మిశ్రమంతో తయారు చేసిన లోహ కళాకృతి. దీన్ని మయన్మార్ అధ్యక్షుడు మిన్ ఆంగ్ హ్లైంగ్‌కు మోదీ బహూకరించారు.శ్రేష్ఠమైన పట్టు.. బనారసబనారస్ పట్టు శతాబ్దాల నాటి కళకు ప్రతిరూపం. జపాన్ ప్రధాన మంత్రి సనాయే తకైచికి బనారస్ పట్టు శాలువాను మోదీ అందించారు.

అక్షయ నవమి రోజు ఈ మూడు చెట్లను పూజిస్తే- సంతానం గ్యారెంటీ!



పరమ పవిత్రమైన కార్తిక మాసంలో ప్రతి రోజు పండుగే! ప్రతి తిథి విశిష్టమైనదే! ఈ మాసంలో చేసే చిన్న పుణ్య కార్యం కూడా అక్షయమైన ఫలాన్ని అందిస్తుంది. విశేషించి కొన్ని పురాణ ప్రాశస్త్యం ఉన్న తిథుల్లో ఆచరించే ప్రత్యేక పూజలు సర్వ సంపదలు, సకల శుభాలు ప్రసాదిస్తాయని అంటారు. ఈ క్రమంలో కార్తిక మాసంలో జరుపుకునే మరో విశేషమైన పర్వదినం గురించి తెలుసుకుందాం.

అక్షయ నవమికార్తిక మాసం శుక్ల పక్షంలో వచ్చే నవమిని అక్షయ నవమిగా జరుపుకుంటాం. ఈ ఏడాది నవంబర్ 18, బుధవారం కార్తిక శుద్ధ నవమి సందర్భంగా అక్షయ నవమి పర్వదినాన్ని ఈ రోజునే జరుపుకోవాలని పండితులు చెబుతున్నారు. సనాతన హిందూ ధర్మంలో ఎంతో పవిత్రమైన ఈ పండుగ రోజు జగద్ధాత్రిని పూజతో పాటు, శ్రీమన్నారాయణుని, ఉసిరిక చెట్టును పూజించడం సంప్రదాయం. ఈ సందర్భంగా అసలు అక్షయ నవమికి పురాణ పరంగా ఉన్న ప్రాశస్త్యాన్ని తెలుసుకుందాం.

సత్యయుగాది

పూర్వం లోకకల్యాణం కోసం శ్రీ మహా విష్ణువు కార్తిక శుద్ధ అష్టమి రోజు కూష్మాండుడు అనే రాక్షసుడ్ని సంహరించినట్లుగా స్కంద పురాణంలో వివరించి ఉంది. అలాగే కృత యుగం ఆరంభమైనది కూడా ఈ రోజు నుంచే అని పురాణాల ద్వారా తెలుస్తోంది. ఈ రెండు సందర్భాలను పురస్కరించుకుని కార్తిక శుద్ధ నవమిని పర్వదినంగా జరుపుకోవడం సంప్రదాయంగా మారింది. కృత యుగ ఆరంభానికి సంకేతంగా ఈ రోజును 'సత్యయుగాది'గా పేర్కొంటారు.జగద్ధాత్రి పూజఅక్షయ నవమి రోజు జగద్ధాత్రి పూజ చేయాలి. ఈ రోజున లక్ష్మీనారాయణులను విశేషంగా పూజించాలి. జగద్ధాత్రి పూజ అంటే మూడు దేవతా వృక్షాల పూజ అని అర్థం. ఈ రోజు శ్రీ లక్ష్మీనారాయణుల సమక్షంలో రావి, ఉసిరి, తులసి మొక్కలను పూజించడం సంప్రదాయం. ముందుగా శ్రీ లక్ష్మీనారాయణుల సమక్షంలో ఆవునేతితో దీపారాధన చేయాలి. తరువాత రావి, ఉసిరి, తులసి మొక్కలను పసుపుకుంకుమలతో, అక్షింతలతో పూజించాలి. శ్రీ విష్ణు సహస్రనామ పారాయణ చేయాలి.

ఈ స్తోత్రాలు పఠించాలి

జగద్ధాత్రి పూజ సందర్భంగా ఈ రోజు శ్రీ లక్ష్మీనారాయణుల సన్నిధిలో, రావి, ఉసిరి, తులసి మొక్కలను పూజించిన అనంతరం విష్ణు విజయ స్తోత్రం, కనకధారా స్తోత్రం, దుర్గా స్తోత్రం, శ్రీలక్ష్మి అష్టోత్తరం పఠించాలి. పూజ పూర్తయ్యాక చక్కెర పొంగలి, దద్ధోజనం, జామకాయ, కొబ్బరికాయ నివేదించాలి. చివరగా మంగళ హారతులు ఇవ్వాలి.

ప్రదక్షిణలుఈ రోజు ఉసిరి చెట్టు, రావి చెట్టు, తులసి చెట్టుకు 9 సార్లు ప్రదక్షిణలు చేయడం సత్సంప్రదాయం. అలాగే ఈ పవిత్రమైన రోజున తూర్పు దిశలో నిలబడి 'ఓం ధాత్యై నమః' అనే మంత్రాన్ని జపించాలి.

సంతాన భాగ్యం

సంతానం కోరుకునే దంపతులు అక్షయ నవమి రోజు ఉపవాసం ఉండి, జగద్ధాత్రి పూజ చేయడం వలన సత్సంతానం కలుగుతుందని పురాణాలు చెబుతున్నాయి.

ఈ దానాలు శ్రేష్ఠం

అక్షయ నవమి రోజున ఉసిరి పండ్లు, ఉన్ని వస్త్రాలు, అన్నదానం చేయడం అత్యంత శ్రేయోదాయకం. అలాగే ఈ రోజు సద్బ్రాహ్మణులకు సాలగ్రామ దానం, దీప దానం చేయడం కూడా విశేషమైన ఫలితాన్నిస్తుంది.

అక్షయ ఫలం

అక్షయం అంటే 'క్షయం' లేనిదని, అనంతమైనదని అర్థం. అక్షయ నవమి రోజు చేసే ఈ పూజ అక్షయమైన ఫలాన్నిస్తుంది. ఈ పవిత్రమైన రోజున ఈ విధంగా శ్రీ లక్ష్మీనారాయణులను, రావి, ఉసిరి, తులసి మొక్కలను భక్తిశ్రద్ధలతో పూజించిన వారికి సర్వ సంపదలు లభిస్తాయని, సకల శుభాలు చేకూరుతాయని విశ్వాసం.

వృక్షో రక్షతి రక్షితః

అక్షయ నవమి రోజు ఇంటి ఆవరణలో లేదా దేవాలయ ప్రాంగణంలో ఉసిరి, తులసి చెట్లు నాటడం వల్ల ఇంట్లో సానుకూల శక్తులకు శక్తి పెరిగి కష్టాలన్నీ తొలగిపోతాయి. అయితే వాస్తు శాస్త్రం ప్రకారం, ఉత్తర దిశలో ఈ ఉసిరి చెట్టును నాటడం వల్ల లక్ష్మీదేవి ఆశీస్సులు లభిస్తాయి. ఒకవేళ ఉత్తర దిశలో సాధ్యం కాకపోతే, తూర్పు దిశలో కూడా ఉసిరి చెట్లను నాటవచ్చు. రానున్న అక్షయ నవమి రోజు మనం కూడా లక్ష్మీనారాయణులను, రావి, ఉసిరి, తులసి మొక్కలను భక్తిశ్రద్ధలతో ఎం సకల శుభాలు పొందుదాం.

జై శ్రీమన్నారాయణ! ఓం శ్రీ మహాలక్ష్మి దేవ్యై నమః!ముఖ్య గమనిక : పైన తెలిపిన వివరాలు కొందరు నిపుణులు, వివిధ శాస్త్రాల్లో పేర్కొన్న అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే. వీటిలో అన్నిటికీ ఆధునిక శాస్త్రీయ ఆధారాలు లేకపోవచ్చుననే విషయాన్ని పాఠకులు గమనించాలి. దీన్ని ఎంతవరకు విశ్వసించాలనేది పూర్తిగా మీ వ్యక్తిగత విషయం

మండల పూజలు- ఈ సమయంలో అయ్యప్పలు పాటించాల్సిన నియమాలు ఇవే!



హరిహర క్షేత్రం శబరిమల ఇతర క్షేత్రాల వల్లే ప్రతిరోజు ఉదయం, సాయంత్రం తెరిచే సంప్రదాయం ఉండదు. శబరిమల క్షేత్ర సంప్రదాయాలని చాలా విభిన్నమైనవి, ప్రత్యేకమైనవి. ఈ క్షేత్రాన్ని దర్శించడం కూడా అందరికీ సాధ్యం కాదు. అయ్యప్ప మాల ధరించి, మండల రోజులు దీక్షాధారులై కఠిన నియమాలతో పాదచారులై పంబ నదిని దాటి, 18 మెట్లు ఎక్కిన వారికి మాత్రమే అయ్యప్పను దర్శించే అదృష్టం ఉంటుంది. అయితే శబరివ ల ఆలయం ఎప్పుడు తెరచి ఉంటుంది? ఏ రోజుల్లో అయ్యప్పను దర్శించుకోవచ్చు అనే వివరాలు ఇక్కడ తెలుసుకుందాం.

ఏడాదిలో జరిగే ముఖ్య ఉత్సవాలు

ఏడాదిలో కొన్ని ప్రత్యేకమైన రోజుల్లో మాత్రమే అయ్యప్ప స్వామి దర్శనం లభిస్తుంది. సాధారణ రోజుల్లో ఆలయం మూసి ఉంటుంది. కానీ ప్రతి మలయాళ నెలలో మొదటి 5 రోజులు పూజల నిమిత్తం ఆలయాన్ని తెరుస్తారు. ప్రతి నెల మాసపూజ సమయాల్లోనూ, విషు పర్వదినం రోజు, ఓనం పూజ, మండల పూజ, మకర విళక్కు అంటే సంక్రాంతి సందర్భంగా జరిగే జ్యోతి దర్శనం తదితర ఉత్సవాలు శబరిమలలో ఒక ఏడాదిలో జరిగే ముఖ్య ఉత్సవాలు.

మండల పూజలు

ప్రతి సంవత్సరం నవంబర్ నెలలో అంటే కార్తిక మాసంలో 41 రోజుల పాటు మండల పూజలు జరుగుతాయి. చివరి రోజు ప్రత్యేక పూజ నిర్వహిస్తారు. సాధారణంగా ఈ తేదీలు మలయాళ పంచాంగాన్ని అనుసరించి నిర్ణయిస్తారు. ఈ ఏడాది మండల పూజల కోసం ఆలయం నవంబర్ 16న తెరచుకోనుంది. మండల మాసం నవంబర్ 17న ప్రారంభమై డిసెంబర్ 27 వరకు కొనసాగుతుందని ఆలయ అధికారులు వెల్లడించారు. మండల పూజ మహోత్సవానికి ముందుగా ట్రావెన్‌కోర్ రాజవంశీయులు స్వామివారికి బంగారు ఆభరణాన్ని తయారు చేయిస్తారు. మండల పూజ ప్రారంభం రోజు ఈ ఆభరణాన్ని స్వామివారికి అలంకరించడం అనాదిగా వస్తున్న సంప్రదాయం.

మండల పూజ విశేషాలు

శబరిమలకు అయ్యప్పమాల ధరించి, దీక్షాధారులై వెళ్లే భక్తులు మండలం పాటు దీక్ష వహిస్తారు. ఇదే సమయంలో అయ్యప్ప స్వామి క్షేత్రంలో కూడా మండల పూజలు జరుగుతాయి. ఈ పవిత్ర కాలంలో భక్తులు 41 రోజుల పాటు మండల దీక్షను ఆచరిస్తారు. అయ్యప్ప మాలను ధరించి, బ్రహ్మచర్యం, సాత్విక ఆహారం, ఇంద్రియ నిగ్రహం, నిత్య పూజలు, భజనలు, హరిహరసుతుని నామ స్మరణతో ఆధ్యాత్మిక జీవితాన్ని గడుపుతారు. అయ్యప్ప స్వామి మాలను గురుస్వామి చేతుల మీదుగా ధరించడం జరుగుతుంది. ప్రతిరోజు ఉదయం, సాయంత్రం దేవాలయాలను సందర్శించి పూజలు చేయడం దీక్షలో భాగంగా తప్పనిసరిగా ఆచరించాలి.

ఈ నియమాలు తప్పనిసరి

అయ్యప్ప దీక్షాధారులు కొన్ని నియమాలు తప్పనిసరిగా పాటించాలి. ఇందులో భాగంగా సాత్విక ఆహారాన్ని మాత్రమే స్వీకరించడం, కోపం, అసూయ, అహంకారాలకు దూరంగా ఉండటం ప్రధానం. అలాగే సత్యం, అహింస వంటివి పాటించడం కూడా ముఖ్యమే

అయ్యప్ప శరణుఘోష

అయ్యప్ప దీక్షాధారులు నిరంతరం స్వామియే శరణం అయ్యప్ప అనే నామస్మరణ చేయడం వల్ల దీక్షలో ఏకాగ్రత పెరుగుతుంది. మండల దీక్ష అనేది కేవలం నలభై ఒక్క రోజుల పాటు పాటించే నియమం మాత్రమే కాదు. అది మనిషి తన మనస్సును పవిత్రం చేసుకొని, కోరికలను అదుపులో ఉంచుకొని, ఇంద్రియ నిగ్రహాన్ని అలవర్చుకొని, క్రమశిక్షణతో కూడిన జీవితాన్ని గడపడానికి చేసే ఒక ఆధ్యాత్మిక సాధనగా ఉపకరిస్తుంది.

అయ్యప్ప దీక్షలో పరమార్థం

అయ్యప్ప మండల దీక్ష ద్వారా సహనం, భక్తి, వినయం, సమానత్వ భావనలను అలవర్చుకుంటూ అహంకారాన్ని విడిచిపెట్టి భగవంతుని సన్నిధికి చేరువ కావడమే అసలైన లక్ష్యం. పంబను దాటి స్వామి సన్నిధికి చేరే ప్రయాణం కంటే మనలోని చెడు ఆలోచనలను జయించి మనస్సును దైవమయం చేసుకోవడమే నిజమైన అయ్యప్ప దీక్ష! ఇదే అయ్యప్ప దీక్షలోని అసలైన అంతరార్థం.

ఎవరు చేపట్టాలి?

అయ్యప్ప స్వామి మండల దీక్ష చేపట్టడానికి కులమతాలకు అతీతంగా అందరూ అర్హులే! పసిపిల్లల నుంచి పండు ముదుసలి వరకు శక్తి, భక్తి ఉంటే అయ్యప్ప మాల ధరించవచ్చు. అయితే మహిళలకు మాత్రం వయోపరిమితి ఉంటుంది. 8 సంవత్సరాల లోపు అమ్మాయిలు, అరవై సంవత్సరాలు దాటిన స్త్రీలు మాత్రమే శబరిమల అయ్యప్ప దర్శనానికి అర్హులు. భగవంతునిపై భక్తి ఎంత ప్రధానమో ఆలయ మర్యాదలు సంప్రదాయాలు పాటించడం కూడా అంతే ప్రధానం. ఆలయ మర్యాదలు గౌరవించడం అంటే భగవంతునిపై విశ్వాసాన్ని ప్రకటించడమే! ఈ కార్తిక మాసంలో అయ్యప్పను నేరుగా దర్శించలేకపోయిన దీక్షాధారులకు బిక్ష పెట్టినా, వారికి ఇతర సౌకర్యాలు కల్పించినా, అయ్యప్ప అనుగ్రహానికి పాత్రులు కావచ్చు.ముఖ్య గమనిక : పైన తెలిపిన వివరాలు కొందరు నిపుణులు, వివిధ శాస్త్రాల్లో పేర్కొన్న అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే. వీటిలో అన్నిటికీ ఆధునిక శాస్త్రీయ ఆధారాలు లేకపోవచ్చుననే విషయాన్ని పాఠకులు గమనించాలి. దీన్ని ఎంతవరకు విశ్వసించాలనేది పూర్తిగా మీ వ్యక్తిగత విషయం.

సంపద, సౌందర్యానికి ప్రతీక "లక్ష్మీదేవి" – తన వాహనంగా గుడ్లగూబను ఎందుకు ఎంచుకుంది?

పార్వతీ దేవి వాహనం సింహం, సరస్వతీ దేవి వాహనం హంస. లక్ష్మీదేవి చైతన్యం, జ్ఞానానికి ప్రాధాన్యమిస్తూ గుడ్లగూబ (ఉలూకం)ను తన వాహనంగా ఎంచుకుంది. డబ్బు మనుషులను గుడ్డివారిగా చేస్తుందని, బాధ్యత, స్పష్టమైన ఆలోచనలు కలిగి ఉండాలని దీని అర్థం. గుడ్లగూబ అప్రమత్తత, జాగరూకతకు ప్రతీకగా నిలుస్తుందని పండితులు చెప్తున్నారు.

లక్ష్మీదేవి సంపద, శ్రేయస్సు, అదృష్టంతో ముడిపడి ఉంటుంది. కానీ నెమలి, హంస వంటి ఇతర అందమైన పక్షులు అందుబాటులో ఉన్నప్పటికీ, ఆమె తన వాహనంగా గుడ్లగూబను ఎందుకు ఎంచుకుంది? డబ్బు, మానవ స్వభావాన్ని చెప్పకనే చెప్తుంది. చీకటిలో ఉండే గుడ్లగూబ స్పష్టంగానూ చూడగలుగుతుంది. అందుకే లక్ష్మీదేవితో దానికున్న సంబంధం ఒక లోతైన ప్రతీకాత్మక అర్థాన్ని కలిగి ఉంది. అందరూ సంపదతో గుడ్డివాళైనప్పుడు, స్పష్టంగా చూడగల సామర్థ్యం గురించే తప్ప అందం లేదా రూపానికి సంబంధించింది కాదని తెలుసుకోవాలి.సంపద, సౌందర్యానికి ప్రతీకసంపద, సౌందర్యానికి ప్రతీక అయిన లక్ష్మీదేవి తన వాహనంగా గుడ్లగూబను ఎందుకు ఎంచుకుంది? అని అనుమానం సహజమే. వాస్తవానికి గరుడుడు, హంస, నెమలి వంటివి మరింత ఆకట్టుకునే ఎంపికలుగా కనిపించినా ఇతరులు గమనించని సూక్ష్మమైన విషయాన్ని గుడ్లగూబ ద్వారా తెలుసుకోవచ్చు. సంపద వచ్చినపుడు ఎలా వ్యవహరించాలో తెలియజేస్తుంది.

చీకట్లోనూ చూడగల సామర్థ్యం

గుడ్లగూబలు తక్కువ కాంతిలో చూడటానికి, వేటాడటానికి చురుకుగా ఉంటాయి. అదే విధంగా డబ్బు శక్తిమంతులుగా, గొప్ప వాళ్లమని భావించేలా చేస్తుంది. అహంకారాన్ని, గర్వాన్ని ప్రోత్సహిస్తుంది. జీవితాన్ని మెరుగుపరిచే సంపద వ్యక్తి మంచీ, చెడులను గుర్తించే సామర్థ్యాన్ని ఎప్పటికీ దూరం చేయకూడదన్నది అంతరార్థం.జాగ్రత్తతో కూడిన నిర్ణయాలు, నష్టాల పట్ల అవగాహన, విచక్షణారహితంగా ఖర్చు చేయకుండా ఉండే క్రమశిక్షణ అవసరం. గుడ్లగూబ చీకటిలో ఎలాగైతే అప్రమత్తంగా ఉంటుందో, అలాగే జీవితం సుఖవంతంగా మారినప్పుడు ప్రజలు కూడా శ్రద్ధగా ఉండాలి.



విజయం అతివిశ్వాసానికి లేదా తప్పుడు భద్రతా భావనికి దారితీయకూడదు.

లక్ష్మీ గుడ్లగూబ మనకు నేర్పేది

గుడ్లగూబ వాహనం సంపదకు, జ్ఞానానికి మధ్య ఉన్న సంబంధం గురించి ఆలోచించమని ప్రోత్సహిస్తుంది. డబ్బు సౌకర్యాన్ని, అవకాశాలను మాత్రమే అందిస్తుంది తప్ప ఆలోచనాపరులుగా లేదా బాధ్యతాయుతంగా మార్చలేదన్నది వాస్తవం. ప్రణాళిక లేకుండా చేసే ఖర్చులు, నష్టాలను పట్టించుకోని, లేదా ఇతరులను తక్కువగా చూసే వ్యక్తులు ఆర్థిక వనరులు ఉన్నా ఇబ్బందులు పడొచ్చు.

ముఖ్య గమనిక : పైన తెలిపిన వివరాలు కొందరు నిపుణులు, వివిధ శాస్త్రాల్లో పే

గుడ్లగూబ వాహనం మాత్రమే కాదు

గుడ్లగూబ లక్ష్మీదేవి వాహనం మాత్రమే కాదు. అది ఎల్లప్పుడూ కాపలా కాసే ఒక సంరక్షకుడిగానూ పురాణాల్లో వర్ణించారు. సంపద ఆర్థిక శ్రేయస్సులో ఒక భాగం. దానిని కాపాడుకోవడానికి జాగ్రత్తతో కూడిన నిర్ణయాలు, నష్టాల పట్ల అవగాహన, విచక్షణారహితంగా ఖర్చు చేయకుండా ఉండే క్రమశిక్షణ అవసరం. గుడ్లగూబ చీకటిలో ఎలాగైతే అప్రమత్తంగా ఉంటుందో, అలాగే జీవితం సుఖవంతంగా మారినప్పుడు ప్రజలు కూడా శ్రద్ధగా ఉండాలి. విజయం అతివిశ్వాసానికి లేదా తప్పుడు భద్రతా భావనికి దారితీయకూడదు.

లక్ష్మీ గుడ్లగూబ మనకు నేర్పేది

గుడ్లగూబ వాహనం సంపదకు, జ్ఞానానికి మధ్య ఉన్న సంబంధం గురించి ఆలోచించమని ప్రోత్సహిస్తుంది. డబ్బు సౌకర్యాన్ని, అవకాశాలను మాత్రమే అందిస్తుంది తప్ప ఆలోచనాపరులుగా లేదా బాధ్యతాయుతంగా మార్చలేదన్నది వాస్తవం. ప్రణాళిక లేకుండా చేసే ఖర్చులు, నష్టాలను పట్టించుకోని, లేదా ఇతరులను తక్కువగా చూసే వ్యక్తులు ఆర్థిక వనరులు ఉన్నా ఇబ్బందులు పడొచ్చు.

ముఖ్య గమనిక : పైన తెలిపిన వివరాలు కొందరు నిపుణులు, వివిధ శాస్త్రాల్లో పేర్కొన్న అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే. వీటిలో అన్నిటికీ ఆధునిక శాస్త్రీయ ఆధారాలు లేకపోవచ్చుననే విషయాన్ని పాఠకులు గమనించాలి. దీన్ని ఎంతవరకు విశ్వసించాలనేది పూర్తిగా మీ వ్యక్తిగత విషయం

ఆడవాళ్లు ఎక్కువసేపు 'షాపింగ్' ఎందుకు చేస్తారో తెలుసా? – దీని వెనుకున్న 'సీక్రెట్' ఇదే!



షాపింగ్ మాల్?లోకి అడుగుపెడితే చాలు గంటలు నిమిషాల్లా కరిగిపోతాయి. ముఖ్యంగా ఆడవాళ్లు 'ఇది బాగుందా? అది బాగుందా?' అంటూ రకరకాల దుస్తులు, వస్తువులు పరిశీలిస్తూ ఉంటే, వెంట వచ్చిన వారికి ఓపిక నశించిపోతుంది. అసలు వీళ్లకు షాపింగ్ అంటే ఎందుకంత పిచ్చి? అని విసుక్కునేవారూ ఎందరో! కానీ, ఇది కేవలం వస్తువులు కొనే ముచ్చట మాత్రమే కాదు సుమా! దీని వెనుక ఒక అద్భుతమైన సైకాలజికల్ సీక్రెట్ దాగి ఉందంటున్నారు నిపుణులు. అదే, 'రిటైల్ థెరపీ'. ఇంతకీ, అసలేంటి ఈ థెరపీ? దీనివల్ల కలిగే లాభాలేంటి? వంటి పూర్తి వివరాలను ఈ స్టోరీలో తెలుసుకుందాం.రోజంతా ఇల్లు, ఆఫీసు పనులతో సతమతమయ్యే మనసుకి షాపింగ్ ఒక అద్భుతమైన బ్రేక్. రంగురంగుల వస్తువులను చూడటం, నచ్చింది తాకడం, కేవలం తనకోసం ఒక వస్తువును ఎంచుకోవడం మహిళలకు దైనందిన ఒత్తిడి నుంచి స్వేచ్ఛను ఇస్తుంది. ఈ చిన్న అనుభూతి వారి విచారాన్ని తగ్గించి తక్షణ ఆనందాన్ని ఇస్తుంది. దీన్నే సైన్స్ భాషలో 'రిటైల్ థెరపీ' అంటారని చెబుతున్నారు నిపుణులు.కొత్త డ్రెస్, చిన్న ఇయర్ రింగ్ లేదా ఒక లిప్‌స్టిక్ ఇలా ఏదైనా కొత్త వస్తువు కొనాలని డిసైడ్ అవ్వడమే ఆలస్యం, మన మెదడులో డోపమైన్ అనే హ్యాపీ హార్మోన్ విడుదలవుతుందట. నిజానికి వస్తువును చేతిలోకి తీసుకోవడం కంటే, దాన్ని ఎలా కొనాలి అని ఊహించుకుంటూ, మార్కెట్?లో వెతికి ఎంచుకునే ఆ ప్రాసెస్ ఉందే అదే మనకు ఎక్కువ ఆనందాన్ని, ఉత్సాహాన్ని ఇస్తుందని న్యూరో సైన్స్ చెబుతోంది. అందుకే ఒత్తిడి, బాధలో ఉన్నప్పుడు చిన్న షాపింగ్‌తో మనసు తేలికపడి రోజంతా ఉత్సాహంగా అనిపిస్తుందని చెబుతున్నారు నిపుణులు. పెళ్లికి ముందే శిక్షణ! – 'మ్యారేజ్ సర్టిఫికెట్ కోర్సు' తీసుకొచ్చిన కళాశాల!మహిళలు ఒత్తిడి లేదా ఆందోళనలో ఉన్నప్పుడు జీవితం తమ చేతుల్లో లేదనే ఒక రకమైన నిస్సహాయత ఆవహిస్తుంది. అలాంటప్పుడు మార్కెట్?కు వెళ్లి తనకు నచ్చిన రంగు, సైజు, బ్రాండ్‌ను తానే ఎంచుకుని కాస్త బేరం ఆడి కొనుగోలు చేసినప్పుడు వచ్చే చిన్న గెలుపు భావన 'నా సంతోషం నా చేతుల్లోనే ఉంది' అనే నమ్మకాన్ని తిరిగి ఇస్తుంది. ఎప్పుడూ అందరి కోసం ఆలోచించే ఆడవారికి 'ఇది నాకు బాగుంటుందా?' అని అడ్డం ముందు నిలబడి చూసుకునే ఆ ఐదు నిమిషాలు తమను తాము ప్రేమించుకునే అద్భుతమైన సమయం. అది వారి ఆత్మవిశ్వాసాన్ని పెంచుతుందంటున్నారు.షాపింగ్ మాల్స్?లో నచ్చిన రంగులు, సరికొత్త డిజైన్లు చూడటం, మ్యాచింగ్ చేయడం మెదడును చురుగ్గా ఉంచి క్రియేటివిటీని పెంచుతుందంటున్నారు. ఒంటరిగా వెళ్లడం కంటే ఫ్రెండ్స్?తో, అమ్మతో కలిసి వెళ్తే ఆ టైమ్ సరదాగా గడిచిపోతుంది. దీనివల్ల ఒకరినొకరు అర్థం చేసుకునే అవకాశం దొరికి బంధాలు కూడా బలపడతాయి. అన్నింటికీ మించి ఆన్‌లైన్ కన్నా బయటికి వెళ్లి కొనడం వల్ల కాస్త నడక, వ్యాయామం కూడా

ఇందిరమ్మ జయంతిని పురస్కరించుకొని ఇందిరమ్మ బీమా పథకం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగుల గారి మల్లేశం గౌడ్



కొల్చారం 18 నవంబర్ (ప్రజాబలం): ప్రతినిధి : సిద్దిపేటలో జరగబోయే బహిరంగ సభకు కొల్చారం మండలం నుండి భారీగా బహిరంగ సభకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులంతా తరలి వెళ్లాలని కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగులగారి మల్లేశం గౌడ్ అన్నారు. దివంగత మాజీ ప్రధానమంత్రి ఉక్కు మహిళగా పేరుపొందిన స్వర్గీయ ఇందిరా గాంధీ జయంతిని పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి సిద్దిపేట గడ్డపై నుండి మరో కొత్త పథకం ఆవిష్కరణ చేయడం జరుగుతుంది ఆ పథకం పేరు ఇందిరమ్మ బీమా పథకం రేషన్ కార్డు ఉన్న ప్రతి పేదోడికి 5 లక్షల జీవిత బీమా ఇవ్వడమే పథకం ముఖ్య ఉద్దేశం.
పేదల పక్షపాతి పేదల బాంధవుడు పేద ప్రజల గుండెల ఆరాధ్య దైవంగా పిలువబడుతున్న మన రేవంత్ రెడ్డి గారు మరో కొత్త పథకాన్ని సిద్దిపేట గడ్డనుండే ప్రారంభించడానికి మన ఉమ్మడి జిల్లాకు వస్తున్నందున వస్తున్నందున మన ప్రియతమ నాయకులు నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ శ్రీ ఆవుల రాజిరెడ్డి గారి ఆదేశాలతో మన కొల్చారం మండలానికి 8 బస్సులు కేటాయించడం జరిగింది అట్టి ఎనిమిది బస్సులను ఎనిమిది కస్టర్లుగా విభజించి. ఎనగండ్ల పైతర. రంగంపేట్ చిన్నగన్పూర్ వరిగుంతం కొల్చారం కొంగోడు రాంపూర్ ప్రతి క్లస్టర్ ఒక బస్సు ఇన్చార్జిగా నియమించడం జరిగింది ప్రతి బస్సు ఇన్చార్జి తమకు కేటాయించిన క్లస్టర్ పరిధిలో ఉన్న గ్రామ శాఖ అధ్యక్షులతో సంప్రదింపులు చేసి ప్రతి గ్రామం నుండి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు వచ్చే విధంగా చూడాలి పేదల కోసం ఇందిరమ్మ బీమా పథకం రూపకల్పన అలాగే తెలంగాణ రాష్ట్రంలో రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు మహిళలకు పెద్దపీట వేస్తూ మహిళలను అభ్యున్నతి స్థానానికి ఎదగడమే ప్రధాన లక్ష్యంగా పేర్కొనడం జరిగిందన్నారు. కాబట్టి ఇందిరమ్మ చీరలను కూడా అట్టి సభలో మహిళలకు పంపిణీ చేయడం జరుగుతుంది ఇంత మంచి కార్యక్రమాన్ని మన ఉమ్మడి జిల్లా అయిన సిద్దిపేట ప్రారంభిస్తున్న ముఖ్యమంత్రి గారికి ఘన స్వాగతం పలకడానికి కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ భారీ ఎత్తున స్వాగతం పలకడానికి కార్యకర్తలు తరలి వెళ్లి బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరడం జరిగింది.

చాక్ పీస్ పట్టిన డిప్యూటీ డైరెక్టర్ ఫిరంగి

- ఆశ్రమ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన డిప్యూటీ డైరెక్టర్





ఖమ్మం జిల్లా పేరు ప్రజాబలం నవంబర్ 18:ఏన్కూరు మండల పరిధిలోని ప్రభుత్వ గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాల మూలపోచారం పాఠశాలను ఖమ్మం జిల్లా గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ ఎం.ఫిరంగి ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా పాఠశాల పరిసరాలను, తరగతి గదులను, స్టోర్ రూమ్ ను,విద్యార్థులకు అందించే నిత్యావసర సరుకుల నిల్వలను క్షుణ్ణంగా పరిశీలించారు.సరుకుల నాణ్యత,నిల్వ వివరాలు, ఎక్స్పైరీ తేదీలను తనిఖీ చేయడంతో పాటు పాఠశాల నిర్వహణకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. మధ్యాహ్న భోజనమును పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేసినారు.ఆశ్రమ పాఠశాలలో మెనూ అమలు తీరును విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ప్రాజెక్ట్ ఆఫీసర్ ఐటీడీఏ భద్రాచలం వారు ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఉద్దీపకము -3, వారధి ప్రత్యేక తరగతులను స్వయంగా పరిశీలించారు.తరగతి గదిలో విద్యార్థుల సమక్షంలో కూర్చొని ఉపాధ్యాయుల బోధనా విధానాన్ని, విద్యార్థుల అభ్యాసన సామర్థ్యాలను ప్రత్యక్షంగా పరిశీలించారు. విద్యార్థులతో మమేకమై వారి అభ్యాసన స్థాయిని తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల విద్యా ప్రమాణాలను మెరుగుపరచడంలో వారధి ప్రత్యేక తరగతులు ఎంతో కీలకమైనవని, ప్రతి విద్యార్థి అభ్యసన సామర్థ్యాలను పెంపొందించే దిశగా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. విద్యార్థులలో ప్రాథమిక అభ్యసన సామర్థ్యాలు బలోపేతం కావడానికి వారధి తరగతులను సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు .అనంతరం పాఠశాల ఉపాధ్యాయులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి పాఠశాల విద్యా ప్రగతి విద్యార్థుల అభ్యాసన ఫలితాలు పాఠశాల అభివృద్ధి విద్యార్థులకు మెరుగైన విద్యా వసతుల కల్పన తదితర అంశాలపై పలు సూచనలు చేశారు. ఉపాధ్యాయులు అందరూ సమన్వయంతో పని చేస్తూ పాఠశాలను అన్ని రంగాల్లో ముందంజలో నిలపాలని ఆకాంక్షించారు. పాఠశాలలో విద్యాబోధన వారధి ప్రత్యేక తరగతుల నిర్వహణ, రికార్డుల నిర్వహణ, పారిశుద్ధ్యం, నిత్యావసర సరుకుల నిల్వల పర్యవేక్షణ తదితర అంశాలను పరిశీలించిన డిప్యూటీ డైరెక్టర్ పాఠశాల నిర్వహణ పట్ల ఉపాధ్యాయుల కృషి పట్ల సంతృప్తి వ్యక్తం చేస్తూ అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి. నాగరాజు,డిప్యూటీ వార్డెన్ డిఎస్. నాగేశ్వరరావు, ఉపాధ్యాయులు కే.శ్యామల,బి.రవి,ఎం. చందర్రావు,పాయం. శ్రీనివాస్,బి.వసంత దేవి,బి.సింగ్య, బి.సక్రామ్,బి.రవి,బోడ సక్రాం,డి.వెంకటరమణ, ఉషశ్రీ, మరియు నాలుగో తరగతి ఉద్యోగులు పాల్గొన్నారు.

కల్లూరు జెడ్పీ ఉన్నత పాఠశాలలో అభివృద్ధి పనులకు శ్రీకారం

- విద్యార్థులకు స్వచ్ఛమైన తాగునీరు అందించేందుకు ఆర్వో ప్లాంట్ ప్రారంభం







సత్తుపల్లి, ప్రజాబలం ప్రతినిధి నవంబర్ 18:కల్లూరు పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించే దిశగా అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. పీఎస్ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆర్వో తాగునీటి శుద్ధి కేంద్రంతో పాటు పాఠశాలలో చేపట్టిన పలు అభివృద్ధి పనులను రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ బుధవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా విద్యార్థులకు స్వచ్ఛమైన, శుద్ధి చేసిన తాగునీరు అందించాలనే ఉద్దేశంతో ఏర్పాటు చేసిన ఆర్వో ప్లాంట్ను ప్రారంభించారు. అనంతరం పాఠశాలలో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులను ప్రారంభించారు.విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణతో పాటు విద్యా వాతావరణాన్ని మెరుగుపరిచేందుకు పీఎస్ఆర్ ట్రస్ట్ చేపడుతున్న కార్యక్రమాలు పాఠశాల అభివృద్ధికి దోహదపడనున్నాయి.ఈ కార్యక్రమంలో కల్లూరు మున్సిపల్ చైర్మన్ ధారావత్ మోహన్ నాయక్, వైస్ చైర్మన్ శీలం కోటేశ్వరి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఉస్మాన్ అలీ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పొట్రు అర్జున్ రావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బాగం నీరజ ప్రభాకర్ చౌదరి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పసుమర్తి చందర్రావు, వార్డు కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

తాళ్లూరి రాముకు జనసేన నాయకులు శుభాకాంక్షలు

ఎన్నికల విజయంలో కీలకపాత్ర పోషించిన తాళ్లూరి రామ్





ఖమ్మం జిల్లా బ్యూరో ప్రజాబలం నవంబర్ 18: ఇటీవల జరిగిన ఆంధ్రప్రదేశ్ ఎన్నికలలో జనసేన పార్టీ విజయం సాధించడంలో కీలక పాత్ర పోషించిన జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి తాళ్లూరి రామ్ తెలంగాణ జనసేన పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం తెలంగాణ జనసేన నాయకులు మాట్లాడుతూ తెలంగాణలో కూడా తాళ్లూరి రామ్ నాయకత్వంలో జనసేన పార్టీ మరింత బలోపేతం కావడానికి విజయం సాధించడంలో మీయొక్క సహాయ సహకారాలు కావాలని మీ ఆధ్వర్యంలో అంకితభావంతో పనిచేయడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలంగాణ జనసేన పార్టీ నాయకులు ఈ సందర్భంగా తెలియజేశారు. తెలంగాణలో జనసేన పార్టీ విజయానికి మీ వంతు సహాయ సహకారాలు అందించాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జనసేన పార్టీ నాయకులు సంగీతం సాయిచంద్, బండి నరేష్, మిరియాల శివాజీ, మహేష్, శివాజీ, తాళ్లూరి వెంకట కౌశిక తదితరులు పాల్గొన్నారు

యువత భవిష్యత్తుకు గ్రంథాలయాలే పునాది



- పోటీ పరీక్షలకు అవసరమైన పుస్తకాలు అందుబాటులో ఉంచాలి
- చీఫ్ విప్ పట్నం మహేందర్‌రెడ్డి

మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి ప్రజాబలం, నవంబరు 18:నేటి పోటీ ప్రపంచంలో యువత గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని శాసనమండలి ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్‌రెడ్డి సూచించారు. బుధవారం మేడ్చల్--మల్కాజిగిరి జిల్లాలోని అలియాబాద్‌లో రూ.50 లక్షలతో, కీసరలో రూ.కోటి 50 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన గ్రంథాలయ భవనాలను ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డితో కలిసి ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా గ్రంథాల యాల్లో ఏర్పాటు చేసిన పుస్తక ప్రదర్శనను తిలకించారు. పోటీ పరీక్షలకు అవసరమైన పుస్తకాలను అందుబాటులో ఉంచడంపై గ్రంథాలయ సంస్థ చైర్మన్, సిబ్బందిని అభినందించారు. యువత అవసరాలకు అనుగుణంగా గ్రంథాలయాలను ఆధునికీకరించి మరింత చేరువ చేయాలని సూచించారు.
రానున్న రోజుల్లో అన్ని గ్రంథాలయాల్లో ఇంటర్నెట్ సదుపాయంతో పాటు ఈ-గ్రంథాలయ సేవలను అందుబాటులోకి తీసుకురావాలని అన్నారు. అలియాబాద్‌లో రూ.50 లక్షలతో నిర్మించిన గ్రంథాల యం లోనూ ఈ-గ్రంథాలయ సదుపాయం కల్పిం చాలని చైర్మన్, అధికారులకు సూచించారు. యువత సెల్‌ఫోన్ల వినియోగం, ఇతర దురలవాట్లకు దూరంగా ఉండి పఠనంపై ఆసక్తి పెంచుకునేలా గ్రంథాలయ వ్యవస్థలను అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందన్నారు.

పారదర్శకంగా భూ రీ సర్వే నిర్వహించాలి



- మునీరాబాద్‌లో పనులను పరిశీలించిన అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి

మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి ప్రజాబలం, నవంబరు 18:భూ రీ సర్వే ప్రక్రియలో పారదర్శకతకు ప్రాధాన్యమిస్తూ క్షేత్రస్థాయిలో పనులు చేపట్టాలని జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి అధికారులకు సూచించారు. బుధవారం మేడ్చల్ మండలం మునీరాబాద్ గ్రామంలో జరుగుతున్న భూ రీ సర్వే పనులను ఆయన పరిశీలించారు. పాస్ పుస్తకంలోని భూ ఆధార్ సంఖ్య ఆధారంగా ఆన్‌లైన్‌లో భూమి ఉన్న ప్రదేశాన్ని గుర్తిస్తున్నట్లు తహసీల్దార్ భూపాల్ వివరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ రైతులతో మాట్లాడి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. సర్వే ప్రక్రియలో రైతులకు స్పష్టమైన సమాచారం అందించాలని, క్షేత్రస్థాయిలో ఎదురయ్యే సమస్యలను పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని సర్వేయర్లకు సూచించారు.కార్యక్రమంలో తహసీల్దార్ భూపాల్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ చందన్‌రెడ్డి, సర్వేయర్లు, రైతులు పాల్గొన్నారు.

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S
and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com